# నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట | మంగళవారం | 17-06-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:97 | పేజీలు: 4 | వెల: రూ.1/-


### అహ్మదాబాద్ విమాన ప్రమాదం..

అహ్మదాబాద్‌లో ఇటీవల జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంలో చనిపోయిన వారి మృతదేహాల గుర్తింపు ప్రక్రియ కొనసాగుతోంది. అహ్మదాబాద్ సివిల్ ఆసుపత్రిలో డీఎన్ఏ పరీక్ష ద్వారా ఇప్పటి వరకూ 87 మృతదేహాలను అధికారులు గుర్తించారు. ఇప్పటికే 47 మృతదేహాలను కుటుంబ సభ్యులకు అప్పగించారు.

### మైక్రో ప్లాస్టిక్ కణాలతో పురుషుల్లో సంతానలేమి.

ప్రపంచవ్యాప్తంగా అనేక జంటలను వేధిస్తున్న సంతానలేమి సమస్యకు మరో కొత్త కారణం వెలుగులోకి వచ్చింది. ప్రతి ఆరుగురిలో ఒకరు ఈ సమస్యను ఎదుర్కొంటున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ చెబుతుండగా, తాజాగా పురుషుల వృషణాల్లో మైక్రోప్లాస్టిక్స్ చేరడం సంతానోత్పత్తిపై తీవ్ర ప్రభావం చూపుతోందని ఇటీవలి అధ్యయనం తేల్చింది.

## ప్రమాద కారణాల గుర్తింపునకు
# ఇవి అత్యంత కీలకం



2

- అహ్మదాబాద్ విమాన ప్రమాదం: లభ్యమైన రెండు బ్లాక్ బాక్స్‌లు..
- కాక్‌పిట్ వాయిస్ రికార్డర్ (సీవీఆర్), ఫ్లైట్ డేటా రికార్డర్ (ఎఫ్‌డీఆర్) స్వాధీనం
- ప్రమాద కారణాల గుర్తింపునకు ఇవి అత్యంత కీలకమన్న దర్యాప్తు అధికారులు
- 270 మంది మృతి చెందిన ఘటనపై ఏఏఐబీ, ఎన్‌టీఎస్‌బీ దర్యాప్తు ముమ్మరం

## ఇజ్రాయెల్ - ఇరాన్ ల మధ్య
# కొనసాగుతున్న ఉద్రిక్తతలు



2

ఇజ్రాయెల్ %-% ఇరాన్‌ల మధ్య ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్న నేపథ్యంలో, అక్కడ ఉన్న భారత పౌరుల భద్రతపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈ క్రమంలో ఇజ్రాయెల్‌లోని భారతీయ రాయబార కార్యాలయం తాజాగా మరోసారి స్పందించింది.

- జాతీయ అత్యవసర పరిస్థితిని ప్రకటించి, గగనతలం మూసివేసిన ఇజ్రాయెల్ సర్కార్
- భారతీయులందరూ సురక్షితమేనని పేర్కొన్న భారత ఎంబసీ
- స్థానిక పరిస్థితులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామన్న ఎంబసీ

## సింధు నీళ్లు పాక్ కు వెళ్లకుండా
# భారత్ కొత్త వ్యూహం

- జమ్మూకశ్మీర్ నుంచి 113 కి.మీ.ల భారీ కాలువ.. సాధ్యాసాధ్యాలపై అధ్యయనం
- సింధూ నది నుంచి ఉత్తరాది రాష్ట్రాలకు సాగునీరు
- మూడేళ్లలో రాజస్థాన్‌కు నీరందిస్తామని కేంద్రమంత్రి అమిత్ షా వెల్లడి



2

జూన్16,(నిజం చెపుతాం) సింధు జలాలను పూర్తిస్థాయిలో వినియోగించుకునే దిశగా భారత ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టింది. జమ్మూకశ్మీర్‌లోని అదనపు జలాలను పంజాబ్, హర్యానా, రాజస్థాన్ రాష్ట్రాలకు తరలించేందుకు 113 కిలోమీటర్ల పొడవైన కాలువను నిర్మించాలని యోచిస్తోంది. ఈ ప్రాజెక్టు సాధ్యాసాధ్యాల అధ్యయనాన్ని ప్రారంభించింది. తూర్పు నదులైన రావి, బియాస్, సట్లెజ్ నదుల పూర్తి వినియోగంతో పాటు, సింధు జలాల ఒప్పందం ప్రకారం పశ్చిమ నదులైన సింధు, జీలం, చీనాబ్ నదుల నుంచి భారత్‌కు కేటాయించిన వాటాను సంపూర్ణంగా వాడుకోవాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకుంది. ఫలితంగా పాకిస్థాన్‌కు వెళ్లే అదనపు నీటి ప్రవాహం గణనీయంగా తగ్గనుంది.



2

## ఇప్పటికి 3 సార్లు పిలిచారు.. ఇంకో
# 30 సార్లైనా వస్తా

**- తెలంగాణ రాష్ట్ర సాధన కోసం గతంలో జైలుకు వెళ్లా..**

- ఏసీబీ విచారణపై బీఆర్ఎస్ నేత కీలక వ్యాఖ్యలు
- ఫార్ములా వన్ రేసింగ్ లో అవినీతి కేసు
- ఏసీబీ ఆఫీసులో విచారణకు మాజీ మంత్రి కేటీఆర్
- ఇప్పుడు మళ్లీ జైలుకు వెళ్లాల్సి వచ్చినా భయపడను'
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్

హైదరాబాద్,జూన్16,(నిజం చెపుతాం)"విచారణకు రమ్మని ఇప్పటికే మూడుసార్లు పిలిచారు.. ఇంకో 30 సార్లు పిలిచానా వస్తా. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం గతంలో జైలుకు వెళ్లా.. ఇప్పుడు మళ్లీ జైలుకు వెళ్లాల్సి వచ్చినా భయపడను" అంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ వ్యాఖ్యానించారు. ఫార్ములా వన్ రేసింగ్ లో అవినీతి జరిగిందనే ఆరోపణలపై ఏసీబీ దర్యాప్తు చేస్తున్న విషయం తెలిసిందే

## బడుగులకే మా
# ప్రభుత్వంలో పెద్దపీట

- రాహుల్ జోడో యాత్ర దేశ రాజకీయాలను మార్చిందన్న లక్ష్మణ్
- 18 నెలల్లోనే సంక్షేమంలో తెలంగాణ దూకుడు ప్రదర్శించిందని వ్యాఖ్య



2

## రేవంత్ రెడ్డిని కేటీఆర్
# రెచ్చగొడుతున్నారు

- కవిత జైలుకెళ్లే బీసీ ఎజెండా ఎత్తుకున్నారన్న సీతక్క
- కేటీఆర్ కూడా జైలుకి వెళ్లాలనుకుంటున్నార ని ఎద్దేవా
- తోడేళ్లలా దోచుకుని వినయం నటిస్తున్నారని మండిపాటు



2



2

## ప్రధాని మోదీకి సైప్రస్ అత్యున్నత పౌర
# పురస్కారం ప్రదానం

- సైప్రస్‌లో ప్రధాని నరేంద్ర మోదీ పర్యటన
- అధ్యక్షుడు నికోస్ క్రిస్టోడౌలెడెస్ తో ద్వైపాక్షిక అంశాలపై చర్చలు
- పశ్చిమాసియాలో ఉద్రిక్తతలపై ఇరువురు నేతల ఆందోళన
- రక్షణ, వాణిజ్యం, సాంకేతిక రంగాల్లో సహకారంపై దృష్టి

పశ్చిమాసియాలో, ముఖ్యంగా ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతల పట్ల భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, సైప్రస్ అధ్యక్షుడు నికోస్ క్రిస్టోడౌలెడెస్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంతో పాటు యూరప్‌లో నెలకొన్న సంఘర్షణలు కూడా వారి చర్చల్లో ప్రస్తావనకు వచ్చాయి. ఎలాంటి సమస్యనైనా చర్చల ద్వారా శాంతియుతంగా పరిష్కరించుకోవడమే మార్గమని ఇరువురు నేతలు అభిప్రాయపడ్డారు.

## సర్కార్ బడుల్లో అత్యాధునిక
# సాంకేతిక బోధనే లక్ష్యం

- సర్కార్ బడుల్లో ఆధునిక విద్యాబోధనకు ఆరు ప్రముఖ ఎన్‌జీవోలతో తెలంగాణ సర్కార్ ఒప్పందం
- సీఎం రేవంత్ రెడ్డి నివాసంలో ఎన్జీవోలతో విద్యాశాఖ ఎంవోయూలు
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



2

# జనగణనకు కేంద్రం గెజిట్..



2

- డిజిటల్‌గా జనగణన, కులాల వారీగా వివరాల సేకరణ.. గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసిన కేంద్ర హోంశాఖ
- రెండు దశల్లో గణన, 2027 మార్చి 1 నాటికి పూర్తి చేయాలని లక్ష్యం
- ప్రజలు స్వయంగా వివరాలు నమోదు చేసుకునే అవకాశం

## నేటి నుంచి రైతుల ఖాతాల్లో రైతు
# భరోసా నిధులు జమ

- సంక్షేమ పథకాలపై ప్రచారం చేయాలని మంత్రులకు సూచన



2

- రైతులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త
- మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి
- వైద్య కళాశాలలపై సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు

# రైతులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త

మొదటిపేజీ తరువాయి..

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు శుభవార్తను అందించింది. రేపటి నుంచి రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులను జమ చేయనుంది. ఈ రోజు జరిగిన మంత్రివర్గ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, సంక్షేమ పథకాలపై విస్తృతంగా ప్రచారం చేయాలని మంత్రులకు సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల గురించి కూడా ముఖ్యమంత్రి చర్చించారు. జిల్లా నేతలతో ఇన్‌ఛార్జ్ మంత్రులు సమన్వయం చేసుకోవాలని ఆయన ఆదేశించారు.వైద్య కళాశాలలపై సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలురాష్ట్రంలోని అన్ని వైద్య కళాశాలలు పూర్తి స్థాయి వసతులతో సమర్థవంతంగా పనిచేసేలా చూడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఉన్న 34 వైద్య కళాశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనపై ఆయన ప్రత్యేక దృష్టి సారించారు. ఇటీవల రాష్ట్రంలోని 26 వైద్య కళాశాలల్లో ఉన్న సౌకర్యాలపై జాతీయ వైద్య మండలి (ఎన్‌ఎంసీ) అసంతృప్తి వ్యక్తం చేసిన నేపథ్యంలో ముఖ్యమంత్రి ఈ సమీక్ష నిర్వహించడం ప్రాధాన్యత సంతరించుకుంది.రాష్ట్రంలోని పలు మెడికల్ కళాశాలల్లో సదుపాయాల కొరత ఉందని గుర్తించిన జాతీయ వైద్య మండలి, ఈ విషయంపై వివరణ ఇచ్చేందుకు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ కార్యదర్శి, డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డీఎంఈ)లను ఈ నెల 18న ఢిల్లీకి రావాలని ఆదేశించింది. సంబంధిత కళాశాలల ప్రిన్సిపాల్స్ కూడా వర్చువల్ విధానంలో ఈ సమావేశంలో పాల్గొనాలని స్పష్టం చేసింది. ఈ పరిణామాల నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. కళాశాలల్లో క్షేత్రస్థాయిలో పరిస్థితిని అంచనా వేసి, నివేదిక సమర్పించడానికి అధికారులతో ఒక కమిటీని ఏర్పాటు చేయాలని ఆయన ఆదేశించారు.ఆయా కళాశాలల్లో అవసరమైన అన్ని వసతులను రాజీయే మూడేళ్లలో సమకూర్చాలని సీఎం స్పష్టం చేశారు. ఇందుకు అవసరమైన నిధులను ప్రభుత్వం విడుదల చేస్తుందని హామీ ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులు, అనుమతుల వివరాలను తనకు అందజేస్తే, కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డాతో మాట్లాడి వాటిని త్వరితగతిన మంజూరు చేయించేలా చర్యలు తీసుకుంటానని రేవంత్ రెడ్డి అధికారులకు తెలిపారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ "నర్సింగ్ కళాశాలల్లో జపనీస్ భాషను ఒక ఆప్షనల్ సబ్జెక్టుగా నేర్పించాలి. జపాన్‌లో మన నర్సింగ్ సిబ్బందికి మంచి డిమాండ్ ఉంది, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి" అని సూచించారు. వైద్య, విద్య శాఖలకు సంబంధించిన అంశాలపై ప్రతి నెలా మూడో వారంలో తప్పనిసరిగా సమీక్షా సమావేశం నిర్వహించాలని ఆయన దిశానిర్దేశం చేశారు.

## ఇప్పటికే 3 సార్లు పిలిచారు.. ఇంకో 30 సార్లైనా వస్తా: కేటీఆర్

మొదటిపేజీ తరువాయి..

'విచారణకు రమ్మని ఇప్పటికే మూడుసార్లు పిలిచారు.. ఇంకో 30 సార్లు పిలిచినా వస్తా. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం గతంలో జైలుకు వెళ్లా.. ఇప్పుడు మళ్లీ జైలుకు వెళ్లాల్సి వచ్చినా భయపడను" అంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ వ్యాఖ్యానించారు. ఫార్ములా ఈ రేసింగ్ లో అవినీతి జరిగిందనే ఆరోపణలపై ఏసీబీ దర్యాప్తు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ కేసుకు సంబంధించి మాజీ మంత్రి కేటీఆర్ ను అధికారులు విచారణకు పిలిచారు. ఈ రోజు ఉదయం పది గంటలకు కేటీఆర్ ఏసీబీ ఆఫీసుకు బయలుదేరారు. అంతకుముందు బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యాలయం తెలంగాణ భవన్ వద్ద మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు.తప్పుడు కేసులు పెట్టి విచారణ పేరుతో వేధిస్తే ప్రభుత్వాన్ని ప్రశ్నించడం మానుకుంటామని అనుకోవద్దని కేటీఆర్ అన్నారు. చట్టం, న్యాయస్థానాలపై తమకు గౌరవముందని, నిజం నిలకడ మీద తెలుస్తుందని స్పష్టం చేశారు. కాళేశ్వరం కమిషన్ ఎదుట కేసీఆర్, హరీశ్‌రావును కూర్చోబెట్టి పైశాచిక ఆనందం పొందారని ఆరోపించారు. ఈ రోజు తనను విచారణకు పిలిచి మానసిక ఆనందం పొందుతున్నారని మండిపడ్డారు. విచారణ పేరుతో పిలిచి అరెస్టు చేసినా ఆశ్చర్యం లేదని అన్నారు. అయితే, తాము కేసులకు అరెస్టులకు భయపడే వాళ్లం కాదని కేటీఆర్ తేల్చిచెప్పారు

## బడుగులకే మా ప్రభుత్వంలో పెద్దపీట: మంత్రి అడ్లూరి లక్ష్మణ్

కాంగ్రెస్ పార్టీ వల్లే దేశంలో సామాజిక న్యాయం సాకారమవుతుందని తెలంగాణ ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ అన్నారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని ఈ ఉదయం దర్శించుకున్న అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఏ కార్యక్రమం ప్రారంభించాలన్నా తన ఇలవేల్పు, కులదైవమైన వేములవాడ రాజన్న, అమ్మవార్ల దర్శనం చేసుకున్నాకే మొదలుపెడతానని తెలిపారు. 1984లో ఎన్ఎస్‌యూఐతో మొదలైన తన రాజకీయ ప్రస్థానం నేటికీ కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతోందని మంత్రి గుర్తుచేసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు చేపట్టిన భారత్ జోడో యాత్ర దేశ రాజకీయాల్లో పెను మార్పులు తీసుకొచ్చిందని, ఈ యాత్ర సామాజిక న్యాయానికి బలమైన పునాది వేసిందని ప్రశంసించారు. ఎన్ని సవాళ్లు ఎదురైనా, ప్రమాదం పొంచి ఉందని తెలిసినా రాహుల్ గాంధీ యాత్రను కొనసాగించడం చారిత్రాత్మక నిర్ణయమని కొనియాడారు.తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ, అగ్రనేత రాహుల్ గాంధీ, పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ మార్గనిర్దేశంలో, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమంలో పరుగులు పెడుతోందని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వం మిగులు బడ్జెట్‌తో ఉన్న రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెడితే, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి నెలా వడ్డీలు చెల్లిస్తూనే ప్రజా సంక్షేమ పథకాలను నిరాటంకంగా అమలు చేస్తోందని అన్నారు. అధికారం చేపట్టిన 18 నెలల్లోనే రైతులకు రుణమాఫీ, సన్నబియ్యం పంపిణీ, రికార్డు స్థాయిలో రేషన్ కార్డుల జారీ, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, 59 వేల ఉద్యోగాల కల్పన వంటివి పూర్తి చేశామని, ఇంత తక్కువ సమయంలో ఈ స్థాయిలో ప్రజల సంక్షేమానికి పాటుపడిన రాష్ట్రం ఏదైనా ఉందా అని ప్రశ్నించారు.కాంగ్రెస్ పార్టీ అంటేనే సామాజిక న్యాయానికి చిరునామా అని, రేవంత్ రెడ్డి నేతృత్వంలో బీసీలకు రాష్ట్రంలో 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ఆగస్టు 1న అసెంబ్లీలో చట్టం చేశామని మంత్రి గుర్తుచేశారు. ఈ చట్టం భవిష్యత్తులో దేశవ్యాప్తంగా అమలవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తనతో పాటు గడ్డం వివేక్, వాకిటి శ్రీహరి వంటి బడుగు, బలహీన వర్గాలకు చెందినవారికి మంత్రులుగా, డిప్యూటీ స్పీకర్‌గా ఒకేరోజు అవకాశం దక్కడం స్వామివారి ఆశీస్సులతోనే సాధ్యమైందని, ఇది జీవితంలో ఊహించని అదృష్టమని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. ధర్మపురి ప్రజల ఆశీస్సులు, కాంగ్రెస్ అగ్రనేతల అండ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రోత్సాహంతో తనకు అప్పగించిన ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ శాఖల బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని, ఆయా శాఖల్లోని సమస్యలను పరిష్కరించి, ప్రజాపాలనను ముందుకు తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.

## అహ్మదాబాద్ విమాన ప్రమాదం: లభ్యమైన రెండు బ్లాక్ బాక్సులు..

మొదటిపేజీ తరువాయి..

అహ్మదాబాద్‌లో జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాద ఘటన దర్యాప్తులో కీలక పురోగతి లభించింది. ప్రమాదానికి గురైన విమానానికి చెందిన రెండు బ్లాక్ బాక్స్‌లను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ప్రమాద కారణాలను వెలికితీయడంలో ఈ బ్లాక్ బాక్స్‌లు అత్యంత కీలక పాత్ర పోషిస్తాయని అధికారులు భావిస్తున్నారు.మాన ప్రమాదంపై దర్యాప్తు చేస్తున్న అధికారులు నిన్న కాక్‌పిట్ వాయిస్ రికార్డర్ (సీవీఆర్) లభ్యమైనట్లు చెప్పారు. అంతకుముందు ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) అధికారులు విమానానికి చెందిన ఫ్లైట్ డేటా రికార్డర్ (ఎఫ్‌డీఆర్) మాత్రమే దొరికినట్టు వెల్లడించారు. తాజా పరిణామంతో, రెండు కీలకమైన బ్లాక్ బాక్స్‌లు (ఎఫ్‌డీఆర్, సీవీఆర్) దర్యాప్తు బృందాలకు అందుబాటులోకి వచ్చాయి. ఈ రెండు పరికరాల ద్వారా విమానం కూలిపోవడానికి గల కారణాలను సులభంగా గుర్తించవచ్చని నిపుణులు చెబుతున్నారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ముఖ్య కార్యదర్శి పీకే మిశ్రా నిన్న అహ్మదాబాద్‌లోని విమాన ప్రమాద స్థలాన్ని పరిశీలించారు. ఘటన జరిగిన తీరు, తక్షణ సహాయక చర్యల గురించి రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, ఏఏఐబీ, ఏఏఐ అధికారులు ఆయనకు వివరించారు. అనంతరం సివిల్ ఆసుపత్రిలో మృతుల కుటుంబ సభ్యులను కలిసి, డీఎన్ఏ నమూనాల సేకరణ ప్రక్రియను పర్యవేక్షించారు. ఈ ప్రక్రియను సాఫీగా, వేగంగా పూర్తిచేయాలని, బాధితులకు అన్ని విధాల సహాయం అందించాలని అధికారులను ఆదేశించారు. గాయపడిన వారిని కూడా పరామర్శించి, వారికి మెరుగైన వైద్య చికిత్స అందించాలని ఆసుపత్రి వర్గాలకు సూచించారు.

## ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధం.. ఉద్రిక్తతలపై సైప్రస్‌లో ప్రధాని నరేంద్ర మోదీ ఆందోళన

గతంలో 'ఆపరేషన్ సిందూర్' సమయంలో సీమాంతర ఉగ్రవాదంపై భారత్ సాగించిన పోరాటానికి సైప్రస్ మద్దతు పలికినందుకు ఆ దేశ అధ్యక్షుడికి ప్రధాని మోదీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సైప్రస్‌లో పర్యటిస్తున్నారు. ఆదివారం సాయంత్రం లార్నాకా అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్న ఆయనకు సైప్రస్ అధ్యక్షుడు నికోస్ క్రిస్టోడౌలైడెస్ సాదర స్వాగతం పలికారు. రెండు దశాబ్దాల తర్వాత భారత ప్రధాని ఒకరు సైప్రస్‌లో పర్యటించడం ఇదే తొలిసారి. ఈ పర్యటన సందర్భంగా ప్రధాని మోదీకి సైప్రస్ ప్రభుత్వం తమ దేశ అత్యున్నత పురస్కారమైన 'గ్రాండ్ క్రాస్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ మకారియోస్ 3'ను అందించి గౌరవించింది.ద్వైపాక్షిక సంబంధాలకు నూతనోత్తేజంఇరు దేశాల అధినేతలు ద్వైపాక్షిక సంబంధాలు, పలు కీలక అంశాలపై విస్తృతంగా చర్చించారు. రక్షణ, భద్రత, వాణిజ్యం, సాంకేతికత, ఆరోగ్య సంరక్షణ, పునరుత్పాదక ఇంధన రంగాల్లో పరస్పర సహకారాన్ని మరింత పెంపొందించుకోవడంపై వారు దృష్టి సారించినట్లు ప్రధానమంత్రి వెల్లడించారు. "ప్రజాస్వామ్యం, చట్టబద్ధమైన పాలనపై ఇరు దేశాలకు ఉన్న పరస్పర విశ్వాసమే మన సంబంధాలకు బలమైన పునాది" అని మోదీ పేర్కొన్నారు. ఈ పర్యటన ఇరు దేశాల ద్వైపాక్షిక సంబంధాలలో ఒక సరికొత్త అధ్యాయాన్ని లిఖించడానికి సువర్ణావకాశమని ఆయన అభివర్ణించారు. సైప్రస్‌కు భారత్ అత్యంత విశ్వసనీయమైన మిత్రదేశమని అన్నారు.సైప్రస్‌కు శుభాకాంక్షలుత్వరలో యూరోపియన్ యూనియన్ (ఈయూ) అధ్యక్ష బాధ్యతలు చేపట్టనున్న సైప్రస్‌కు ప్రధాని మోదీ శుభాకాంక్షలు తెలియజేశారు. సైప్రస్ నాయకత్వంలో ఈయూతో భారత్ సంబంధాలు మరింత బలపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో భారత్‌కు శాశ్వత సభ్యత్వం లభించేందుకు సైప్రస్ తన వంతుగా ఈయూ సభ్యదేశాల మద్దతు కూడగడుతుందని ఆశిస్తున్నట్లు మోదీ తెలిపారు.సాంస్కృతిక సంబంధాలకు బలోపేతం చేసుకోవడంపైనా ఇరు నేతలు చర్చించారు. సైప్రస్‌లో యోగా, ఆయుర్వేదాలకు ఆదరణ పెరుగుతుండటం పట్ల మోదీ సంతోషం వ్యక్తం చేశారు. వీలైనంత త్వరగా భారత్‌లో పర్యటించాలని సైప్రస్ అధ్యక్షుడిని మోదీ ఆహ్వానించారు. భారతీయులకు సైప్రస్ ఒక మంచి పర్యాటక కేంద్రంగా ఉందని, ఇరు దేశాల మధ్య నేరుగా విమాన సర్వీసులను ప్రారంభించే అంశంపై కూడా చర్చలు జరిగాయని ప్రధానమంత్రి మోదీ వెల్లడించారు.

## ఇజ్రాయెల్‌లో భారతీయుల భద్రతపై దౌత్య కార్యాలయం స్పందన

ఇజ్రాయెల్ %-% ఇరాన్‌ల మధ్య ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్న నేపథ్యంలో, అక్కడ ఉన్న భారత పౌరుల భద్రతపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈ క్రమంలో ఇజ్రాయెల్‌లోని భారతీయ రాయబార కార్యాలయం తాజాగా మరోసారి స్పందించింది.ఇజ్రాయెల్‌లో భారతీయులందరూ సురక్షితంగానే ఉన్నారని, స్థానిక పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామని రాయబార కార్యాలయం తెలిపింది. భారత పౌరుల భద్రతే తమకు ప్రథమ ప్రాధాన్యమని పేర్కొంది. వారికి అవసరమైన సహాయం అందించేందుకు 24 గంటల హెల్ప్‌లైన్ ఏర్పాటు చేయడంతో పాటు అన్ని చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించింది.ఇజ్రాయెల్‌లో ఉంటున్న భారతీయ కుటుంబాలు, సంరక్షకులు, కార్మికులు, విద్యార్థులు, వ్యాపారవేత్తలు, పర్యాటకులతో టెల్ అవీవ్‌లోని రాయబార కార్యాలయం నిరంతరం సంబంధాల్లో ఉందని తెలిపింది. పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించడంతో పాటు స్థానిక అధికారులతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతున్నామని పేర్కొంది.ఇజ్రాయెల్ ప్రభుత్వం జాతీయ అత్యవసర పరిస్థితిని ప్రకటించి, గగనతలం మూసివేసినందున, భారత పౌరులందరూ అప్రమత్తంగా ఉండాలని, అనవసర ప్రయాణాలు చేయవద్దని, స్థానిక అధికారులు సూచించే భద్రతా ప్రమాణాలు పాటించాలని టెల్ అవీవ్‌లోని భారత రాయబార కార్యాలయం ప్రకటన విడుదల చేసింది.

## రేవంత్ రెడ్డిని కేటీఆర్ రెచ్చగొడుతున్నారు: సీతక్క

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు జైలుకు వెళ్లాలని కుతూహలంగా ఉన్నట్లు కనిపిస్తోందని రాష్ట్ర మంత్రి సీతక్క ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఫార్ములా ఈ కార్ రేస్ కేసులో ఏసీబీ విచారణకు హాజరయ్యే ముందు కేటీఆర్ చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో ఆమె ఈ విధంగా స్పందించారు.వీలైనంత త్వరగా జైలుకు వెళ్లేలా చూడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కేటీఆర్ రెచ్చగొడుతున్నారని సీతక్క అన్నారు. "కల్వకుంట్ల కవిత జైలుకు వెళ్లివచ్చి బీసీ ఎజెండాను అందుకున్నారు. తాను వెనుకబడ్డాననే భావనతో కేటీఆర్ కూడా జైలుకు వెళ్లి ఏదైనా పథకం రచించాలని అనుకుంటున్నారేమో" అంటూ వ్యంగ్యంగా అన్నారు. కేటీఆర్ మాటల్లో పొగరు కనిపిస్తోందని ఆమె మండిపడ్డారు. ఏదో ఆశించే కేటీఆర్ జైలుకు వెళ్లాలని అనుకుంటున్నారని, తోడేళ్లలా దోచుకుని ఇప్పుడు వినయం నటిస్తున్నారని తీవ్రస్థాయిలో విమర్శించారు. "కేటీఆర్ పొగరుతో మాట్లాడుతుంటే, మా ముఖ్యమంత్రి పౌరుషంతో మాట్లాడుతున్నారు" అని సీతక్క వ్యాఖ్యానించారు. కేటీఆర్ వ్యవహారాన్ని దర్యాప్తు సంస్థలే చూసుకుంటాయని ఆమె స్పష్టం చేశారు.మరోవైపు, ఫార్ములా ఈ కార్ రేస్ కేసులో భాగంగా కేటీఆర్ ఏసీబీ అధికారుల ఎదుట విచారణకు హాజరయ్యారు. విచారణకు వెళ్లేముందు ఆయన ఒక ట్వీట్ చేశారు. ఇప్పటికే మూడుసార్లు విచారణకు పిలిచారని, ముప్పైసార్లు పిలిచినా తాను హాజరవుతానని అందులో పేర్కొన్నారు. తనను ఏసీబీ విచారణకు పిలిచి కొందరు రాక్షసానందం పొందుతున్నారని, అవసరమైతే తనను అరెస్టు కూడా చేసుకోవచ్చని కేటీఆర్ సవాల్ విసిరారు. తెలంగాణ ఉద్యమ సమయంలో తాను జైలుకు వెళ్లి వచ్చానని, తనకు జైళ్లు, కేసులు కొత్తేమీ కాదని ఆయన తన ట్వీట్‌లో తెలిపారు. కేటీఆర్ జైలు గురించి చేసిన ఈ వ్యాఖ్యలపైనే మంత్రి సీతక్క పైవిధంగా స్పందించారు.

## సింధు నీళ్లు పాక్ కు వెళ్లకుండా భారత్ కొత్త వ్యూహం

పెండింగ్‌లో ఉన్న ఉయ్ బహుళార్ధ సాధక ప్రాజెక్టును (జలవిద్యుత్, సాగునీరు, తాగునీరు) కూడా పునరుద్ధరించాలని కేంద్రం నిర్ణయించింది. చీనాబ్ నదిని రావి-బియాస్-సట్లెజ్ నదులతో అనుసంధానించే ఈ ప్రతిపాదిత కాలువ, ఇప్పటికే ఉన్న కాలువ నిర్మాణాలను జమ్మూ, పంజాబ్, హర్యానా, రాజస్థాన్‌లోని 13 ప్రాంతాలలో కలుపుతుందని సంబంధిత వర్గాలు తెలిపాయి. దీని ద్వారా ఇందిరా గాంధీ కాలువకు (సట్లెజ్-బియాస్) నీటిని చేరవేయనున్నారు.ఈ పరిణామాలపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా మాట్లాడుతూ, "రాబోయే మూడేళ్లలో సింధు జలాలను కాలువల ద్వారా రాజస్థాన్‌లోని శ్రీ గంగానగర్‌కు తీసుకువెళ్తాం. దీనివల్ల దేశంలోని పెద్ద విస్తీర్ణంలో సాగునీటి సౌకర్యాలు మెరుగుపడతాయి, అదే సమయంలో పాకిస్థాన్ ప్రతి నీటి బొట్టు కోసం అల్లాడుతుంది" అని అన్నారు.ఏప్రిల్‌లో జరిగిన పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత 1960 నాటి సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేసిన నేపథ్యంలో, చీనాబ్ నదిపై ఉన్న బగ్లిహార్, సలాల్ జలవిద్యుత్ ప్రాజెక్టుల జలాశయాల పూడికతీత వంటి స్వల్పకాలిక చర్యలతో పాటు ఈ దీర్ఘకాలిక ప్రాజెక్టులను కూడా ప్రభుత్వం చేపడుతోంది.

## సర్కార్ బడుల్లో ఆధునిక విద్యాబోధనకు ఆరు ప్రముఖ ఎన్జీవోలతో తెలంగాణ సర్కార్ ఒప్పందం

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అత్యాధునిక సాంకేతిక బోధన సేవలను ఉచితంగా అందించాలన్న లక్ష్యంతో తెలంగాణ విద్యాశాఖ నిన్న ఆరు ప్రముఖ స్వచ్ఛంద సంస్థలతో ఒప్పందాలు (ఎంఓయూ) కుదుర్చుకుంది. జూబ్లీహిల్స్‌లోని నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో విద్యాశాఖ ఉన్నతాధికారులు, ఎన్జీఓ ప్రతినిధులతో ఎంఓయూ పత్రాలపై సంతకాలు చేశారు.నందన్ నీలేకని నేతృత్వంలోని ఏక్ స్టెప్ ఫౌండేషన్, డాక్టర్ సునీతా కృష్ణన్ నేతృత్వంలోని ప్రజ్వల ఫౌండేషన్, అలక్ పాండే ఆధ్వర్యంలోని ఫిజిక్స్ వాలా, ఖాన్ అకాడమీ, షోయబ్ దార్ నిర్వహిస్తున్న పైజామ్ ఫౌండేషన్, సఫీనా హుస్సేన్ ఆధ్వర్యంలోని ఎడ్యుకేట్ గర్ల్స్ వంటి సంస్థలు ఎంఓయూ కుదుర్చుకున్న ఎన్జీవోల జాబితాలో ఉన్నాయి. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు కె. కేశవరావు, విద్యాశాఖ కార్యదర్శి యోగితారాణా, ప్రత్యేక కార్యదర్శి హరిత, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, పాఠశాల విద్యా సంచాలకులు నర్సింహారెడ్డి, త్వరలో పాఠశాల విద్యా సంచాలకుడిగా బాధ్యతలు చేపట్టనున్న నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## జనగణనకు కేంద్రం గెజిట్.. వచ్చే ఏడాది అక్టోబర్ లో ప్రారంభం

దేశవ్యాప్తంగా 16వ జనాభా గణనకు సంబంధించి కేంద్ర హోంశాఖ ఈ రోజు గెజిట్ నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఇది 8వ జనగణన కావడం గమనార్హం. ఈ కార్యక్రమాన్ని రెండు దశల్లో డిజిటల్ గా నిర్వహించి, 2027 మార్చి 1 నాటికి పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.జనగణనలో భాగంగా తొలిసారి కులాల వారీగా కూడా గణాంకాలను సేకరించనున్నారు. ఈ సమగ్ర ప్రక్రియను విజయవంతంగా నిర్వహించేందుకు దేశవ్యాప్తంగా సుమారు 34 లక్షల మంది గణకులు, సూపర్‌వైజర్లు క్షేత్రస్థాయిలో పనిచేయనున్నారు. వీరికి సహాయంగా మరో 1.34 లక్షల మంది ఇతర సిబ్బంది కూడా ఈ విధుల్లో పాలుపంచుకోనున్నారు.జనాభా లెక్కల సేకరణ ప్రక్రియ ఈసారి పూర్తిగా డిజిటల్ రూపంలో జరగనుంది. గణన సిబ్బంది ట్యాబ్లెట్ పరికరాల ద్వారా వివరాలను నమోదు చేస్తారు. అంతేకాకుండా, ప్రజలు తమ వివరాలను తామే సొంతంగా నమోదు చేసుకునేందుకు ప్రభుత్వం వీలు కల్పించనుంది. ఇందుకోసం ప్రత్యేక పోర్టల్లు, మొబైల్ యాప్‌లను అందుబాటులోకి తీసుకురానుంది.సేకరించిన సమాచారం యొక్క భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు కేంద్ర హోం మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. డేటా సేకరణ, బదిలీ మరియు నిల్వ ప్రక్రియలను అత్యంత కట్టుదిట్టమైన భద్రతా ప్రమాణాలతో నిర్వహిస్తామని తెలిపింది. 15 సంవత్సరాల తర్వాత జరుగుతున్న ఈ జనగణన దేశ అభివృద్ధి ప్రణాళికలకు కీలక సమాచారాన్ని అందించనుంది.

# భూ సమస్యల పరిష్కారానికి భూభారతి రెవెన్యూ సదస్సులు





### -అదనపు కలెక్టర్ వీరారెడ్డి

యాదగిరిగుట్ట,జూన్16(నిజంచెపుతాం)భూ సమస్యల పరిష్కారానికి భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని అదనపు కలెక్టర్ (రెవిన్యూ) జీ.వీరారెడ్డి తెలిపారు. యాదగిరిగుట్ట మండలం సాదువెల్లి గ్రామంలో సోమవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సును సందర్శించి, దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా అదరపు కలెక్టర్ మాట్లాడుతూ. భూభారతి రెవెన్యూ సదస్సును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. భూ రికార్డులలో పేరు తప్పులు, విస్తీర్ణం హెచ్చుతగ్గులు, వారసత్వ భూములు, సర్వే నెంబర్ మిస్సింగ్, పట్టా పాస్ బుక్కు లేకపోవడం, సాదా బైనమాలు, తదితర భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు సదస్సులో స్వీకరించి భూభారతి కొత్త చట్టం ప్రకారం అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, నిర్దేశిత గడువులోపు సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. అధికారులు ఉదయం నుండి సాయంత్రం వరకు అందుబాటులో ఉండి ఆర్జీలు స్వీకరిస్తారని తెలిపారు. దరకస్తుదారులు తప్పనిసరిగా రసీదు తీసుకోవాలన్నారు. ఆర్జీలు సమర్పించేందుకు వచ్చే వారికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అధికారులకు సూచించారు. అదనపు కలెక్టర్ వెంట తహసీల్దార్ గణేష్ నాయక్, డిప్యూటీ తాసీల్దార్ సత్యనారాయణ,ఎం ఆర్ ఐ శ్రీకాంత్ రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ పంపిణీ

సంస్థాన్ నారాయణపురం,జనగాం,జూన్16, (నిజం చెపుతాం):మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ కారంటోత్ మస్రు,తండ్రి,జాప కు చండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ లోడె రఘు,చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేద కుటుంబాలకు ఆర్థిక భరోసాను ఇస్తూ తమ అవసరాలను ఆరోగ్య సమస్యలను తీర్చే విధంగా ఉ ందని ఈ సందర్భంగా చెప్పారు.పేదలు బడుగు బలహీన వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తున్నదని ఈ సందర్భంగా మాట్లాడుతూ చెప్పారు.ప్రజా పాలనలో ప్రభుత్వ పథకాలు పేదలకు అందించే దిశగా అడుగులు ప్రభుత్వము పనిచేస్తుందని చెప్పుకొచ్చారు.ఈ కార్యక్రమంలో చండూరు



మార్కెట్ కమిటీ డైరెక్టర్ బిచ్చ నాయక్,కడపగండి తండా కాంగ్రెస్ పార్టీ నాయకులు కారంటోత్ గణేష్,జనగాం కాంగ్రెస్ పార్టీ నాయకులు,తదితరులు,పాల్గొన్నారు.

# సీపీఐ మండల మహాసభను జయప్రదం చేయాలి

### -సీపీఐ మండల కార్యదర్శి సిలువేరు దుర్గయ్య పిలుపు.



తుర్కపల్లి, జూన్ 16(నిజం చెపుతాం) ప్రజా సమస్యలపై పోరాటాలు చేస్తూ సంక్షేమ పథకాలు ప్రతి పేదవారికి అందాలనేది భారత కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతమని, ప్రజా సమస్యల పరిష్కారానికి మంగళవారం రోజున తుర్కపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేస్తున్న భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 18వ మహాసభను జయప్రదం చేయాలని తుర్కపల్లి మండలం సిపిఐ పార్టీ కార్యదర్శి సిల్వెరు దుర్గయ్య పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....తుర్కపల్లి మండలంలో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వాలని, ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా చూడాలని, పోడు భూముల రైతులకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆయా గ్రామాల్లో దెబ్బతిన్న రోడ్డు మరమ్మతులు వెంటనే చేపట్టాలని తుర్కపల్లి నుంచి యాదగిరిగుట్టకి వెళ్లే డబుల్ రోడ్డు నిర్మాణం పనులను వెంటనే పూర్తి చేయాలని అన్నారు.తుర్కపల్లి లో జరిగే మహాసభకు సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు, జిల్లా సహాయ కార్యదర్శి బొలగాని సత్యనారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ,మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి బండి జంగమ్మ, మండల సహాయ కార్యదర్శి కలకుంట్ల సత్యనారాయణ తదితరులు హాజరవుతున్నారని, మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు.

# అభివృద్ధి చూసి ఓర్వలేకపోతున్న ప్రతిపక్ష నాయకులు : శంకర్ నాయక్...

### - మా ఎమ్మెల్యే జోలికి వస్తే మాత్రం ఊరుకునేది లేదు తస్మాత్ జాగ్రత్త సునీతమ్మ : అయినాల చైతన్య మహేందర్ రెడ్డి.

తుర్కపల్లి, జూన్ 16(నిజం చెపుతాం) :గడిచిన 10 సంవత్సరాల కాలంలో ఎలాంటి అభివృద్ధికి ఆలేరు నియోజకవర్గం నోచుకోలేదని ఈరోజు ప్రభుత్వ విప్,ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య 15 నెలల్లో ఎంతో అభివృద్ధి చేస్తుంటే,అభివృద్ధి చూసి ర్వలేకపోతున్నరు,జీర్ణించుకోలేకపోతున్నారు అని తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యకుడు శంకర్ నాయక్ అన్నారు. గడిచిన పది సంవత్సరాల కాలం లో శిలా పలకలకే పరిమితం అయ్యారు అని . ఎన్నికల ముందు ఉత్తుతి జి ఓ లు తెచ్చి మేము తెచ్చాము అని పబ్బం గడుపుతున్నారని అని అన్నారు.యాదగిరిగుట్ట మండలం మల్లాపూర్ లో కావాలని ఈరోజు ఆమరణ నిరాహార దీక్షలు చేపడుతున్నారని, ఆ రోజు జీవో తెచ్చి నట్టు ఉంటే ఆ రోజు ఒక గుంట భూమి అయినా భూసేకరణ ఎందుకు చేయలేకపోయారు అని అన్నారు. అదే దాతరుపల్లి గ్రామం అయితేనేమి యాదగుట్ట మండలం కాదా? ఈరోజు గ్రామాల, ప్రాంతాలవారీగా చిచ్చులు పెడుతున్నారని అన్నారు.గంధమల్ల రిజర్వాయర్ ని అలాగే ఎస్సీ, ఎస్టీ, బీసీ లు తుర్కపల్లి మండలం లో ఎక్కువ ఉన్నారని ఉద్దేశంతో 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ని తుర్కపల్లి మండలం రాంపూర్ దగ్గర ఏర్పాటు చేస్తున్నారని ఇవన్నీ చేస్తుంటే,ఇంత అభివృద్ధి జరుతుంటే చూసి ఓర్వలేక ఈరోజు బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు....అనంతరం ఆలేరు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.... మా ఎమ్మెల్యే జోలికి వస్తే మాత్రం ఊరుకునేది లేదు తస్మాత్ జాగ్రత్త సునీతమ్మ అంటూ.... మీ లాగా పది ఏండ్ల పాలనలో మీ వ్యాపారాలు అభివృద్ధి చేసుకున్నారు కానీ ప్రజలని ఏ రోజు అయినా పట్టించుకున్నారా..... అని ప్రశ్నిచ్చారు. అదే ఇప్పుడు ఉన్న ప్రభుత్వ విప్, శాసనసభ్యులు బీర్ల అయిలయ్య ప్రజలతో ఉంటూ... ప్రజల యోగక్షేమలు చూస్తున్నాడు. ఆపదలో ఉన్నవారు అన్న అని అంటే నేను ఉన్న అంటూ వారికీ అండగా ఉంటున్నారు.రైతన్నలకి నీరు అందించి రైతుల కళ్ళలో ఆనందని నింపాడు.ఇప్పటికి అయినా మారండి ఆలేరు అభివృద్ధి భాగస్వామ్యం కావాలని మీ సలహాలు సూచనలు ఇవ్వండి కలిసి అభివృద్ధి చేద్దాం అని అన్నారు.ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ డైరెక్టర్ పట్టు నాయక్,మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి,ఓ బి సి జిల్లా కో ఆర్డినేటర్ దేవరుప్పుల అయిలయ్య,ఎస్ సి సెల్ అధ్యక్షులు సోన్నెలా రఘు,గ్రామ శాఖ అధ్యక్షులు దేవరుప్పుల మల్లేష్, శివరములు, నాయకులు వెంకన్న, బొందయ్య,బాలయ్య, బాలు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# మంత్రి కలిసిన తెలంగాణ ముదిరాజ్ గవర్నమెంట్ ఎంప్లాయీస్ అసోసియేషన్ సభ్యులు

ఆలేరు జూన్ 16 (నిజం చెపుతాం) కొత్తగా యువజన,క్రీడలు,మత్స్యశాఖ మంత్రి పదవి చేపట్టిన వాకిటి శ్రీహరి ముదిరాజ్ ని తెలంగాణ ముదిరాజ్ గవర్నమెంట్ ఎంప్లాయీస్ అసోసియేషన్ (టి.ఎం.జి.ఈ.ఏ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.జంగయ్య ముదిరాజ్ ఆధ్వర్యంలో సోమవారం నాడు వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే ఇచ్చి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముదిరాజ్ గవర్నమెంట్ ఎంప్లాయీస్ కి సంబంధించిన సమస్యలను తీర్చడానికి సహకరిస్తాను అని హామి ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ గవర్నమెంట్ ఎంప్లాయీస్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.జంగయ్య ముదిరాజ్,ఉపాధ్యక్షులు ధన్రాజ్ ముదిరాజ్,ట్రెజరర్ మహేశ్వర్ ముదిరాజ్,జాయింట్ సెక్రటరీ



విష్ణువర్ధన్ ముదిరాజ్,కార్యవర్గ సభ్యులు బండారి ప్రసాద్ ముదిరాజ్,శివ ముదిరాజ్,వెంకటేష్ ముదిరాజ్,అశ్విన్ ముదిరాజ్ లు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో పేదోళ్ల ఇంటి నిర్మాణ కల సహకారం

### - ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ కార్యక్రమం లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

సంస్థాన్ నారాయణపురం,జూన్16,(నిజం చెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రం పోలోజు నరసింహ్మా చారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యింది.ఈ నేపథ్యంలో ఆయన ఇల్లు భూమి పూజ కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కారంటోత్ శ్రీను నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ ప్రజా పాలన ఇందిరమ్మ రాజ్యములో దారిద్ర రేఖకు దిగువన ఉన్న పేద కుటుంబాలకు,ఇల్లు లేని కుటుంబాలను గుర్తించి ఇందిరమ్మ ఇల్లును ఇవ్వటం జరిగింది.ప్రజా పాలనలో పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలైన గృహలక్ష్మి,విద్యార్థులు సన్న బియ్యం,పంపిణీ గృహజ్యోతి,రాజీవ్ యువ వికాసము పథకాలను,గ్రామీణ ప్రాంతాలలో యువతకు చేరవేయాలని సంకల్పముతో కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి,ఆదేశానుసారము పేదలందరికీ పార్టీలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందివ్వడం జరుగుతుంది ఆయన తెలియజేశారు.ఈ



కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుత్తా ప్రేమ్ చందర్ రెడ్డి,ఉప్పల లింగస్వామి,వీరమల్ల వెంకటేష్ గౌడ్,మాజీ సర్పంచ్ దోనూర జైపాల్ రెడ్డి,కోన్ రెడ్డి నరసింహ,గ్రామ శాఖ అధ్యక్షులు జక్కిడి చంద్రారెడ్డి,కత్తుల లక్ష్మయ్య,ఉప్పల కృష్ణ,పానుగోతు బాలు నాయక్,చిలువేరు అంజయ్య(పాల),రేవనపల్లి గోపాల్,తదితరులు,పాల్గొన్నారు.

# సాయిగూడెం పురామానవుల ఆవాసమే

### - సాయిగూడెంలో చరిత్రపూర్వయుగం పురావస్తువుల జాడ.

ఆలేరు జూన్ 16 (నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని సాయిగూడెం గ్రామంలో కూలినగడి లో,గడి కట్టడానికి వాడిన మన్ను పాటిగడ్డ నుంచి తవ్వితెచ్చిందేనని అందుకే ఆ గోడల నిండా కుండపెంకులు,రాతిముక్కలు,టెర్రకోట బొమ్మముక్కలు అగుపడుతుంటాయి.కొత్త తెలంగాణచరిత్రబృందం సభ్యుడు సాయిగూడెం నివాసి హిందూ దేవాలయాల పరిరక్షణ సమితి యాదాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి కుండే గణేశ్ ఈ గడిగోడలో గుర్తించిన పురావస్తువులలో ఒక అగేట్ రాతిముక్క,శాతవాహనకాలపు ఒక టెర్రకోట చిలుం ముక్క,విరిగిన ఒక సూక్ష్మరాతియుగపు పనిముట్టు (మైక్రోలిథ్) వున్నాయి.రాతిముక్క కాలమైతే కోట్లసంవత్సరాలుంటుంది.శాతవాహనకాలపు పురావస్తువు వయస్సు 2 వేలయేండ్లు,సూక్ష్మరాతియుగపు పనిముట్లు పదివేలయేండ్ల కిందటిదినీ,ఈ పురావస్తువుల గురించి





'సాయిగూడెంలోని మల్లన్నగుట్ట చరిత్రపూర్వయుగం ఆనవాళ్ళున్న తావు,ఆలేరువాగు,ఏదులవాగు దరుల్లో పాతరాతియుగం ఆనవాళ్ళు లభించాయని ఎస్.నాగభూషణరావు అనే ఆర్కియాలజిస్టు తన పీహెచ్డీ, పరిశోధన గ్రంథం 'స్టోన్ ఏజ్ కల్చర్స్ ఇన్ నల్గొండ' లో రాసారు' అని చరిత్రబృందం కన్వీనర్ శ్రీరామోజు హరగోపాల్ వివరించారు.

# తుంగతుర్తి కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి రేసులో రేగటి .రవి గౌడ్.

### - కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతే.... నా లక్ష్యం
### - అన్నా అంటే.. నేనున్నానని సాయం చేసే. దయార్ధ గుణం.
### - గ్రామ, మండల ,జిల్లా, రాష్ట్ర స్థాయి నాయకులతో.. పరిచయాలు.
### - బండ రామారంలో ..సొంత ఖర్చులతో.. పలు అభివృద్ధి పనులు.



తుంగతుర్తి జూన్ 16 నిజం చెపుతాంసూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం బండ రామారం గ్రామానికి చెందిన రేగటి రవి. గౌడ్ కాంగ్రెస్ పార్టీ సామాన్య కార్యకర్త నుండి అంచలంచెలుగా ఎదుగుతూ.. ఎంపీటీసీగా పోటీ చేసి, మెజార్టీ సాధించి అన్నా అంటే.., నేనున్నానని, ప్రతి ఒక్కరికి, తనకు తోచిన విధంగా సహాయ సహకారం అందిస్తూ.. గ్రామంలో తన సొంత నిధులతో డ్రైనేజీ తో పాటు, పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి, స్థానిక ఎమ్మెల్యే మందుల సామేలు, మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి, డిసిసి అధ్యక్షులు తెలంగాణ రాష్ట్ర రైతు సంక్షేమ కమిషన్ కమిటీ సభ్యులు చెవిటి వెంకన్న యాదవులకు దగ్గరగా ఉంటూ.. నిబద్ధత కలిగిన వ్యక్తిగా.. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి తన లక్ష్యంగా నడుస్తూ.. తుంగతుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష రేసులో ఉండి ...దరఖాస్తు చేసి.. మండలంలోఅత్యధిక గౌడ సంఘ ఓట్లు కలిగిన.. బీసీ నాయకుడిగా రేగటి. రవి గౌడ్ ను పేర్కొనవచ్చు.గతంలో జరిగిన ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికల్లో తన చురుకైన పాత్రతో స్థానిక ఎమ్మెల్యే మందుల సామేలు, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మెజార్టీలో పాలుపంచుకున్న వ్యక్తిగా, గుర్తింపు పొందారు. గతంలో ఎంపీటీసీగా రాణించి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులకు అండదండగా ఉంటూ, గ్రామ, మండల పలు అభివృద్ధి పనులకు నాంది పలికినట్లు తెలిపారు. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ, మండల పీఠ అధ్యక్షుని రేసులో పలువురు నాయకులు దరఖాస్తు చేసుకున్నప్పటికీ, మంచి వ్యక్తిత్వం, పార్టీ అభివృద్ధి గేయంగా పనిచేసే వ్యక్తి రేగటి రవి గౌడ్ కు తుంగతుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి రావాలని మనసారా కోరుకుందాం...

# గుడ్ విల్ విజిట్ వాసవి క్లబ్ సీనియర్ సిటిజన్స్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

కోదాడ,జూన్ 16 (నిజం చెపుతాం) ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ గుడ్ విల్ విజిట్ వాసవి క్లబ్ సీనియర్ సిటిజన్స్ కోదాడ వారి ఆధ్వర్యంలో భాగంగా హుజూర్నగర్ రోడ్ సూర్య ల్యాబ్ ఎదురుగా ఉన్నటువంటి కె సి గుప్తా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం క్లబ్ కోశాధికారి శ్రీకాకుళపు బ్రహ్మానందం సహాయంతో ఐఎన్ పి రామకృష్ణ సమక్షంలో అజాద్ నగర్ ప్రైమరీ ఎం.ఆర్.సి స్కూల్ కు వాటర్ ట్యాంక్ ను బహుకరించారు. అనంతరం స్కూల్ లో ఉన్న పేద విద్యార్థులకు క్లబ్ ఉపాధ్యక్షులు మట్టపల్లి శ్రీనివాసరావు చేతుల మీదుగా ఆర్థిక సహాయం చేశారు. అనంతరం కార్యక్రమంలో భాగంగా బిఎస్ఎన్ఎల్ ఆఫీస్ కార్యాలయం ఎదుట ఉచిత షుగర్ పరీక్షల క్యాంపును ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే శనగల రాధాకృష్ణ ఆశ్రమం లో మనోవికులాంగులకు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్ అధ్యక్షులు స్వామి పుల్లయ్య, కార్యదర్శి తోట రమేష్ బాబు,




కోశాధికారి శ్రీకాకుళ బ్రహ్మానందం, ఉపాధ్యక్షుడు మట్టపల్లి శ్రీనివాసరావు, క్లబ్ సభ్యులు బొడ్ల మదన్, మోహన్, ఎం. లింగయ్య, ఎస్. నర్సిహ్మారావు, ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ వి. వెంకట గురుమూర్తి, ఐపీసీ లు చల్ల విజయ్ శేఖర్, వంగవీటి లోకేష్, జెడ్ సి. వంగవీటి లోకేష్, ఆర్ సి. బెలిదె భరత్, ఆర్ ఎస్ బి. సైదారావు, డిపిఓ. బండారు శ్రీనివాస్ రావు, డిస్టిక్ ఇన్చార్జ్ చల్లా లక్ష్మి నర్సయ్య,రాయపూడి వెంకటనారాయణ తదితరులు సభ్యులు పెద్దలు పాల్గొన్నారు.

# ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీగ్రూపులో ఉత్తమ మార్కులు సాధించిన కొండ పార్ధు 465/470.

**- ఇంటర్ సప్లిమెంటరీ ఫలితాల్లో స్పంధన విద్యార్థుల ప్రతిభ.**



నేరేడుచర్ల, జూన్ 16/నిజం చెపుతాంన్యూస్ :ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షా పలితాల్లో నేరేడుచర్ల స్పంధన జూనియర్ కళాశాల విద్యార్థులు పత్రిభ కనబర్చి ఉత్తమ మార్కులు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ యడవల్లి వెంకటరెడ్డి, కరస్పాండెంట్ కట్టా ప్రవీణ్ కుమార్ రెడ్డిలు సోమవారం విలేకర్ల సమావేశంలో తెలిపారు. ఇంటర్ ప్రధమ సంవత్సరం ఎంపీసీలో కొండ పార్ధు 465/470, పుట్టపాక నవ్య 429/470, ఇంజమూరి తన్విప్రియ 421/470, రమావత్ కార్తీక్ 108/470 మార్కులు సాధించినట్లు తెలిపారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థినీ విద్యార్థులను కళాశాల అధ్యాపకులు, తల్లిదండ్రులు అభినందించారు

# గ్రీవెన్స్ డే లో జిల్లా ఉప కలెక్టర్ ను కలిసి సెల్ టవర్ నిర్మాణం తక్షణమే ఆపేయాలని వినతి పత్రం ఇచ్చిన నాయకులు

హుజూర్ నగర్ జూన్ 16 నిజం చెపుతాంన్యూస్ వినతిపత్రం అందించిన కొల్లపూడి దయాకరహుజూర్ నగర్ పట్టణంలో 15 వ వార్డు తిలక్ తిలక్ నగర్ నందు నిర్మిస్తున్న సెల్ టవర్ ను తక్షణమే ఆపేయాలి అని ఉప కలెక్టర్కు వినతి పత్రం అందిస్తున్న కోల్లపూడి దయాకర్, అల్వాల నరేష్, దగ్గుపాటి బాబురావు కోల్లపూడి కళ్యాణ్ రావులి



# జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుల నియామకం

హుజూర్ నగర్ జూన్ 16 నిజం చెపుతాం న్యూస్జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో హుజూర్నగర్ మండలంలోని లక్కవరం గ్రామ అధ్యక్షులుగా ఓరు గంటి మధు, హుజూర్నగర్ పట్టణంలోని 3వ వార్డు యూత్ అధ్యక్షుడిగా గంజి శివ, ప్రధాన కార్యదర్శిగా కొట్టు శేఖర్, 10వ వార్డ్ యూత్ అధ్యక్షులుగా చిలక రాజు సైదులు ను నియమిస్తూ జాతీయ బీసీ సంక్షేమ సంఘం హుజూర్నగర్ నియోజకవర్గ అధ్యక్షులు ధూళిపాల శ్రీనివాసరావు సోమవారం పట్టణంలోని బీసీ భవన్ లో నియామక పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో జనాభా ప్రాతిపదికన బీసీలకు రిజర్వేషన్ కల్పించాలని కోరారు. బీసీ యువత బీసీ సమాజాన్ని చైతన్యవంతం చేయడంలో ప్రముఖ పాత్ర పోషించాలన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులు బొడ్డు గోవిందరావు, మండల అధ్యక్షులు గడ్డం అంజి యాదవ్, పట్టణ మహిళా అధ్యక్షురాలు గూడెపు దీప, బీసీ సంక్షేమ సంఘం మహిళా నాయకురాలు చీకూరి లీలావతి, పట్టణ ఉపాధ్యక్షులు చేపూరి



నరసింహ చారి, కోలపాటి వెంకటేశ్వర్లు, హుజూర్నగర్ పట్టణ వార్డు అధ్యక్షులు కొత్తూరి బ్రహ్మచారి, వట్టికూటి శ్రీనివాస్ గౌడ్, వేముల అఖిల్, ఎస్ కే అనీఫ్, రావినూతల ఇందిరమ్మ, కర్నే కృష్ణ, మేకల సైదయ్య, తదితరులు పాల్గొన్నారు

# మున్సిపల్ కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికులకు వైద్య పరీక్షలు





నేరేడుచర్ల, జూన్ 16 /నిజం చెపుతాం న్యూస్: మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు మున్సిపల్ కమీషనర్ యడవల్లి అశోక్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మున్సిపాలిటీలలో చేపట్టిన 100 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సోమవారం నేరేడుచర్ల మున్సిపాలిటీలోని 4వ వార్డులో తడి చెత్త- పొడి చెత్త, ఎరువు తయారీ విధానంపై ర్యాలీ తీసి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వర్షాకాలం కావడంతో నీరు నిల్వ చేరి వాటిలో దోమలు వృద్ధి చెందే అవకాశం ఉందన్నారు. వాటి ద్వారా సీజనల్ వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉన్నందున పరిసరాలను పరిశుభ్రంగా ఉ ంచుకోవాలని సూచించారు. అనంతరం . అనంతరం మురుగు కాల్వలు పూడిక తీయించారు. మంచినీటి ట్యాంకులను శుభ్రం చేయించారు. వైద్యాధికారి పున్నం నాగిని ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులకు రక్త పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ కార్యాలయ సిబ్బంది. ఆర్పీలు, మెప్మాలు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి రెవెన్యూ సదస్సులో రైతుల సమస్యలు పరిష్కారం

**- తాసిల్దార్ సైదులు గౌడ్ తెలిపారు.**

నేరేడుచర్ల జూన్ 16( నిజం చెపుతాం న్యూస్): నేరేడుచర్ల మండలం పరిధిలోని సోమవారం భూభారతి రెవెన్యూ సదస్సులు కల్లూరు గ్రామ రైతు వేదికలో జరిగాయి భూ భారతి రైతు రెవెన్యూ సదస్సులో తాసిల్దార్ మాట్లాడుతూ రైతుల సమస్యలు భూభారతి తోనే పరిష్కారం అవుతాయని రైతులందరూ భూ సమస్యలు ఉన్నవారు తమ దరఖాస్తులను అందించే భూ సమస్య వివరణ చెప్పి భూభారతి రెవెన్యూ సదస్సులో సమస్యనుతీర్చుకోగలరని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ మౌనిక,ఆర్. ఐ. నరసయ్య భూ భారతి కంప్యూటర్ ఆపరేటర్ గణేష్, , రెవిన్యూ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.



# నేరేడుచర్ల మండలం చిల్లేపల్లి వద్ద రాస్తారోకో చేస్తున్న ప్రజా సంఘాల నాయకులు

**- టోల్ గేట్ వద్ద స్థానికులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలి.**
**- టోల్ యాజమాన్యం సానుకూలంగా స్పందించాలని డిమాండ్.**

నేరేడుచర్ల, జూన్ 16 /నిజం చెపుతాం న్యూస్: ఖమ్మం- జడ్చర్ల ప్రధాన రహదారిపైన ఉన్న ఆలగడప టోల్ గేట్ నుంచి 20 కిలోమీటర్ల పరిధిలోని అన్నీ వాహనాలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ సోమవారం మండలంలోని చిల్లేపల్లి వద్ద మిర్యాలగూడ- కోదాడ రహదారిపై రాజకీయ పార్టీ సంఘాల ఆధ్వర్యంలో మండలంలోని చిల్లేపల్లి వద్ద రాస్తారోకో నిర్వహించారు. ఈసందర్భంగా పలువుర మాట్లాడుతూ నేరేడుచర్ల మున్సిపాలిటీ, మండల ప్రజలు ప్రతినిత్యం వైద్య చికిత్స, ఇతర పనుల కోసం నిత్యం మిర్యాలగూడకు వెళ్లాల్సి వస్తుందని, ఆలగడప టోల్ గేట్ ఐదు కిలోమీటర్ల దూరం కూడా లేనందున టోల్ యాజమాన్యం సానుకూల ధోరణితో ఆలోచించి ప్రయాణికులకు అనుకూలమైన విన్నయాం తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీంతో మిర్యాలగూడ- కోదాడ రహదారిపైన భారీగా వాహనాలు నిలిచి



ట్రాఫిక్ స్తంభించడంతో నేరేడుచర్ల ఎస్ఐ రవిందర్ తన సిబ్బందితో చేరుకొని బలవంతంగా నాయకులను లేపి చెదరగొట్టారు. ఈ రాస్తారోకోలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు దూళిపాళ దనుంజయనాయుడు, టీఆర్ఎస్ నియోజకవర్గ నాయకుడు రాపోలు నవీన్ కుమార్, నాయకులు చిలకరాజు శ్రీను, ఏ. లక్ష్మీ, జిలకర రామస్వామి, కొమరాజు వెంకట్, అరుణ్ కుమార్, వడ్లమూడి ఉపేందర్, యడవల్లి నర్సిరెడ్డి, పోరెడ్డి బుచ్చిరెడ్డి, భరత్, వివేక్, చందమళ్ళ నవీన్ కుమార్, హుస్సేన్, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

# ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో రచ్చబండ...

నిజామాబాద్ జిల్లా కోటగిరి జూన్ 16 (నిజం చెబుతాం ) : పోతంగల్ మండలం హెగ్డోలి గ్రామంలో ఓబీసీ మోర్చ కన్వీనర్ నాగం సాయిలు ఆధ్వర్యంలో రైతులతో రచ్చబండ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నాగం సాయిలు మాట్లాడుతూ... మన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 11 సంవత్సరాల్లో రైతుల కోసం ఎన్నో కార్యక్రమాలు ప్రవేశపెట్టడం జరిగిందని కిసాన్ సమ్మన్ నిధి యోజన ద్వారా 6000 రూపాయలు సంవత్సరానికి పెట్టుబడికి ఇవ్వడంతో పాటు ఎరువుల పైన సబ్సిడీ ఇచ్చి రైతులు పండించిన పంటలకు మంచి గిట్టుబాటు ధర కల్పించడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పోతంగల్



మండల అధ్యక్షులు కల్లూరి హనుమాండ్లు(భజరంగ్),సీనియర్ నాయకులు వెంకటేశ్వర్లు, శంకర్

# బంజపల్లి గ్రామ పంచాయతీ భవన నిర్మాణం పూర్తి చేయాలని ప్రజావాణిలో తాసిల్దార్ గారికి వినతి పత్రం

కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలం (నిజం న్యూస్ )జూన్ 16 నిజాంసాగర్ మండలంలోని బంజపల్లి గ్రామ పంచాయతీ భవన నిర్మాణం పూర్తి చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు. ఈ మేరకు సోమవారం తహశీల్దార్ భిక్షపతికి ప్రజావాణిలో వినతిపత్రం అందజేశారు మరియు కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు హనీస్ పటేల్ అనంతరం మాట్లాడుతూ గత ప్రభుత్వం లో ప్రారంభించిన మూడు సంవత్సరం లు అవుతున్న గ్రామపంచాయతీ కార్యాలయం ఇప్పటివరకు పూర్తి కాలేదని మధ్యలోనే పనులు నిలిపివేశారని గ్రామానికి పంచాయతీ భవనం లేకపోవడంతో పాలనపరంగా చాలా ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాము రాథోడ్ గాండ్ల రమేష్



జమీల్ రాములు ప్రశాంత్ మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# పిల్లల విద్యకు మొదటి అడుగు.. అంగన్వాడి

**- తుంగతుర్తి సిడిపిఓ శ్రీజ**

తుంగతుర్తి జూన్ 16 నిజం చెపుతాంపిల్లల విద్యకు మొదటి మెట్టు అంగన్వాడి అని సిడిపిఓ శ్రీజ అన్నారు సోమవారం మండల పరిధిలోని అన్నారం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో అమ్మ ఒడి అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించి మాట్లాడుతూ మూడు సంవత్సరాలు నిండిన ప్రతి ప్రతి ఒక్కరిని అంగన్వాడీ కేంద్రంలో చేర్పించాలని అన్నారు అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలకు పౌష్టికాహారం అందుతుందని అన్నారు ఆడుతూ పాడుతూ చదువు నేర్చుకుంటారని అన్నారు ప్రతి తల్లిదండ్రులు మూడు సంవత్సరాలు నిండిన తమ పిల్లల్ని అంగన్వాడీ కేంద్రాలలో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్లు ఖైరున్నిషా ,అనురాధ ,పంచాయతీ కార్యదర్శి



దుండిరమేష్,అంగన్వాడిటీచర్లుకలమ్మ,మంగమ్మ ,మాధవి ,ఉమా ,భాగ్యలక్ష్మి విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శప్రాయంగానిలిచిన ఉపాధ్యాయుడు

హుజూర్ నగర్ జూన్ 16 నిజం చెపుతాం న్యూస్ప్రభుత్వ ఉన్నత పాఠశాల హుజూర్నగర్ నందు గవర్నమెంట్ స్కూల్ టీచర్ రవీంద్ర నాయక్ కుమారుడు ఆరవ తరగతిలో చేర్పించడం జరిగింది అనేకులకు ఆదర్శప్రాయంగా నిలిచారు ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య ఉచిత సౌకర్యాలు లభిస్తున్నాయని వారు అభినందించారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనివాస్ టీచర్ ప్రసాదుకెవి టీచర్స్ తదితరులు పాల్గొన్నారు




# నూతన ఎస్సైని కలిసి శుభాకాంక్షలు తెలిపిన గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి నాయకులు

జన్నారం , జూన్ 16 , (నిజం చెపుతాం న్యూస్): తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి ఆధ్వర్యంలో నూతనంగా వచ్చిన మంచిర్యాల జిల్లా, జన్నారం పట్టణ ఎస్సై గొల్లపల్లి అనూష ను రాష్ట్ర, మండల నాయకులతో మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించడం జరిగిందని వ్యవస్థాపక అధ్యక్షులు కల్లెడ భూమయ్య తెలిపారు. ఈ సందర్భంగా కల్లెడ భూమయ్య మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో శాంతి భద్రతలు, మహిళా భద్రత, సామాజిక న్యాయం పరిరక్షణకు ఎస్సై మరిన్ని సేవలు అందించాలని



పేర్కొన్నారు.పోలీసు శాఖ ప్రజలకు అత్యవసర పరిస్థితుల్లో అండగా నిలుస్తూ, న్యాయం అందించడంలో కీలక పాత్ర పోషిస్తోందని, ఆ దిశగా ఎస్సై అనూష చక్కటి బాధ్యతతో ముందంజలో ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సేపూర్ గోపాల్, అమరగొండ తిరుపతి, మహమ్మద్ హసన్, మండల అధ్యక్షులు మగ్గిడి తిరుపతి, జనరల్ సెక్రటరీ దుమ్మల ఎల్లయ్య (రెడ్డి ) మరియు మండల నాయకులు దుర్గం లచ్చన్న , ఎండి ఖాదర్ భాయ్ , కల్లెడ నరేష్ , మేడిశెట్టి రవి , మర్పల్లి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# మన దేశంలో ఉన్న అన్ని రాష్ట్రాల్లో రాజ్యంగాన్ని పాఠ్య పుస్తకాల్లో చేర్చాలి

**- ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కొండుకూరి ప్రభుదాస్**



జన్నారం , జూన్ 16 , (నిజం చెపుతాం న్యూస్): మన దేశంలో ఉన్న అన్ని రాష్ట్రాల్లో రాజ్యాంగాన్ని పాఠ్య పుస్తకాల్లో చేర్చాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కొండుకూరి ప్రభుదాస్ మాదిగ డిమాండ్ చేశారు.రాజ్యాంగ విలువలను పిల్లల మనసుల్లో పెంపొందించే ప్రయత్నంలో భాగంగా 1 నుంచి 10వ తరగతి పాఠ్యపుస్తకాల్లో పీఠికను చేర్చాలని వారు అన్నారు.ఇట్టి కార్యక్రమంలో మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తును సమగ్రంగా పరిశీలించి, వేగంగా పరిక్షించాలి

**జ- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జూన్ 16 (నిజం చెపుతాం)సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వయంగా స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి దరఖాస్తును పూర్తిగా పరిశీలించి, క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. ఇప్పటివరకు శాఖల వారీగా పెండింగ్ లో ఉన్న దరఖాస్తుల స్థితిపై శాఖల వారీగా సమీక్షించారు. అలాగే వానకాలం నేపథ్యంలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో శానిటేషన్ చర్యల అమలులో ఎటువంటి నిర్లక్ష్యం జరగకూడదన్నారు. రైతులకు విత్తనాలు, ఎరువుల సరఫరాలో ఆటంకాలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల సంక్షేమం దృష్టిలో పెట్టుకుని అన్ని శాఖలూ



సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీవో రత్న కళ్యాణి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా అభివృద్ధిలో అందరి భాగస్వామ్యం అవసరం

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జూన్ 16 (నిజం చెప్పుతాం)ర్మల్ జిల్లా కలెక్టరుగా అభిలాష అభినవ్ ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా సోమవారం కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అధికారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్ కు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అధికారుల సమక్షంలో కలెక్టర్ కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములవ్వాలన్నారు. ప్రజలకు ప్రభావవంతమైన సేవలందించడమే మన లక్ష్యంగా ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# యోగ దినోత్సవ పోస్టర్ల ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జూన్ 16 (నిజం చెపుతాం)కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగ దినోత్సవం పోస్టర్లను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ నెల 21న నిర్మల్ పట్టణంలోని దివ్య గార్డెన్‌లో నిర్వహించే యోగ దినోత్సవ కార్యక్రమంలో ప్రజలందరూ పెద్దఎత్తున పాల్గొనాలని కోరారు. యోగ సాధన శారీరక, మానసిక ఆరోగ్యానికి ఎంతో ఉపయోగకరమని, ప్రతి ఒక్కరూ రోజువారీ జీవనశైలిలో యోగాన్ని భాగంగా చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్న కళ్యాణి, జిల్లా అధికారులు, ఆయుష్, వైద్య ఆరోగ్య విభాగాల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సీ ఎస్టీ బెస్ట్ ఎవైలబుల్ స్కూళ్ల బకాయిలు రూ.154 కోట్లను తక్షణం విడుదల చేయాలి

**- తెలంగాణ గిరిజన సంఘం రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ఈశ్వర్ నాయక్ డిమాండ్.**



షాద్ నగర్ జూన్ 16 (నిజం చెపుతాం)బీ దళిత,గిరిజన పేద పిల్లలు ప్రైవేటు స్కూళ్లలో ఉచితంగా చదివేందుకు గత 35 ఏళ్ల క్రితం ప్రవేశపెట్టిన బెస్ట్ ఎవైలబుల్ పథకం నిరాటంకంగా కొనసాగుతూ వస్తుందన్నారు. వివిధ జిల్లాల్లో రాష్ట్ర ప్రభుత్వం నుండి అనుమతి పొందిన ప్రైవేట్ స్కూళ్లలో ఎస్సీ ఎస్టీ విద్యార్థులు ప్రభుత్వం చెల్లించే ఫీజులతో ఉచితంగా విద్యనభ్యసిస్తున్నారని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఈ పథకానికి గతంలో ఎన్నడూ లేని విధంగా ఆటంకాలు కల్పిస్తోందని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం గత రెండేళ్లుగా చెల్లించాల్సిన ఫీజు బకాయిలను చెల్లించకపోవడంతో ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఈ నెల 20 వరకు పాఠశాలలు తెరిచే పరిస్థితి లేదని ప్రకటించాయన్నారు. ప్రైవేటు స్కూళ్ల యాజమాన్యాలతో రాష్ట్ర ప్రభుత్వం తక్షణం చర్చలు జరిపి బకాయి పడ్డ 154 కోట్లను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరునెలల్లోపే బడా కాంట్రాక్టర్లు,రాజకీయ నాయకులకు చెల్లించాల్సిన వేలకోట్ల రూపాయల బిల్లులను ఆగమేఘాల మీద చెల్లించిందన్నారు.కానీ పేద దళిత గిరిజన విద్యార్థులు చదువుతున్న ప్రైవేట్ స్కూళ్లకు చెల్లించాల్సిన ఫీజులను చెల్లించకపోవడం దళితులు గిరిజనుల పట్ల తీవ్ర వివక్ష పాటించడమేనన్నారు. బెస్ట్ అవైలబుల్ క్రమంగా నిర్వీర్యం చేసి పూర్తిగా రద్దు చేయాలని కుట్రలు చేస్తోందనే అనుమానాలు కలుగుతున్నాయన్నారు. ప్రభుత్వం రెండేళ్లుగా ఫీజులు చెల్లించకపోవడంతో స్కూళ్ల యాజమాన్యాలు ఆర్థిక భారం పడుతోందని విద్యార్థులను స్కూళ్లల్లోకి విద్యార్థులను రానీయకుండా కొత్త అడ్మిషన్లు సైతం నిరాకరిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పథకం గత అనేక సంవత్సరాలుగా అమల్లో ఉండడం వలన వేలాదిమంది దళిత గిరిజన విద్యార్థులు ఉన్నత చదువులు చదివి ప్రవేట్ కార్పోరేట్ సంస్థల్లో ఉద్యోగాలు పొందే స్థాయికి వెళ్లారని అన్నారు. రెండేళ్లుగా బకాయిలు చెల్లించకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా 180 ప్రైవేటు స్కూళ్లలో ఎస్సీ, ఎస్టీ విద్యా ర్థులు 26 వేల మంది చదువుతున్న విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఏడాదికి డే స్కాలర్ కు రూ.28 వేలు, రెసిడెన్షియల్ కు రూ.42 వేలు చొప్పున ప్రభుత్వం చెల్లిస్తోందని తెలిపారు. తక్కువ ఫీజులోనే చదువు, భోజనం, దుస్తులు, పుస్తకాలు, వసతి కల్పి స్తున్నారన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఆలస్యం చేయకుండా తక్షణం ప్రైవేటు స్కూళ్లకు చెల్లించాల్సిన రూ.154 కోట్లను చెల్లించాలని లేకపోతే దళిత గిరిజన సంఘాలు, విద్యార్థిసంఘాలను కలుపుకొని రాష్ట్రవ్యాప్త ఉద్యమానికి పూనుకుంటామని హెచ్చరించారు

# బాసర ఘాట్ ఘటనా స్థలాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ.జి.జానకి షర్మిల

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జూన్ 16 (నిజం చెపుతాం)బాసర ఘాట్ ఘటనా స్థలాన్ని పరిశీలించి నిన్న జరిగిన బాసర గోదావరి దుర్ఘటన నేపథ్యంలో తగిన భద్రత చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ.జి.జానకి షర్మిల ఆదేశించారుఆదివారం బాసర గోదావరి లో జరిగిన దుర్ఘటన ప్రదేశాన్ని జిల్లా ఎస్పీ పరిశీలించిన తరువాత దుర్ఘటన నేపథ్యంలో తగిన భద్రత చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ తో చర్చించామని భక్తుల రతిని దృష్టిలో పెట్టుకొని పుష్కర స్నానాల వద్ద భక్తులకు ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తామని వెల్లడించారు.ఇలాంటి సంఘటనలు మరో మారు జరగకుండా చూస్తామని తెలిపినారు. పుష్కర ఘాట్ల వద్ద ప్రత్యేక హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చూపించారు. విధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని పోలీస్ సిబ్బందిని ఆదేశించిటం జరిగింది. గోదావరి నదిలో పడవలు నడిపే వారిని పిలిపించి తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ఎస్పీ స్వయంగా చెప్పటం



జరిగింది.ఈ కార్యక్రమం లో ఎస్పీ తో పాటు అవినాష్ కుమార్ ఐపిఎస్, ముధోల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మల్లేష్, బాసర ఎస్ఐ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# గోదావరి నది ఘట్ల వద్ద నిరంతరం నిఘా ఉంచండి గజ ఈత గాళ్ళు ఎల్లప్పుడు ఉండాలి

**- ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జూన్ 16 (నిజం చెపుతాం) బాసర గోదావరి నదిలో నిన్న జరిగిన సంఘటన దురదృష్టకరమని, ఐదుగురు యువకులు చనిపోయిన ఘటన తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ అన్నారు. సోమవారం ఆయన బాసర గోదావరి నది వద్ద నిన్న జరిగిన స్థలాన్ని పరిశీలించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. గట్ల వద్ద 24 గంటలు గజ ఈతగాళ్ళు ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పడవ నిర్వాహకుల వద్ద లైఫ్ టైం జాకెట్ కిట్లు ఉంటేనే అనుమతి ఇవ్వాలన్నారు. జాకెట్ కిట్లు ఉంటే యువకులు ప్రాణాలతో బతికే



వారన్నారు. ఇకనైనా ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా నిరంతరం నిఘా ఉంచాలన్నారు.

# శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర స్వామి వారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్న రాష్ట్ర యువజన నాయకులు రాగం అనిరుధ్ యాదవ్

శేరిలింగంపల్లి, జూన్ 16 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దర్శనార్థమై నూతన దంపతులైన వారి కుమార్తె జాగృతి సాయి అల్లుడు రాగం అనిరుధ్ యాదవ్ తో కలిసి కుటుంబ సమేతంగా తిరుమల తిరుపతి దేవస్థానంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని స్వామి వారి కృపాకటాక్షాలకు పాత్రులైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఎల్లవేళలా స్వామివారి ఆశీస్సులు కలిగి ఉండేలా స్వామివారిని వేడుకున్నట్లుగా తెలియజేశారు.



# కేశంపేట మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ విగ్రహా ప్రతిష్టాకు భూమి పూజ కార్యక్రమం






కేశంపేట జూన్ 16(నిజం చెబుతాం)కేశంపేట్ మండల కేంద్రంలో వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహ ప్రతిష్ఠకు భూమి పూజ నిర్వహించిన కేశంపేట్ మాజీ జెడ్పీటీసీ విశాల శ్రావణ్ రెడ్డి గారు కార్యక్రమంలో కేశంపేట్ మండల కాంగ్రెస్ నాయకులు మండల అధ్యక్షులు గూడ వీరేశం,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జగదీశ్వర్, కేశంపేట మాజీ సర్పంచ్ శ్రీధర్ రెడ్డి, వ్యవసాయ కమిటీ డైరెక్టర్ భాస్కర్ గౌడ్,యలగమోని గిరి యాదవ్,సురేష్ రెడ్డి,శ్రీధర్, పవన్ రెడ్డి,కరుణాకర్ రెడ్డి, విట్యాల పెంటయ్య , చించోడు అనంతం, రామకృష్ణ , కేశంపేట శ్రీను, సంతపూర్ రాజు, అల్వాల యాదయ్య, బొదునం పల్లి బాలరాజ్, బొదునం పల్లి నర్సింలు , నిడద వెల్లి జంగయ్య, కేశంపేట్ శంకర్, వేములనర్వ శ్రీను, వేముల నర్వ నర్సిములు, తదితరులు పాల్గొన్నారు.

# రైతు నేస్తం కాన్ఫరెన్స్ లో పాల్గొన్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

మాడ్గుల జూన్ 16(నిజం చెపుతాం):రైతు కుటుంబంలో పెరిగి రాజకీయ నేపథ్యం లేకున్నా ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగిన మన ప్రాంత వాసి ఎనుముల రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని రైతన్నల కోసం ఆర్థిక పరిస్థితి బాగోలేకున్న అహర్నిశలు శ్రమిస్తూ ఇచ్చిన మాట మేరకు రుణమాఫీ చేసి రైతు భరోసాను ఎకరాల వారిగా అందిస్తున్న నేపథ్యంలో బిఆర్ఎస్ పార్టీ నాయకుల జూట మాటలను నమ్మవద్దని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. సోమవారం రాష్ట్రవ్యాప్తంగా రైతు నేస్తం కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రైతు వేదికల వద్ద ఆన్లైన్లో ప్రారంభించే కార్యక్రమానికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని కార్యక్రమం వివరాలను రైతన్నల సమక్షంలో వీక్షించారు.ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా ప్రజా పరిషత్ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీ సింగ్,సీఈఓ కృష్ణారెడ్డి,మండల ప్రత్యేక అధికారి నర్సిరెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కిషన్ రెడ్డి,మాడ్గుల విజయ డైరీ చైర్మన్ బొజ్జ సాయి రెడ్డి, ఫ్యాక్స్ డైరెక్టర్ కొప్పుల జగన్ గౌడ్,ఏఎంసి డైరెక్టర్ లు ఉడుతల యాదయ్య గౌడ్, జెల్ల రమేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నపాక జంగయ్య, సూదిని కొండల్ రెడ్డి, కొత్త పాండు గౌడ్,



ముదివేంటి దేవయ్య గౌడ్, మిద్దె రాములు జెల్ల రమేష్ గౌడ్ రేవంత్ మిత్రమండలి అధ్యక్షులు జింకల భాస్కర్ లతోపాటు అధిక సంఖ్యలో రైతన్నలు వివిధ శాఖలకు చెందిన అధికారులతో పాటు వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారుహూూ

# నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి కి దత్తత తీసుకున్న లంగర్ హౌస్ చెరువులో భారీగా పెరిగిన గుర్రపు డెక్క

**- చెరువును దత్తత తీసుకున్న నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి కబ్జా కోరల నుంచి కాపాడాలి...**




(గండిపేట్ జూన్ 16 నిజం చెపుతాం): లంగర్ హౌస్ చెరువు కబ్జా కోరల నుంచి కాపాడాలని, గుర్రపు డెక్క పెరిగిపోవడం తోపాటు వ్యర్థాలను తొలగించి, ప్రజలకు దోమల భారీ నుంచి విముక్తి కలిగించాలని లంగర్ హౌస్ బిజెపి నాయకులు వినతి పత్రాన్ని సమర్పించారు. లంగర్ హౌస్ చెరువును రక్షించడానికి గతంలో దత్తత తీసుకున్న లంగర్ హౌస్ చెరువు లో గుర్రపు టెక్క పెరిగి పరిస్థితి చాలా తీవ్రంగా ఉన్నదనీ చీకటి పడిందంటే ప్రజలు దోమల బాధతో నాన్న అవస్థలు పడుతున్నారు. అంతేకాకుండా విషవ్యాధులు బారిన ప్రజలు పడుతున్నారని, దీనిపై యుద్ధ ప్రాతిపదిక చర్యలు తీసుకోవాలని బిజెపి హైదరాబాద్ పార్లమెంటు కన్వీనర్ అల్వాల ఇంద్రసేనారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు మజ్జి పూర్ణచందర్రావు ను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. గతంలో లంగర్ హౌస్ చెరువు 38 ఎకరాలు విస్తీర్ణంలో ఉండేదనీ, ఇప్పుడు ఆ చెరువు 24 ఎకరాలకు గా గుర్తించబడింది. కొందరు కబ్జా చేసి ఎఫ్ టి ఎల్ లో కూడా నిర్మాణాలు చేసి చెరువును ఆక్రమణకు గురి చేశారని ఆరోపించారు. అంతేకాకుండా చెరువు నుంచి నీరు బయటకు పోవడానికి గతంలో ఉన్న తూములను కూడా ధ్వంసం చేశారు. చెరువు ఫెన్సింగ్ ను విరగొట్టి అక్రమంగా రోడ్డు నిర్మాణం చేసి చెరువు యొక్క స్వభావాన్ని పూర్తిగా మార్చి వేశారు. ఈ ఎఫ్ టి ఎల్లో అక్రమాలకు పాల్పడిన వారి కోసం చెరువును కుదించి ప్రహరీ గోడ నిర్మాణం అంతేకాకుండా గతంలో ఉన్న చెరువు పరిధి ఫెన్సింగ్ ను కూడా అక్రమార్కులకు అనుకూలంగా ఉండేటట్లు రాకపోకలు సాగిస్తున్నారు. స్థానికులంతా చెత్త వేసి ఈ చెరువును పూర్తిగా కలుషితం చేస్తున్నారు. ఏదైతే అక్రమంగా నిర్మించిన రోడ్డు, అక్రమ నిర్మాణాలు ఉన్నా, వాటిని తొలగించి చెరువులను పూర్వం వలె చెరువు పకడ్బందీ ప్రహరీ గోడ నిర్మాణం చేసి పరిరక్షిస్తారని అదేవిధంగా చెరువును కలుషితం చేస్తున్న వారిపై చర్యలు తీసుకుంటారని, చెరువును పూర్తిగా ఆధునికరించాలని వారు కోరారు. దొమ్మటి శ్రీకాంత్, నాగేంద్ర ప్రకాష్ రెడ్డి, ఆమంచి శ్రీకాంత్, శ్రవణ్ తోపాటు తదితరులు వినతి పత్రం అందించిన వారిలో ఉన్నారు.

# పాలేరు నియోజకవర్గం స్వేరో అధ్యక్షులుగా కొండ్రు రామచంద్రు ఏకగ్రీవ ఎన్నిక



పాలేరు, జూన్ 16 ( నిజం చెపుతాం న్యూస్ )జ్ఞాన యోధులు డాక్టర్ ఆర్ఎస్. ప్రవీణ్ కుమార్ ఐ.పి.ఎస్. ఐ జి. తలపెట్టిన లక్ష సాధనలో కార్యక్రమం సందర్భంగా రాష్ట్ర చీఫ్ కన్వీనర్ బల్గురి దుర్గయ్య, ఖమ్మం జిల్లా కమిటీ అధ్యక్షులు ఎర్రుపల ప్రసాద్, ఈదయ్య, రమణ, ఐలపోంగు వెంకన్న ఆధ్వర్యంలో పాలేరు నియోజకవర్గం స్వేరో కమిటీ ఎన్నుకోవడం జరిగింది. ఈ కమిటీలో పాలేరు నియోజకవర్గం అధ్యక్షులు గా కోంద్రు రామచంద్రును ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకోబడిన పాలేరు నియోజకవర్గం స్వేరో అధ్యక్షులు కోంద్రు రామచంద్రు మాట్లాడుతూ, నాపై నమ్మకం ఉంచి ఈ పెద్ద బాధితులు నాకు అప్పచెప్పునందుకు నేను సంతోషంగా స్వీకరిస్తూ, నా సామాజిక వర్గానికి నా తుది రక్తపు బొట్టు వరకు నా శాయశక్తుల కృషి చేస్తానని నా అన్నదమ్ములకు నిత్యం అందుబాటులో ఉండి వారికి కావలసిన అవసరాలు దృష్టిలో పెట్టుకుని వారికి ఏ అవసరం వచ్చినా, ఏ ఇబ్బంది వచ్చిన, ఏ సమస్య వచ్చిన, క్షణంలోని స్పందించి వారికి సేవ చేయుటకు నేను సిద్ధంగా ఉన్నానని మాట ఇస్తున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కోంద్రు రామచంద్రు, ఉపాధ్యక్షులు జె. ఉమ, జనరల్ సెక్రటరీ ఎన్. నాగేందర్, కోశాధికారి సల్మానరాజు, అధికార ప్రతినిధి మాగి వెంకన్న, జాయింట్ సెక్రటరీ. పి. నరసింహ, ఆర్గనైజేషన్ సెక్రటరీ జి. నర్సయ్య, ఈసిమెంబెర్స్ బాలరాజు, సుధాకర్, కాంతారావు, రామాంజనేయులుని ఎన్నుకోవడం జరిగింది.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తా

**- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**



పాలేరు, జూన్ 16 ( నిజం చెపుతాం న్యూస్ ) నేలకొండపల్లి మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనల కార్యక్రమంలో భాగంగా గువ్వలగూడెం గ్రామములో అంతర్గత సీసీ రోడ్లకు, మరియు కోరుట్లగూడెం, మోటాపురం గ్రామాలలో బీటీ రోడ్లకు శంకుస్థాపన చేశారు. అదేవిధంగా వివిధ పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన నాయకులకు, కార్యకర్తలకు, కాంగ్రెస్ కండువా కప్పి ఆహ్వానించారు. మరియు పలుచోట్ల ఇందిరమ్మలకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, మన తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం వచ్చిన ఏడాదిన్నర కాలంలో ఇచ్చిన వాగ్దానం ప్రకారం "మాట తప్పని" "మడిమతిప్పని" నినాదంతో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని, అమలు చేశామని, మన రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా మిగతా అభివృద్ధి కార్యక్రమాలు నూటికి నూరు శాతం తప్పనిసరిగా అమలు చేస్తామని అన్నారు. మొదటి విడతలో ఇందిరమ్మ ఇండ్లు రాలేదని ఎవరు బాధపడవద్దు అని, రానివారికి విడతల వారీగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చే బాధ్యత నాది అని అన్నారు. మన రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి ఏదో ఒక సంక్షేమ పథకాన్ని ఇస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి శ్రీనివాసరెడ్డి తో పాటు అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, రాష్ట్ర గిడ్డంగుల చైర్మన్ రాయల నాగేశ్వరరావు, నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ వెన్నుపూసల సీతారాములు, మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ శాఖమూరి రమేష్, నేలకొండపల్లి మాజీ సర్పంచ్ మామిడి వెంకన్న, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, మరియు జిల్లా, మండలం, నియోజకవర్గం, గ్రామస్థాయి పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి. షి టీమ్ పోలీసులు...




నారాయణపేట జిల్లా ప్రతినిధి జూన్ 16 ( నిజం చెపుతాం) మహిళలు, విద్యార్థులు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని షీ టీం పోలీసులు తెలిపారు. జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు మండలంలోని కొల్లంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం విద్యార్థులకు షీ టీం పోలీసులు పలు సామాజిక అంశాలపై అవగాహన కల్పించారు.అపరిచిత వ్యక్తుల పట్ల విద్యార్థులు, మహిళలు అప్రమత్తంగా ఉండాలని షీ టీం పోలీసులు కవిత తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అపరిచిత వ్యక్తుల పట్ల ఎలాంటి ఇబ్బందులు ఏర్పడిన టి సేఫ్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయాలన్నారు. ప్రతిరోజు స్కూలు, కళాశాలకు వచ్చే విద్యార్థులు, మహిళలు టీ సేఫ్ యాప్ ను డౌన్లోడ్ చేసుకుని ప్రయాణం చేసే సమయంలో తప్పక ఉపయోగించుకోవాలని తెలిపారు. మహిళలు, బాలికలు ఎక్కువగా తెలిసిన వారితోనే వేధింపులకు గురవుతున్నారని అలాంటి వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని, ధైర్యంగా ఉండి షి టీమ్ పోలీసుల సెల్ నెంబర్ 8712670398 కి లేదా డయల్ 100 కి సమాచారం ఇవ్వాలన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచి ఆకతాయిల ఆట కట్టించి సమస్యను పరిష్కరించడం జరుగుతుందని సూచించారు. విద్యార్థులు సెల్ఫోన్ వినియోగానికి దూరంగా ఉండాలని సెల్ ఫోన్ ఉపయోగించడం వల్ల సమయం వృధా తప్ప ఎలాంటి ప్రయోజనం ఉండదని సూచించారు. విద్యార్థులు చదువుపై దృష్టి సాధించాలని, విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సైబర్ నేరగాళ్లు అనేక రకాలుగా మోసాలు చేస్తున్నారని అలాంటి మోసాలకు గురికాకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారుఈ కార్యక్రమంలో షీ టీం పోలీసులు జ్యోతి, బాలరాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి





పాలేరు, జూన్ 16 ( నిజం చెపుతాం న్యూస్ )నేలకొండపల్లి మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనల కార్యక్రమంలో భాగంగా మోటాపురం గ్రామములో 4.40 కోట్ల బడ్జెట్ తో బీటీ రోడ్లకు , శంకుస్థాపనలు చేశారు. అదేవిధంగా వివిధ పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన నాయకులకు, కార్యకర్తలకు, కాంగ్రెస్ కండువా కప్పి ఆహ్వానించారు. మరియు పలుచోట్ల ఇందిరమ్మలకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, మన తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం వచ్చిన ఏడాదిన్నర కాలంలో ఇచ్చిన వాగ్దానం ప్రకారం "మాట తప్పని" "మడిమతిప్పని" నినాదంతో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని, అమలు చేశామని, మన రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా మిగతా అభివృద్ధి కార్యక్రమాలు నూటికి నూరు శాతం తప్పనిసరిగా అమలు చేస్తామని అన్నారు. మొదటి విడతలో ఇందిరమ్మ ఇండ్లు రాలేదని ఎవరు బాధపడవద్దు అని, రానివారికి విడతల వారీగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చే బాధ్యత నాది అని అన్నారు. మన రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి ఏదో ఒక సంక్షేమ పథకాన్ని ఇస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి శ్రీనివాసరెడ్డి తో పాటు అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, రాష్ట్ర గిడ్డంగుల చైర్మన్ రాయల నాగేశ్వరరావు, నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ వెన్నుపూసల సీతారాములు, మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ శాఖమూరి రమేష్, మాజీ సర్పంచ్ మామిడి వెంకన్న, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, రావెళ్ల కృష్ణారావు, బెల్లం వాసు, చంటి, లక్ష్మణ్, బెల్లం కృష్ణమూర్తి, చావా కృష్ణమూర్తి, భాగం హనుమంతరావు, చావా కోటయ్య, మరియు జిల్లా, మండలం, నియోజకవర్గం, గ్రామస్థాయి పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# రైతు నేస్తం వ్యవసాయ యాడ్లు ప్రారంభోత్సవం



హుజూర్నగర్ మండలం జూన్ 16 నిజం చెపుతాంన్యూస్ హుజూర్నగర్ మండలం బూరుగడ్డ గ్రామంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు వేదికల వీడియో కాన్ఫిడెన్స్ రైతు నేస్తం కార్యక్రమం అట్టహాసంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించిన ఈ కార్యక్రమంలో రైతులు నేరుగా వ్యవసాయ సూచనలు మరియు రైతులకు వానాకాలం రైతుబంధు మరియు యాసింగి వడ్లు కొనుగోలు పై బోనస్ ఇచ్చే కార్యక్రమం గురించితెలియజేసినారు రైతులతో ముఖాముఖి కార్యక్రమం ఇప్పటినుండి రైతు సలహాలు తీసుకునే వ్యవసాయంలో శాస్త్రీయ పద్ధతి ద్వారా అధిక దిగుబడి వచ్చే విధంగా పంటల గురించి తెలుసుకోవాలని వారికి అధికారి సూచనలు చేయాలని కోరినారు ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాస తాసిల్దార్ నాగార్జున్ రెడ్డి వ్యవసాయ అధికారులు మరియుఆర్ ఐ షరీఫ్బీ జూనియర్ అసిస్టెంట్ శ్రీను విజయ్ కుమార్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాధిక మాజీ ఎంపీపీగూడుపు శ్రీనివాస్ మాజీ సర్పంచ్ సలీమామరియు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమం విజయవంతం చేసినారు

# మీ ఇంటి పెద్దకొడుకుగా చెప్తున్నా..

**- అర్హులైన ప్రతీ ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తా... నాదీ హామీ**



పాలేరు, జూన్ 16 ( నిజం చెపుతాం న్యూస్ )ఇచ్చిన హామీల్లో కొన్ని అమలు చేశాం. మిగిలినవి కూడా చేస్తాంతెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి.నేలకొండపల్లి మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపననేలకొండపల్లి అర్హులైన ప్రతీ ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇప్పించే బాధ్యత. మీ ఇంటి పెద్దకొడుకుగా నాదీ హామీ అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. నేలకొండపల్లి మండల పర్యటనలో భాగంగా గువ్వలగూడెంలో అంతర్గత సీసీ రోడ్లకు, కోరట్లగూడెం, ముటాపురం గ్రామాల్లో బీటీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అదేవిధంగా వివిధ పార్టీలకు చెందిన పలువురికి కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. పలుచోట్ల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర కాలంలో ఇచ్చిన హామీలు అనేకం అమలు చేసిందని రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేకపోయినా మిగిలిన హామీలను కూడా అమలు చేసి తీరుతామని అన్నారు.

# బోనకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ప్రహరి గోడ నిర్మించాలి ఎస్ ఎఫ్ ఐ

**- కళాశాలలో విద్యార్థి సమస్యల పట్ల నిర్లక్షం వహిస్తే సహించేది లేదు**

**- ఆధ్వర్యంలో మండల తహసీల్దార్కి వినతి పత్రం అందజేయడం జరిగింది**

**- ఎస్ ఎఫ్ ఐ బోనకల్ మండల నాయకులు మర్రి. సాయికుమార్**



బోనకల్. జూన్ 16, నిజం చెపుతాం: భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ ఎఫ్ ఐ) మండల తహసీల్దార్ అధికారికి సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేయడం జరిగింది ,మండల పరిధిలో గల ప్రభుత్వ కళాశాల స్థలాన్ని పరిశుభ్రం చేసి ఆట స్థలని ఏర్పాటు చేయాలని టాయిలెట్స్ సమస్యలని పరిష్కరించాలి అని, సైన్స్ ల్యాబ్లో కావలసిన పరికరాలను ఏర్పాటుచేయాలి అని, కళాశాలలో కాళిగా ఉన్న %ాజు% పోస్టును భర్తీ చేయాలి అని, ఈ సమస్యలను పై అధికారుల దృష్టికి తీసుకు వెళ్ళాలి అని కోరారు , విద్యార్థి సమస్యల పై నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు అని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టాల్సి వస్తది అని వారు హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో రోహిత్,నరేష్,కార్తీక్,మానస,కోమలి,భాగ్య మరియు తదితరులు పాల్గొన్నారు....

# మైక్రో ప్లాస్టిక్ కణాలతో పురుషుల్లో సంతానలేమి

ప్రపంచవ్యాప్తంగా అనేక జంటలను వేధిస్తున్న సంతానలేమి సమస్యకు మరో కొత్త కారణం వెలుగులోకి వచ్చింది. ప్రతి ఆరుగురిలో ఒకరు ఈ సమస్యను ఎదుర్కొంటున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ చెబుతుండగా, తాజాగా పురుషుల వృషణాల్లో మైక్రోప్లాస్టిక్స్ చేరడం సంతానోత్పత్తిపై తీవ్ర ప్రభావం చూపుతోందని ఇటీవలి అధ్యయనం తేల్చింది.న్యూ మెక్సికో యూనివర్సిటీకి చెందిన పరిశోధకులు 23 మంది పురుషులు, 47 కుక్కల వృషణాల నుంచి కణజాలాలను సేకరించి విశ్లేషించారు. ఈ పరిశోధనలో అన్ని నమూనాల్లోనూ మైక్రోప్లాస్టిక్ కాలుష్యం ఉన్నట్లు గుర్తించారు. కుక్కల వృషణ కణజాలంతో పోలిస్తే, మానవ వృషణాల్లోనే దాదాపు మూడు రెట్లు ఎక్కువగా (ఒక గ్రాము కణజాలానికి సగటున 329.44 మైక్రో(గ్రాములు) మైక్రోప్లాస్టిక్స్ ఉన్నట్లు కనుగొన్నారు.

# లబ్ధిదారుల ఇందిరమ్మ ఇళ్ల శంఖుస్థాపనలు

పాలేరు, జూన్ 16 ( నిజం చెపుతాం న్యూస్ ) 16- 06-2025 సోమవారం పాలేరునియోజక వర్గం నేలకొండపల్లి మండలం నాచేపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు గార జకరయ్య(రామారావు), యాతాకుల సక్కుబాయి ఇళ్ల శంఖుస్థాపన కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ పార్టీ సీనియర్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు ముండ్రా నాగప్రసాద్, మాజీ ఎంపీటీసీ మక్తాల రామకృష్ణ, గార్లపాటి లక్ష్మి నారాయణ, నేలకొండపల్లి మండల యువజన కాంగ్రెస్ నాయకులు యాతాకుల శ్రీనాథ్, గార్లపాటి ప్రసాద్, జడ దేవ సహాయం, సి ఎస్ ఐ. చర్చి సంఘ కాపరి జూపూడి పాల్, మహిళలు, చిన్న పిల్లలు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజలు, పాల్గొన్నారు.





# రైతు వేదికలకు వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానం

**- కార్యక్రమాన్ని ప్రారంభించిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి**

బోనకల్, జూన్ 16.నిజం చెపుతాం: తెలంగాణ రాష్ట్రంలో 1031 రైతు వేదికలకు వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానం ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి ప్రారంభించడం జరిగింది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా 1031 రైతు వేదికల నుంచి ప్రత్యక్ష ప్రసారం చేయబడింది.బోనకల్ మండల పరిధిలో ముష్టికుంట్ల చిన్న బీరవల్లి క్లస్టర్ రైతు వేదికల నందు ఈ వీడియో కాన్ఫరెన్స్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రైతులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు.ఈ ముఖాముఖి కార్యక్రమంలో ముఖ్యమంత్రి కొంతమంది రైతుల నుంచి వ్యవసాయ పంటల సాగు వివరాలు, వరి పంట బోనస్ వివరాలు, రుణమాఫీ పథకాల లబ్ధి గురించి తెలుసుకున్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కేంద్రాల ద్వారా ముఖ్య శాస్త్రవేత్తల నుంచి రైతులకు పలు సూచనలు సలహాలు అందించుటకు ఉపయోగపడుతుందని, అదేవిధంగా వ్యవసాయంలో నూతన సాంకేతిక పద్ధతులను మెలుకువలు శాస్త్రవేత్తల ద్వారా అందించడానికి సులువుగా ఉంటుంది అని పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కేంద్రాల ద్వారా ప్రతి మంగళవారం వివిధ ముఖ్య శాస్త్రవేత్తల ద్వారా వివిధ పంటలపై క్షేత్రస్థాయిలో రైతులకు పలు సాంకేతిక సలహాలు అందించడానికి



ఒక ముఖ్యపాత్ర పోషిస్తుంది.బోనకల్ మండల పరిధిలో ఈ వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆత్మ కమిటీ చైర్మన్ (మధిర) కర్నాటి రామకోటేశ్వరావు సహాయ వ్యవసాయ సంచాలకులు (మధిర) స్వర్ణ విజయ్ చంద్ర మండల వ్యవసాయ అధికారి(బోనకల్) పసునూరి వినయ్ కుమార్, తహసీల్దార్ యమ్. రమాదేవి , ఎంపీడీవో ఆర్. రమాదేవి వ్యవసాయ విస్తరణ అధికారులు బంధం రజిత, పండగ అనూష, మరీదు త్రివేణి, నాగినేని నాగసాయి, గోగుల హరికృష్ణ, షేక్ హుస్సేన్ సాహెబ్, ఆత్మ కమిటీ డైరెక్టర్ నల్లమోతు సత్యనారాయణ, డీసీసీబీ డైరెక్టర్ ప్రసాద్ సహకార సంఘం చైర్మన్(బ్రాహ్మణపల్లి) ఏనుగు నాగేశ్వరరావు, గాలి దుర్గారావు బీపీ నాయక్ , చేబ్రోలు వెంకటేశ్వర్లు , పలువురు ప్రజా ప్రతినిధులు వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# గిరిజన గ్రామాలలో విద్యాభివృద్ధి జరగాలి

**- 212 బెటాలియన్ ఆధ్వర్యంలో ఆదివాసి ప్రజలకు చేయూత**

భద్రాచలం జూన్ 16 ( నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:గిరిజన ప్రజలు విద్యను అభ్యసించి సమాజంలో జరుగుతున్న మార్పులను గుర్తించి ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చెందాలని 212 బెటాలియన్ కమాండెంట్ దీపక్ కుమార్ కోరారు. సోమవారం సివిక్ యాక్షన్ ప్రోగ్రాం కింద పలు గిరిజన గ్రామాలకు దుప్పట్లు చీరలు టెలివిజన్ రేడియోలతో పాటు వాటర్ ట్యాంకులను 2012 బెటాలియన్ ఆధ్వర్యంలో అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల గిరిజన ప్రజలు పట్టణాలతో అనుసంధానం అవ్వాలని ఆర్థికంగా అభివృద్ధి జరగాలని కోరారు. సిఆర్పిఎఫ్ పోలీసులకు ఆదివాసి ప్రజలకు మధ్యలో ఉన్న అనుమానాలను గుర్తించేస్తూ వారి మధ్య పెంచేందుకు సివిక్ యాక్షన్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ఆదివాసి గ్రామాల అభివృద్ధికి బెటాలియన్



అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బెటాలియన్ ఆఫీసర్స్ మనోజ్ కుమార్ రోహిత్ శుక్ల తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లతో నెరవేరిన సొంతింటి కల

ఆలేరు జూన్ 16 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని 4వ వార్డులోని ద్వారకా నగర్ లో ఇందిరమ్మ పేదింటి కల నెరవేరింది ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకోవడం కోసం రాజబోయిన అనూష అశోక్ రాజు నివాసం కోసం ముగ్గు పోయడం జరిగింది.ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి కి మరియు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలేరు టౌన్ పట్టణ అధ్యక్షుడు ఎంఏ.ఎజాస్,వర్కింగ్ ప్రెసిడెంట్ ముదిగొండ శ్రీకాంత్,టౌన్ కాంగ్రెస్ మత్స్యశాఖ అధ్యక్షులు బరిగే శ్రీనివాస్ ముదిరాజ్,7వ వార్డు అభ్యర్థి కాసుల భాస్కర్,నవీన్,జావిద్ మరియు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఆలేరులో ఉచిత యోగ శిక్షణా తరగతులు...

ఆలేరు జూన్ 16 (నిజం చెపుతాం) జూన్ 21వ తేదిన అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని జూన్ 18,19 మరియు 20వ తేదీలలో మూడు రోజులు ఉచిత యోగ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు వివేకానంద యోగా కేంద్రం,ఆలేరు నిర్వాహకులు బండిరాజుల శంకర్ అన్నారు.17.06.2025 సాయంత్రం 4.30 గంటలకు ప్రారంభ సమావేశం ఉంటుందని,18 నుండి 20 వరకు ప్రతిరోజు ఉదయం ఆరు గంటల నుండి ఏడున్నర గంటల వరకు తరగతులు ఉంటాయని శంకర్ తెలిపారు.ఆసక్తి ఉన్న స్త్రీలు, పురుషులు మరియు 12 సంవత్సరాలు నిండిన బాలబాలికలు మంగళవారం సాయంత్రం జరిగే ప్రారంభ



సమావేశానికి తప్పక రావాలని,ఈ సదవకాశాన్ని అందరు వినియోగించుకోవాలని బండిరాజుల కోరినారు.

# భువనగిరిలో కాకతీయ స్కూల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే కుంభం




యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో : జూన్ 16(నిజం చెపుతాం) యదాద్రి భువనగిరి పట్టణ కేంద్రంలోని కాకతీయ స్కూల్ గ్రూప్ ఆఫ్ డైరెక్టర్స్ చైర్మన్ సీతారాం రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కాకతీయ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ను సోమవారం స్థానిక భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి,యాదాద్రి భువనగిరి జిల్లా గ్రంథాలయ చైర్మన్ అవైస్ చిస్తీ చేతుల మీదిగా కాకతీయ స్కూల్ ప్రారభించారు. ఈ సందర్భంగా కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రంలోనే విద్యాసంస్థల్లో అత్యుత్తమ సేవలందిస్తున్న కాకతీయ ఎడ్యుకేషనల్ గ్రూప్స్ భువనగిరి ప్రాంతంలో విద్యార్థుల కోసం మంచి భవిష్యత్తు నిర్మాణం కోసం కాకతీయ విద్యాసంస్థలు నెలకొల్పడం అభినందనీయమని అన్నారు. విద్యార్థులకు నూతన సాంకేతిక విద్య సాంస్కృతిక శారీరక మానసిక ఆధ్యాత్మిక దేవాలయాలుగా తీర్చిదిద్దాలని కోరారు. భువనగిరి పట్టణ ప్రాంతం పిల్లలకు మంచి నాణ్యమైన విద్యా అందించాలని కాకతీయ స్కూల్ క్లాస్ రూమ్ లో కూడా చదువుకునే విద్యార్థులకు అన్ని రకాల వస్తువులు మంచి విద్య నైపుణ్యమైన ఉపాధ్యాయులు ఏర్పాటు చేసి విద్యార్థులంతా ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని కాకతీయ పాఠశాల యాజమాన్యాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో స్కూల్ గ్రూప్ ఆర్ డైరక్టర్స్ సీతారాం రెడ్డి,రాజేశ్వర్, వెంకట్ రెడ్డి,నరేందర్ బాలరాజు,సంతోష్, శ్రీనివాస్ శర్మ,శశికాంత్ రెడ్డి,డాక్టర్ అమర్నాథ్, మాజీ మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, బర్రె జహంగీర్,గ్యాస్ చిన్న,గుర్రాల శ్రీనివాస్ తదితరులు పాల్గోన్నారు.

# ఆలేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థుల ప్రవేశాలకు ఆహ్వానం

ఆలేరు జూన్ 16 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో 2025 సంవత్సరం ప్రవేశానికి సంబంధించిన దోస్త్ వివరాలను ప్రధానాచార్యులు ప్రొఫెసర్ రాజారాం పత్రికా ప్రకటన ద్వారా తెలియచేశారు.ఆలేరు ఎమ్మెల్యే,బీర్ల అయిలయ్య కళాశాల అభివృద్ధి కి సహాయ సహకారాలు అందిస్తున్నారనీ,స్కాలర్ షిప్ వంటి సౌకర్యాలు ఇచ్చే విషయంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకే ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందనే విషయాన్ని విద్యార్థులు,ప్రజలు గుర్తించాలని ప్రిన్సిపాల్ విజ్ఞప్తి చేశారు.కళాశాలలో డిగ్రీ కోర్సులు ఎం.పీ.సి,ఎం.పీ.సి.ఎస్, బి.జెడ్.సి,బి.కామ్ (సి.ఏ),బి.ఏ,డైరీసైన్స్ గ్రూపుల్లో నిర్వహించబడతాయని ఆయన తెలియజేశారు.కంప్యూటర్ ల్యాబ్ వంటి సౌకర్యాలతో పాటు పీ.హెచ్.డి కలిగిన,15,20 ఏళ్ళ అనుభవం కలిగిన అధ్యాపకుల సేవలను ఉపయోగించుకోవాలని సూచించారు.ఆన్ లైన్ డిగ్రీ ప్రవేశాలకు రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి జూన్ 19న చివరి తేదీ గా గుర్తించాలన్నారు.మీసేవా కేంద్రాల్లో గానీ,ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో గానీ రిజిస్టర్ చేసుకోవచ్చు అని




తెలియచేశారు.రిజిస్ట్రేషన్ కొరకు కావాల్సినవి ఆధార్ కార్డు, ఎస్ఎస్సి మెమో,ఇంటర్ మెమో,కలర్ ఫోటో,నూతన ఆదాయ ధృవీకరణ పత్రం,ఆధార్ నంబర్ తో జత చేసుకోవాలన్నారు.విద్యార్థులు పై విషయాలను గమనించి కళాశాల ఎంపికలో ఆలేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల కు మొదటి ప్రాధాన్యత ఇవ్వవలసిందిగా ప్రిన్సిపాల్ సూచించారు.

## జనగాం గ్రామ పంచాయతీ లో అంగన్‌వాడీ కొత్త భవనం ప్రారంభం



సంస్థాన్ నారాయణపురం,జూన్16,(నిజం చెపుతాం): జనగాం గ్రామ పంచాయతీ పరిధిలో నూతన అంగన్‌వాడీ కేంద్రం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మండల తాసీల్దార్,గ్రామ పంచాయతీ సభ్యులు,స్థానిక యువకులు,తల్లిదండ్రులు, ప్రతినిధులు,ఐసీడీఎస్ విభాగం అధికారులు,గ్రామ అభివృద్ధి అధికారుల ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభించారు.ఈ భవనం భారీ స్థలంలో రెండు తరగతి గదులు,వంటగది,శుభ్రమైన వాష్‌రూమ్‌లు లతో నిర్మించారు.అంతర్గత,బాహ్య రంగుల పేయింటింగ్,పిల్లల కోసం ఆట స్థలం,సురక్షిత గేట్లు,నీటి ట్యాంక్,విద్యుత్‌ను ఏర్పాటు చేశారు.ఈ భవనం సుమారు పది లక్షల వ్యయంతో నా బార్డ్ నిధుల ద్వారా నిర్మించబడింది.

# డిండి మండల కేంద్రములో రైతుల నిరసన




**- 1954 నుండి2009 వరకు ఆర్ఓఆర్,పహానిలు,పట్టా పుస్తకాలు కలిగిన భూములు**

**- ఇరిగేషన్ శాఖపై తప్పుగా నమోదైన సొంత వారసత్వ వ్యవసాయ భూముల సమస్యను త్వరగా పరిష్కరించాలి.**

**- 16 సంవత్సరాలుగా ప్రభుత్వ సంక్షేమ పథకాలకు,బ్యాంకు లోన్లకు నోచుకోని 450 ఎకరాల వ్యవసాయ భూములు**

**- తమ భూములకు త్వరగా కొత్త పట్టా పాసుపుస్తకాలు ఇవ్వాలి:-బాధిత రైతులు**

డిండి జూన్ 16, నిజంచెపుతాం :డిండి మండల కేంద్రంలోని రెవెన్యూ గ్రామ శివారులో గల పట్టా కలిగిన సొంత వారసత్వ వ్యవసాయ భూములను గతంలో ఇరిగేషన్ శాఖ పేరున తప్పుగా నమోదైన దాదాపు 450 ఎకరాల వ్యవసాయ భూములను తిరిగి రైతుల పేరున బదలాయించాలని స్థానిక ఎమ్మార్వో ఆఫీసు ముందు ప్లకార్డులతో నిరసన కార్యక్రమం చేపట్టి, కార్యాలయంలో దరఖాస్తు సమర్పించారు.ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ఇరిగేషన్ శాఖ పేరు మీద తప్పుగా నమోదైన సొంత వారసత్వ వ్యవసాయ భూములని రైతులు తెలిపారు.16 సంవత్సరాలుగా ఏ ప్రభుత్వ పథకానికి,బ్యాంకు లోన్లకు నోచుకోని దాదాపు 450 ఎకరాల వ్యవసాయ భూముల సమస్యను త్వరగా పరిష్కరించాలని రైతులు కన్నీటి పారవశ్యవంతమై తెలిపారు.ఆపద సమయంలో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని,ఇట్టి భూ సమస్యలను త్వరగా పరిష్కరించి కొత్త పట్టా పుస్తకాలు ఇప్పించాలని కోరారు.తమ భూములు తమ పేరు మీదికి బదలాయించేంతవరకు నిరసనలు,నిరాహార దీక్షలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు.త్వరగా తమ భూ సమస్యలను పరిష్కరించి పదహారేండ్ల తమ నిరీక్షణకు స్వస్తి పలకాలని సంబంధిత అధికారులను,రాష్ట్ర ప్రభుత్వాన్ని బాధిత రైతులు ఈ సందర్భంగా వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో బాధిత రైతులు నల్లగంతుల రవి,ఐలేష్ చారి, కాయితి శేఖర్ రెడ్డి,కాంపల్లి గెల్వయ్య,మూడావత్ కిషన్, చంద్రయ్య,వంగాల విమలమ్మ, తుమ్మల రేవతమ్మ,తుమ్మల అమరావతి,కాసుల పుష్పమ్మ, కాసుల మేఘమాల,కాసుల సుదర్శనమ్మ,నల్లగంతుల శోభ,సడంపల్లి లింగమ్మ,వంగాల వకుల, తుమ్మల నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సంస్కృతిని చాటి చెప్పే గొప్ప శక్తి సాహిత్యం - డాక్టర్ పసునూరి రవీందర్



**- కేంద్ర సాహిత్య అవార్డు గ్రహీత**

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి జూన్ 16(నిజం న్యూస్) అక్కల్ చెడ గ్రామం, చేన్నరావుపేట మండలం కేంద్రానికి చెందిన ప్రముఖ యువ రచయిత గాయకుడు పడిదం రాజేందర్ గారు రాసిన అస్మక రాజ్యమే లి నా తెలంగాణలిఅనే గేయ కావ్య పోస్టర్ నీ సోమవారం రోజు ప్రముఖుల ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ తొలి కేంద్ర సాహిత్య అవార్డు గ్రహీత డాక్టర్ పసునూరి రవీందర్ పాల్గొని మాట్లాడుతూ కళలకు పుట్టినిల్లు అయినా తెలంగాణలో ఇంత మంచి గొప్ప సాహిత్యంతో తెలంగాణ హిస్టారికల్ సాంగ్ అస్మక రాజ్యమే నా తెలంగాణ అనే గేయ కావ్యం రాయడం గొప్ప విషయమని అన్నారు. తెలంగాణ ప్రాచీన చరిత్రను జల్లెడబట్టి నేటి ఆధునిక వ్యవస్థను వర్ణిస్తూ, తనదైన శైలిలో గొప్ప భావవ్యక్తీకరణ తెలియజేసిన గొప్ప రచయిత పడిదం రాజేందర్ అని కొనియాడారు. ఇలాంటి అనేక గొప్ప పాటలు రాసి రాష్ట్రంలో దేశంలో గొప్ప కవిగా రచయితగా ఎదగాలని అభినందనలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కవి గాయకులు డాక్టర్ శరత్ చమర్,యోచన,రామంచ భరత్, తాళ్ల సునీల్,రేలా కుమార్ జూపాక శివ ఈ గేయ రచయిత పడిదం రాజేందర్, గాదెపాక బాబు, మారముళ్ల ఆనందం, వేదాంత్ మౌర్య,జనగాం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# దొంగ దీక్షలు మానుకో కబర్ధార్ కర్రే వెంకటయ్య

**- బిఆర్ఎస్ హయాంలో ధర్నా చౌక్ ను ఎత్తివేసిన చరిత్ర మీది**
**- వ్యక్తి గత విమర్శలు చేస్తే ఊరుకునేది లేదు ఖబర్దార్**
**- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పై బిఆర్ఎస్ నాయకులు డైవర్షన్ పాలిటిక్స్ మానుకోవాలి**
**- మోటకొండూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గంగాపురం మల్లేష్**



మోటకొండూరు: జూన్ 16(నిజం చెపుతాం)మోటకొండూరు మండల కేంద్రంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుగ్గ కొమురయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు గంగాపురం మల్లేష్ పాల్గొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎంతసేపు చెప్పిన డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు.అసత్య ప్రచారాలు చేస్తున్నారు ఆలేరు అభివృద్ధిని చూసి ఓర్వలేక పోతున్నారు గతంలో 10 సంవత్సరాలు అధికారంలో ఉండి కూడా ప్రజలను రైతుల కష్టాలను పట్టించుకోకపోగా ప్రభుత్వం మీద మరియు మా ఎమ్మెల్యే గారి మీద నిందలు వేయడం సరికాదన్నారు మొన్న జరిగినటువంటి స్థానిక ఎమ్మెల్యే గారి ఇంట్లో గంధమల్ల రవి విషాదంపై తన భార్య అప్పుల బాధ తట్టుకోలేకనే, ఈఎంఐ కట్టలేకనే బ్యాంకు నుండి నోటీసులు వచ్చాయని భయపడి ఇలా ఆత్మహత్య చేసుకోవడం జరిగిందని సోషల్ మీడియా వేదికగా వీడియో రూపంలో మాట్లాడడం జరిగింది. మరియు బ్యాంకు ఈఎంఐ నోటీసులు చూపించడం జరిగింది. పోలీసు విచారణ క్షేత్రస్థాయిలో చేపడతామని, దానికి ఒక చట్టం ఉందని పోలీస్ వ్యవస్థ ఉన్నదని చెప్పడం జరిగింది అయినా మీరు వినకుండా ఒక బీసీ బిడ్డగా,బడుగు బలహీన వర్గాలకు చెందిన నాయకుడిగా మా స్థానిక ఎమ్మెల్యే చేస్తున్నటువంటి అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఓర్వలేక లేని పోనీ నిందలు,అబండాలు వేస్తూ,వాళ్ల యొక్క ఉనికిని,పార్టీ మునుగోడ ఎక్కడ కోల్పోతామో అనే భయంతో చిల్లర మాటలు మాట్లాడుతూ...బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు వ్యక్తిగతంగా ఎదుర్కొనే దమ్ము లేక నీచ రాజకీయాలు చేస్తున్నారు.ప్రజలు వాళ్లకు బుద్ధి చెప్పిన ఇంకా అహంకారంతో మాట్లాడుతున్నారు. గతంలో 8 మెడికల్ కాలేజీలకు గాను ఏడు శంకుస్థాపనలు చేసినా గాని పది సంవత్సరాలు అధికారంలో ఉండి కూడా టిఆర్ఎస్ నాయకులు మెడికల్ కాలేజీ ను నిర్మించకపోగ దాన్ని తరలి%శీ%చాలని చేశారని అలాంటి మీరు మా నాయకునీ పై బురద చాల్లు తారా ప్రజా సౌకార్యార్థం వైద్య మెరుగూ పడాలని ఉద్దేశంతో మా నాయకుడు మండల పరిధిలోని నీ దాతర పల్లిలో ప్రజలకు అనువుగా ఉంటుంది అని ప్రజా శ్రేయస్సు కోస%శీ% కృషి చేస్తుంటే జీర్ణించు కోలేని బిఆర్ఎస్ నాయకులుమా నాయకుడు బీర్ల ఐలయ్య పై దుష్ ప్ర చారం చేసిన వారి పై చర్యలు తప్పవని హేచ్చరిస్తూ పక్కనే ఉ న్నటువంటి సూర్యాపేట మాజీ మంత్రి గారు శంకుస్థాపనలు చేసి మెడికల్ కాలేజ్ ని కడుతున్నటువంటి చూసి కూడా స్పందించలేనటువంటి మీరు కూడా ఇవాళ మాట్లాడుతుంటే సిగ్గు అనిపిస్తుంది గతంలో మాజీమంత్రి హరీష్ రావు గారితోటి కొట్లాడలేక, మాట్లాడే దమ్ము లేక మెడికల్ కాలేజ్ ని ఇక్కడ శంకుస్థాపన చేయలేక ఇవాళ మీరు నీతులు మాట్లాడుతున్నారు కపట ప్రేమ చూపిస్తున్నారు. ఇలా మాట్లాడుకుంటూ పోతే చాలా ఉన్నాయి పరిపాలన చేతగాక సోయి లేక మొద్దు నిద్రలో ఉండి ఆలేరుని అన్ని విధాలుగాఆగం చేసి ఇవాళ దొంగ ప్రేమ చూపిస్తున్నట్టుగా ఉన్నది అన్నారు. ఆలేరు ప్రజలు అన్ని గమనిస్తున్నారు ఇవాళ మీరు మాట్లాడుతుంటే ఆలేరు హాస్యాస్పదంగా ఉన్నదని అనుకుంటున్నారు ఇవాళ మీరు కూడా దీక్షలు చేస్తూ ఉంటే సిగ్గు అనిపిస్తుంది గతంలో మీ నాయకుడు కెసిఆర్ దీక్షలు చేస్తే ప్రభుత్వం మీద వ్యతిరేకత వస్తదని దీక్ష చౌక్ ని ఎత్తేసిన ఘనత మీ ప్రభుత్వం మీ నాయకునిది మీరు చేసే యాక్టింగ్ చేస్తుంటే జబర్దస్త్ కామెడీ యాక్టింగ్ లాగా ఉన్నది దీక్షలు వద్దన్నా మీరే దీక్షలు చేస్తుంటే కామెడీగా ఉన్నది ఆలేరు ప్రజలు మిమ్మల్ని చూసి నవ్వుకుంటున్నారు ఏ ఒక్కరోజు కూడా ప్రజలలో తిరిగి ప్రజల యొక్క కష్టాలను తెలుసుకున్నవారు కాదు ఇవాళ మా ఎమ్మెల్యే నిత్యం ప్రజలలో ఉంటూ తాను కష్టపడి సంపాదించిన ప్రతి రూపాయి పేద ప్రజలకువ్యక్తిగత విమర్శలు చేస్తే ఖబర్దార్ ఖర్చు పెడుతూ.. ఆదుకుంటూ, ప్రజలే తన కుటుంబ సభ్యులుగా భావిస్తూ ఉంటూ వారి యొక్క సమస్యలను తెలుసుకుంటూ వాటిని తీరుస్తూ కష్టానష్టాలలో ఉ ంటున్నాడు కాబట్టి మీరు జీర్ణించుకోలేకపోతున్నారు .. ఇంకొకసారి మా స్థానిక ఎమ్మెల్యే మీద ఎలాంటి అవాకులు చివాకులు పేలిన గాని నిందలు వేసిన గాని మా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు మీకు తగిన రీతిలో గుణపాఠం చెప్తారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మోటకొండూరు మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కరుని రఘునాథ రాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తండ పాండురంగం,జిల్లా నాయకులు భుమండ్ల శ్రీనివాస్, మోటకొండూరు మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు జూకంటి మధు,మాజీ ఉపసర్పంచ్ రేగు శ్రీనివాస్,సీనియర్ నాయకులు ఏథుల్ల సురేందర్ రెడ్డి,ఓబిసి మండల అధ్యక్షులు కంచర్ల శ్రీకాంత్, ఆరెగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు పేరబోయిన కార్తీక్,మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ లతీఫ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు అంకుష్,యువజన కాంగ్రెస్ నాయకులు వట్టిపల్లి మధు,బాల్ద మధు,అద్దమడుగు నాగరాజు,వస్పరి శ్రీకాంత్,కొల్లూరి రంజిత్, అనిల్ రెడ్డి,మహేందర్ రెడ్డి,అమరేందర్ రెడ్డి, మంత్రి గణేష్, ఎన్.ఎస్.యు.ఐ నాయకులు కొల్లూరి హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఏసీబీకి చిక్కిన ములుగు డీఈవో పాణిని



ములుగు జిల్లా ప్రతినిధి, జూన్ 16,(నిజం న్యూస్): ములుగు జిల్లా కేంద్రంలోని డీసిఈవో (జిల్లా విద్యా శాఖ అధికారి) కార్యాలయంలో ఏసీబీ అధికారులు నిర్వహించిన సోదాల్లో షాకింగ్ వాస్తవాలు వెలుగుచూశాయి. లంచం తీసుకుంటూ డీఈవో పాణిని, ఆయన సహచరుడు సీనియర్ అసిస్టెంట్ దిలీప్ ఏసీబీకి రెడ్ హ్యాండెడ్ గా దొరికారు.రూ.20,000 లంచం.. ఏసీబీకి చిక్కిన అధికారులుకన్నాయిగూడెం మండలం లక్ష్మీపురం పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు సిక్ లీవ్ పూర్తయి మళ్లీ తన పోస్టింగ్ కోసం డీఈవో కార్యాలయాన్ని ఆశ్రయించాడు. అయితే ఆ ఉ పాధ్యాయుడి ఫైల్ను ముందుకు కదపడానికి అధికారులు ఏకంగా రూ.20,000 లంచం డిమాండ్ చేసినట్టు సమాచారం. ఈ విషయాన్ని బాధిత ఉపాధ్యాయుడు ఏసీబీకి ఫిర్యాదు చేయగా, ఏసీబీ అధికారులు ముందస్తుగా పథకం వేసి రెడ్యండెడ్గా అధికారులు లంచం తీసుకుంటూ పట్టుకున్నారు. ములుగు డీఈవో పాణిని 20000, ఆయన సహచరుడు సీనియర్ అసిస్టెంట్ దిలీప్ 5000 లంచం తసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు.విద్యా శాఖలో కలకలండీఈవో పాణిని లంచం కేసులో పట్టుబడటంతో జిల్లా విద్యా శాఖలో పెద్ద చర్చనీయాంశంగా మారింది. విద్యార్థుల భవిష్యత్తు కోసం కృషి చేయాల్సిన అధికారులు ఇలా లంచాల కుంభకోణాల్లో పడటం పై జిల్లా వాసులు ఒక్కసారిగా ఆశ్చర్యం వ్యక్తం చేశారు. పట్టుబడిన డీఈవో పాణిని, సీనియర్ అసిస్టెంట్ దిలీప్ ను ఏసీబీ అధికారులు అదుపులోకి తీసుకొని విచారణ చేస్తున్నారు. మరికొన్ని కీలక ఆధారాలు సేకరించడానికి ఏసీబీ బృందం కార్యాలయంలో తనిఖీలు కొనసాగిస్తోంది.

# అరకొరగా మెస్చార్జీలు పెంచడం సరికాదు



ఏటూరునాగారం జూన్ 16: (నిజం చెపుతాం)మధ్యాహ్న భోజన కార్మికులకు వంటలు వండేందుకు ప్రభుత్వం అరకొరగా మెస్చార్జీలనుపెంచడం సరికాదని తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో ఆదివారం మధ్యాహ్న భోజన కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వంట కార్మికులకు రాష్ట్ర వ్యాప్తంగా ఐదు నెలలుగా వంట, కోడిగుడ్ల బిల్లులు, వేతనాలు రావడం లేదన్నారు. అలాగే గత ప్రభుత్వంలో ప్రారంభమైన అల్పాహారం బిల్లులు, వేతనాలు కూడా పెండింగ్ లోనే ఉన్నాయని తెలిపారు. ఇప్పుడు పాఠశాలలు ప్రారంభం కావడంతో పెండింగ్లో ఉన్న బిల్లులతో కిరాణం, కూరగాయల వద్ద బిల్లులు చెల్లించకపోవడంతో అప్పు పుట్టడం లేదన్నారు. మెనూ ప్రకారం వంటలు చేయాలని కొందరు అధికారులు ఒత్తిడి చేయడం చూస్తుంటే, పొమ్మనలేక పొగ పెట్టినట్లుగా ఉందన్నారు. కోడిగుడ్లు పూర్తిగా ప్రభుత్వమే సరఫరా చేస్తేనే విద్యార్థులకు అందించడం సాధ్యం అవుతుందన్నారు. అలాగే వంటగ్యాస్ భారాన్ని కూడా ప్రభుత్వమే భరించాలన్నారు. ప్రభుత్వం విద్యార్థులకు చెల్లించే మెనూ చార్జీలు అరకొరగా పెంచి పెద్ద మొత్తంలో నిబంధనలు పెట్టడం దారుణమన్నారు. ఈ సమావేశంలో పోరెడ్డి ప్రమీల, రమ, చిటమట లక్ష్మీ, మట్టి లక్ష్మీ, ఇర్సవడ్ల నర్సమ్మ, మామిడి పార్వతి, కల్పన, మల్లమ్మ, కుప్ప చిన్నమ్మ, బొల్లె సత్తెమ్మ, రామక్క, గుంటి సరోజన, కుమ్మరి కొమురక్క పాల్గొన్నారు.

# సోలార్ రూఫ్ టాప్పై ఏటూరునాగారంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ అవగాహన




ఏటూరునాగారం జూన్ 16: (నిజం చెపుతాం) ఏటూరునాగారం మండల కేంద్రంలో సోలార్ రూఫ్ టాప్పై ప్రజలకు అవగాహన కల్పించారు. సోమవారం నాడు బస్టాండ్ సమీపంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా ప్రధానమంత్రి సూర్యఘర్ పథకంపై అవగాహన కల్పించారు. ఈ పథకం కింద రూ.78వేలు సబ్సిడీ అందించడం జరుగుతుందని సంబంధిత ములుగు ఫీల్డ్ ఆఫీసర్ శిరీష, గ్రామీణ బ్యాంక్ ములుగు బ్రాంచ్ మేనేజర్ ప్రవీణ్, ఫీల్డ్ ఆఫీసర్ కిరణ్ వివరించారు.సోలార్ రూఫ్టాప్ ఏర్పాటు చేసుకునే అర్హులైన వారికి బ్యాంక్ ద్వారా రుణం కూడా అందిస్తామని వారు తెలిపారు. లబ్ధిదారుడు 10 శాతం అమౌంట్ చెల్లించాలని, సబ్సిడీ కింద రూ.78వేలు పోగా మిగిలిన సొమ్మును బ్యాంక్ ద్వారా రుణంగా అందిస్తామని పేర్కొన్నారు. ఈ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్ధానమంత్రి సూర్యఘర్ పథకం కింద బ్యాంక్ ద్వారా ఎలా రుణం పొందవచ్చో వారు వివరించారు. సోలార్ ప్యానెల్స్ ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్ను ఉపయోగించుకోవడమే కాకుండా తిరిగి టీజీఎస్పీడీసీఎల్ వారికి విక్రయంచే అవకాశం కూడా ఉంటుందని చెప్పారు. ఆసక్తిగల వారు తెలంగాణ గ్రామీణ బ్యాంక్ను సంప్రదించాలని కోరారు

# ఇందిరమ్మ ఇళ్లతో పేదింటి కల నెరవేరింది

**- కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు గడిల రమేష్**



గూడూరు ప్రతినిధి జూన్ 16 నిజం చెబుతాం గూడూరు మండలం దామరవంచ గ్రామం లో ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ చేసి ముగ్గు పోసిన గ్రామ పార్టీ అధ్యక్షుడు గడీల రమేష్ మాట్లాడుతూ ప్రతి పేద వారికి ఇల్లు ఇవ్వడం జరుగుతుంది మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ ముగ్గు పోయడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో గూడూరు మండల యూత్ కాంగ్రెస్ఉపాధ్యక్షుడు సనుప సుదర్శన్ ఇందిరమ్మ కమిటీ మెంబర్లు పబ్బోజుపోజు రాజు గాదె లక్ష్మారెడ్డి గ్రామ మహిళా అధ్యక్షురాలు పద్మ జక్క స్వామి దారం జానీ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# క్రీడా పాఠశాలల ప్రవేశాల కోసం నోటిఫికేషన్ విడుదల



జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) జూన్ 16: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడా శాఖ ఆధ్వర్యంలో నడిచే క్రీడా పాఠశాలల ప్రవేశాల కోసం నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగిందని రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ శాఖ అశోక్ కుమార్, అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ ఎల్ విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, డివైఎస్ఓ సి హెచ్ రఘు, ఆర్డిఓ రవి, ఏ ఏం ఓ కె లక్ష్మణ్ ఆద్వర్యం లో స్పోర్ట్స్ స్కూల్ కి సంబంధించిన వాల్ పోస్టర్ ను విడుదల చేశారు.ప్రస్తుతం నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలని ఆయన సూచించారు.

# శ్రీ చైతన్య హై స్కూల్ గ్లోబల్ ఎడ్జ్ క్యాంపస్ను సందర్శించిన,ప్రముఖ సామాజిక కార్యకర్త విమలక్క



రామగుండం జూన్ 16, (నిజం న్యూస్) గోదావరిఖని, రామగుండం జూన్ 15, 2025 తెలంగాణ రాష్ట్రానికి చెందిన ప్రముఖ ప్రజా గాయకురాలు, సామాజిక కార్యకర్త విమలక్క శ్రీ చైతన్య హై స్కూల్–గ్లోబల్ ఎడ్జ్ క్యాంపస్,సంజయ్ గాంధీ నగర్, గోదావరిఖని ని సందర్శించారు.ఈ సందర్భంగా..ఆమె మాట్లాడుతూ, గోదావరిఖని వంటి ప్రాంతాల్లో డిజిటల్ తరగతి గదులతో కూడిన ఆధునిక విద్యా వసతులు కల్పిస్తూ, గుణాత్మక విద్యను అందించడంలో పాఠశాల నిర్వహణ అద్భుతంగా పని చేస్తోంది అంటూ ప్రశంసలు కురిపించారు.ఇదే ప్రాంతంలో ఇలా ముందుగా డిజిటల్ తరగతులు అందుబాటులోకి తేవడం అనేది తొలి ప్రయత్నం అని పేర్కొన్నారు.పాఠశాల నిర్వాహకులు మరియు డైరెక్టర్ అమిత్ రెడ్డి ఆధ్వర్యంలో.. విమలక్కని సాదరంగా ఆహ్వానించి, సన్మానించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... విద్యార్థులకు పాఠ్య విద్యతో పాటు,నైతిక విలువలు మరియు క్రమశిక్షణను బోధించాలన్నది స్కూల్స్ బాధ్యతగా పేర్కొన్నారు.ఇవి వారి భవిష్యత్ను విజయవంతంగా తీర్చిదిద్దడంలో కీలకపాత్ర పోషిస్తాయని అన్నారు.విమలక్క సందర్శన పాఠశాల విద్యార్థులు మరియు సిబ్బందిలో కొత్త ఉత్సాహాన్ని నింపింది.పాఠశాల గుణాత్మక విద్యను, మానవీయ విలువలతో కూడిన హోలిస్టిక్ స్టిక్ విద్యను అందించేందుకు ముందడుగు వేస్తోంది.

# సీసీ రోడ్డు పనులు ప్రారంభం



జడ్చర్ల మే16, (నిజం చెపుతాం)ఈ రోజు జడ్చర్ల మున్సిపాలిటీ 3వ వార్డ్ లో సాయినగర్ కాలనీఫేసు 3 లో ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి గారు జడ్చర్ల మున్సిపాలిటీ అభివృద్ధి లో భాగంగా తెచ్చిన టి యు ఎఫ్ ఐ డి సి నిధుల నుండి సిసి రోడ్డు నిర్మాణం ఏర్పాటు చేస్తున్నారు ఈ రోడ్డు ఏర్పాటు కావడం దీనితో పాటు 3వ వార్డ్ లో వివిధ కాలనీ లలో రోడ్ లు ఏర్పాటు కావడం పట్ల కాలనీ వాసులు ఆనందం వ్యక్తం చేస్తు ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ యొక్క రోడ్ పనులు కాంగ్రెస్ పార్టీ నాయకులు అనంత కిషన్ పరిశీలించడం జరిగింది కాలనీ వాసులు అశోక్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, రవీందర్, రాజేష్, బాలకృష్ణ, విజయ్, మహిళలు,తదితరులు పాల్గొన్నారు

# ప్రజావాణి దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించాలి





### - ప్రజావాణి ఫిర్యాదులు- 63.జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

ఏటూరునాగారం(ములుగు)జూన్16 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు లతో కలిసి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ ప్రజలు ప్రజావాణి ఆశ్రయిస్తున్నారని, వారి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని అన్నారు. ప్రజావాణి పోర్టల్ లోని పెండింగ్ దరఖాస్తులను కూడా పరిష్కరించాలని ఆదేశించారు.ఈ రోజు ప్రజావాణి కార్యక్రమంలో 63 దరఖాస్తులు రాగా అత్యధికంగా గృహ నిర్మాణ శాఖకు 30, భూ సమస్యలు 17, ఉపాధి కల్పనకు 06, పెన్షన్ 01, ఇతర శాఖలకు సంబంధించినవి 09 దరఖాస్తుల స్వీకరించగా వాటిని వెంటనే సంబంధిత అధికారులకు బదిలీ చేసి పరిష్కరించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, వివిధ జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి, పర్యవేక్షకులు, తహసీల్దార్లు, ఎం పి డి ఓ లు, ఎంపిఓ లు, తదితరులు పాల్గొన్నారు.

# 14 వ,డివిజన్ లో.. పర్యటించిన ఎన్ పి డి సి ఎల్ ఏ.డి వెంకటేశ్వర్లు..



రామగుండం జూన్ 16, (నిజం న్యూస్) ఎమ్మెల్యే ఆదేశాల మేరకు, సంబంధించిన ఎన్ పీ డీ సీ ఎల్ ఏ.డి వెంకటేశ్వర్లు 14 వ,డివిజన్ ప్రాంతంలోని కొత్తగా కలిసిన మున్సిపల్ కార్పొరేషన్ లో..జిపి గేట్ ఎలకలపల్లి గేట్ లక్ష్మి పురం సందర్శించడం జరిగింది.అందులో కట్టెలకి విద్యుత్తు కేబులు స్ట్రీట్ లైట్ అవార్పించడానికి చూసి,స్పందించి వెంటనే ఈ ప్రాంతానికి కరెంటు పోల్స్ ఏర్పాటు చేయాలని చెప్పడంతో పాటు,న్యూ పోరెడ్డిపల్లి పోచమ్మ గుడికి కరెంటు పోల్స్ ఏర్పాటు చేయాలని చెబుతూ.. మరియు ఈ ప్రాంతంలో మిడిల్ పోల్స్ కేబుల్స్ మార్చడంపై,నిత్యం కరెంటు పోతున్న సమస్యపై,పలు సమస్యలపై కందుల సతీష్ మాజీ కార్పొరేటర్ జిల్లా అధికార ప్రతినిధి సమస్య తీవ్రతను ఎన్ పి డి సి ఎల్ ఏ.డికి తెలియజేయడం జరిగింది.వారు సానుకూలంగా స్పందించి వారి సిబ్బంది కి ఏఈ సంపత్ యాదవ్ పాటు,ఫోర్ మెన్ నగేష్ లైన్ మెన్ నరసింహ,అసిస్టెంట్ లైన్ మెన్ వెంకటేష్,సలీం అధికారులకి సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో..మాజీ సర్పంచ్ రాజ్ కుమార్,డివిజన్ అధ్యక్షులు శ్రీనివాస్, ఆడెపు రాజేశం,కన్నూరి శంకర్,సిల్లారపు శ్రీకాంత్, బాలసాని చంద్రమౌళి, గౌడ్,చెలగాని రవీందర్, బొట్ల స్వామి, శ్యాంసుందర్,సాయిని లక్ష్మయ్య,బబ్లు, డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

# వ్యాయామం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం వ్యాయామం శక్తిని పెంచుతుంది.





### - దశల వారిగా ప్రతి పేదవాడికి ఇళ్లు కట్టించి ఇచ్చే బాధ్యత మాది .మంత్రి ధనసరసీతక్క.

ఏటూరునాగారం(ములుగు) జూన్16 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:క్రమం తప్పకుండా వ్యాయామం చేయడంవల్ల అనేక ఆరోగ్య సమస్యలు, ఆదోళనలనునివారించవచ్చునీ రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మహిళా,శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్కఅన్నారు.సోమవారం ములుగు జిల్లా కేంద్రంలోని తోపు కుంట లో తన సొంత నిధులతో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ సెంటర్ ను రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ జిల్లా కేంద్రం లో రెండు ఓపెన్ జిమ్ సెంటర్లు లు ఉన్నాయని జిల్లా ప్రజలు ఉపయోగించుకోవాలని అన్నారు. క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వల్ల ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుందని,ఆత్మగౌరవాన్ని మెరుగుపరుస్తుందని, వ్యాయామం అధిక బరువు పెరగకుండా నిరోధించడంలో, బరువు తగ్గకుండా ఉండటానికిసహాయపడుతుందని అన్నారు.ఉన్నత చదువులు చదివి ఉద్యోగాలు పొంది డబ్బు సంపాదించడమే ముఖ్యం కాదని, ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు. ప్రతి మండలంలో ఒక జిమ్ సెంటర్ ను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.జిల్లా లో ఇళ్లు లేని నిరుపేదలకు మొదటి విడత గా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు పత్రాలను లబ్ధిదారులకు అందచేయడం జరిగినదని అన్నారు. ఇళ్ళు లేని నిరుపేదలు ఆందోళన చెందవద్దనీ స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు.ఇందిరమ్మ ప్రభుత్వం అర్హులైన ప్రతి పేదవారికి సొంత ఇంటి నిర్మాణం కోసం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిందని, రాష్ట్రవ్యాప్తంగా ఇండ్ల మంజూరు నిర్మాణాలు కొనసాగుతున్నాయని, దశలవారీగా ప్రతి ఒక్కరికి సొంత ఇంటిని నిర్మించి ఇవ్వడం కోసం ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి సీతక్క తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా వివిధ సంక్షేమ పథకాలు సన్న బియ్యం, రైతు బంధు, రైతు భరోసా, బోనస్ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, తదితర పేదల సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వం అని మంత్రి అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రికి శుభాకాంక్షలు తెలిపిన ఎంజేఆర్



జడ్చర్ల మే16,(నిజం చెపుతాం,)తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పరిశ్రామాభివృధి, మత్స్య శాఖ, క్రీడ,యువజన సర్వీసుల శాఖ మంత్రివర్యులుగా అధికారికంగా పదవి బాధ్యతలు చేపట్టిన మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు పాలమూరు జిల్లా ముదిరాజ్ ముద్దుబిడ్డ . వాకిటి శ్రీహరిని సెక్రటేరియట్లో వారి నూతనచాంబర్లో మర్యాద పూర్వకంగా కలిసి శుభాభినందనలు తెలియజేసిన మాజీ టీటీడీ బోర్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు శ్రీ.మన్నె జీవన్ రెడ్డి ఇతర నాయకులు

# నూతన తెలంగాణ రాష్ట్రమంత్రి వాకిటి శ్రీహరిని, మర్యాద పూర్వకంగా..కలిసిన రామగుండం ఎమ్మెల్యే



రామగుండం జూన్ 16, (నిజం న్యూస్) రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం.ఎస్ రాజ్ ఠాకూర్ హైదరాబాద్లో నూతన తెలంగాణ రాష్ట్ర పశువర్ధక, మత్స్య,డైరీ డెవలప్మెంట్,క్రీడల, యువజనుల శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరిని మర్యాదపూర్వకంగా కలిసి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా..మంత్రి పదవి చేపట్టిన డాక్టర్ వాకిటి శ్రీహరి నాయకత్వంలో..రాష్ట్ర పశువర్ధక,మత్స్య,డైరీ రంగాల అభివృద్ధికి తోడ్పడే విధంగా సమగ్ర విధానాలు అమలు చేయాలన్న ఆకాంక్షను ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ వ్యక్తపరిచారు.రాష్ట్రంలోని యువతకు మెరుగైన అవకాశాలు, క్రీడల్లో ప్రోత్సాహం,గ్రామీణ ప్రాంతాలలో పశువుల సంరక్షణ,మత్స్య,డైరీ రంగాల్లో ఆధునికీకరణ కోసం రామగుండం నియోజకవర్గం తరపున తన సంపూర్ణ సహకారం అందిస్తానని,ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ హామీ ఇచ్చారు.

# భూక్య జంపన్న ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం





ఏటూరునాగారం(ములుగు) జూన్16 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:ములుగు జిల్లాలో నిరుపేదల కోసమే ఉచిత మెగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు బి ఆర్ ఎస్ ములుగు నియోజకవర్గ జిల్లా నాయకులు భూక్య జంపన్నఅన్నారు.సోమవారం జిల్లా కేంద్రంలో భూక్య జంపన్న ఆధ్వర్యంలో జంపన్న ఆఫీస్ యందు 18వ విడతలో భాగంగా ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఈ వైద్య శిబిరానికి వివిధ మండలాల నుండి వివిధ గ్రామాల నుండి అధిక సంఖ్యలో ప్రజలు హాజరు అయ్యి కంటి లోపాలనుపరీక్షించుకున్నారు.. దాదాపు 231 మంది ప్రజలు ఒపి చూపించుకోగా అందులో 55 మంది ప్రజలు కంటి ఆపరేషన్ కు ఎంపిక అయ్యారు.. వారికి ఆపరేషన్ నిమిత్తం హైదరాబాదులోని శంకర కంటి హాస్పటల్ కు పంపడం జరిగింది..అలాగే ఈ ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్న ప్రజలు భూక్య జంపన్న గారిని కొనియాడుతూ నిండు మనసుతో ఆశీర్వదించారు.భూక్య జంపన్న మాట్లాడుతూ నిరుపేదలకు ఇలాంటి క్యాంపు ల ద్వారా ఉచిత వైద్యం అందించడం నాకు ఎంతో మనశ్శాంతిని ఇచ్చింది. అలాగే ఈ పెద్దల ఆశీర్వాదం నాకు ఎల్లప్పుడూ ఉండేలా కోరుకుంటున్నానని అన్నారు. తదుపరి క్యాంపులు మండలాలలో త్వరలోనే నిర్వహిస్తామని తెలియజేశారు.

# విజయవంతమైన ఉచిత హెల్త్ క్యాంప్...





జడ్చర్ల మే 16, (నిజం చెపుతాం)కీ"శే"చర్లకోల శ్వేతారెడ్డి జ్ఞాపకార్థం.కొడుగల్ గ్రామంలో ఉచిత మెగా వైద్య చికిత్స శిబిరాని మాజీ మంత్రి డా లక్ష్మారెడ్డి ప్రాంభించినారు. ఎస్వీఎస్ హస్పిటల్ వారి సౌజన్యంతో ఉచిత చికిత్స శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఇక్కడ జనరల్ సర్జరీ. గైనిక్. ఆప్తమలోజి. పర్మాణలోజి. పెడియాట్రిక్స్. అర్థపెడిస్.డర్మాటలోజి. ఈ ఎన్ టి. సంబంధించిన దాదాపు 450 మంది పరీక్షలు చేసుకొని ఉచితంగా మందులు తీసుకోవడం జరిగింది.ఇందులో దాదాపు16 మందికి కంటికి సంబంధించిన.వారికి కంటికి శుక్లలకు సర్జరీ చేయడానికి గుర్తించడం జరిగింది. వీరికి ఎస్వీఎస్ హిస్పిటలో సోమవారం నాడు సర్జరీ చేయడం జరుగును.గంగాపూర్ పిహెచ్సి డా.ప్రతాప్ చౌహన్ . కొడుగల్ గ్రామంలో ఇటిగ్రేటెడ్ హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగింది. ఇక్కడ దాదాపు100 మంది.పరీక్షలు క్షయ (%ుదీ%)చేయడం జరిగింది.

# డ్రంక్ అండ్ డ్రైవ్ లో..పట్టుబడిన ఇద్దరు వ్యక్తులకు 03 రోజుల జైలు శిక్ష



రామగుండం ఆర్ సి జూన్ 16,(నిజం న్యూస్) రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ బి. రాజేశ్వరరావు ఆధ్వర్యంలో..డ్రంక్ అండ్ డ్రైవ్ లో దొరికిన 9 మందిని,సెకండ్ అడిషనల్ మేజిస్ట్రేట్ గోదావరిఖని,వెంకటేష్ దుర్వ ముందు హాజరు పరుచగా,వారికి 14,000 రూ. జరిమానా విధించారు. రెండవసారి పట్టుబడిన ఉప్పల నరేష్ మరియు అసంపల్లి నగేష్ లకు,03 రోజుల జైలు శిక్ష విధించారు.కరీంనగర్ జిల్లా జైలుకు తరలించడం జరిగింది.

# మంత్రికి శుభాకాంక్షలు తెలిపిన పెద్ది బాలకృష్ణ



జడ్చర్ల మే16,(నిజం చెపుతాం,)తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పరిశ్రామాభివృధి, మత్స్య శాఖ, క్రీడ,యువజన సర్వీసుల శాఖ మంత్రివర్యులుగా అధికారికంగా పదవి బాధ్యతలు చేపట్టిన మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు పాలమూరు జిల్లా ముదిరాజ్ ముద్దుబిడ్డ . వాకిటి శ్రీహరిని సెక్రటేరియట్లో వారి నూతనచాంబర్లో మర్యాద పూర్వకంగా కలిసి శుభాభినందనలు తెలియజేసిన నాలుగో వార్డ్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు పెద్ది బాలకృష్ణ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బుక్కా వెంకటేష్ ఇతర నాయకులు

## బయ్యారం మండలంలో విద్యుత్ అధికారుల మోబైల్ నంబర్లు మార్పు.

### -విద్యుత్ శాఖ ఏఈ సుమన్.



బయ్యారం:జూన్.16.(నిజం చెప్తుతాం)బయ్యారం మండలంలో విద్యుత్ అధికారులు,సబ్ స్టేషన్ల మోబైల్ నంబర్లు మార్పు చేయడం జరిగిందని విద్యుత్ శాఖ బయ్యారం మండల ఏఈ సుమన్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.సుమన్ ఏఈ కొత్తపేట, 8712481617.-సందీప్-సబ్ ఇంజనీర్ - 8712481618.-బయ్యారం సబ్ స్టేషన్ - 8712481612.-సలీం-బయ్యారం లైన్ ఇన్స్పెక్టర్ - 8712481615.

-కొత్తపేట సబ్ స్టేషన్-8712481613.-ఉపేందర్-కొత్తపేట లైన్ ఇన్స్పెక్టర్- 8712481614..కావున పైన పేర్కొన్న సంబంధిత నంబర్ల ఆధారంగా విద్యుత్ శాఖ సమాచారం నిమిత్తం సంప్రదించవచ్చని విద్యుత్ శాఖ బయ్యారం మండల ఏఈ సుమన్ తెలిపారు.

## శ్రీ చైతన్య హై స్కూల్ గ్లోబల్ ఎడ్జ్ క్యాంపస్‌ను సందర్శించిన,ప్రముఖ సామాజిక కార్యకర్త విమలక్క



రామగుండం జూన్ 16, (నిజం న్యూస్) గోదావరిఖని, రామగుండం జూన్ 15, 2025తెలంగాణ రాష్ట్రానికి చెందిన ప్రముఖ ప్రజా గాయకురాలు, సామాజిక కార్యకర్త విమలక్క శ్రీ చైతన్య హై స్కూల్-గ్లోబల్ ఎడ్జ్ క్యాంపస్,సంజయ్ గాంధీ నగర్, గోదావరిఖని ని సందర్శించారుఈ సందర్భంగా..ఆమె మాట్లాడుతూ, గోదావరిఖని వంటి ప్రాంతాల్లో డిజిటల్ తరగతి గదులతో కూడిన ఆధునిక విద్యా వసతులు కల్పిస్తూ, గుణాత్మక విద్యను అందించడంలో పాఠశాల నిర్వహణ అద్భుతంగా పని చేస్తోంది అంటూ ప్రశంసలు కురిపించారు.ఇదే ప్రాంతంలో ఇలా ముందుగా డిజిటల్ తరగతులు అందుబాటులోకి తేవడం అనేది తొలి ప్రయత్నం అని పేర్కొన్నారు.పాఠశాల నిర్వాహకులు మరియు డైరెక్టర్ అమిత్ రెడ్డి ఆధ్వర్యంలో.. విమలక్కని సాదరంగా ఆహ్వానించి, సన్మానించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... విద్యార్థులకు పాఠ్య విద్యతో పాటు,నైతిక విలువలు మరియు క్రమశిక్షణను బోధించాలన్నది స్కూల్స్ బాధ్యతగా పేర్కొన్నారు.ఇవి వారి భవిష్యత్‌ను విజయవంతంగా తీర్చిదిద్దడంలో కీలకపాత్ర పోషిస్తాయని అన్నారు.విమలక్క సందర్శన పాఠశాల విద్యార్థులు మరియు సిబ్బందిలో కొత్త ఉత్సాహాన్ని నింపింది.పాఠశాల గుణాత్మక విద్యను, మానవీయ విలువలతో కూడిన హోలిస్టిక్ స్టిక్ విద్యను అందించేందుకు ముందడుగు వేస్తోంది.

## రానున్న ఎన్నికల్లో బీసీలకు పార్టీ పరంగా కాదు,చట్టబద్ధంగా 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

### - పొలాస నరేందర్ అధ్యక్షులు,బీసీ సాధికారిత సంఘం,ఉమ్మడి కరీంనగర్ జిల్లా



వేములవాడ,జూన్16,(నిజం చెపుతాం) సోమవారం రోజున జరుగనున్న ప్రత్యేక మంత్రుల సమావేశంలోముఖ్యమంత్రి బీసీల సంక్షేమంకై పలు కీలక నిర్ణయాలు గైకోనాలని విజ్ఞప్తి.త్వరలో జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ చట్టబద్ధంగా, శాస్త్రీయంగా ఎన్నికలు జరపాలి.అంతరించి పోతున్న బీసీ కుల చేతి వృత్తులవల్ల చితికి పోతున్న బీసీల బ్రతుకుల భాగుకై ఆర్థిక కార్పొరేషన్లు ఏర్పాటు చేసి అధిక నిధులు కేటాయించాలి.జాబ్ క్యాలెండర్ ఊహల్లోనే కాకుండా,ఎన్నికల మ్యానిఫెస్టో ప్రకారంగా 42 శాతం రిజర్వేషన్లతో బీసీలకు ఉద్యోగాలు కల్పించాలి.విద్యార్థుల ఫీజు బకాయిలను చెల్లించి, జ్యోతిబా పూలే విదేశీ విద్యా నిధి పథకం కోటా పెంచి,రాజీవ్ యువవికాసం పథకంలో ఎంపికైన వారికి నిధులు విడుదల చేయాలి.

## వేములవాడలో 144 సెక్షన్ అమల్లోకి.

### - భాగంగా కూల్చివేతలు

వేములవాడ,జూన్ 16,(నిజం చెపుతాం) ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ పట్టణంలో భద్రతా చర్యలలో భాగంగా జిల్లా అధికారులు,పోలీస్ శాఖ కీలక చర్యలకు శ్రీకారం చుట్టింది. బ్రిడ్జి నుండి వేములవాడ రాజన్న ఆలయం వరకు కూల్చివేతల కార్యక్రమాన్ని శాంతియుతంగా,అడ్డంకులు లేకుండా చేపట్టేందుకు %దీచీూ% సెక్షన్ 163 (3), సెక్షన్ 144 %జౖూజ% అమల్లోకి తీసుకువచ్చారు. ఈ మేరకు జూన్ 16 2025 ఉదయం 6 గంటల నుండి కూల్చివేతల పనులు పూర్తి అయ్యే వరకు ఈ నిబంధనలు ఉంటాయని అధికారులు స్పష్టం చేశారు. కూల్చివేతల ప్రాంతమైన ఆలయ ప్రాంగణం నుండి 100 మీటర్ల పరిధిలో గుమిగూడటం పూర్తిగా నిషేధించబడినట్లు అధికారులు పేర్కొన్నారు. అధికారుల సూచనల మేరకు ప్రజలు సహకరించాలని, శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు పాత్ర పోషించాలని కోరారు.

## ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

### - జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ జూన్, 16, టౌన్ రిపోర్టర్ హెచ్ ప్రవీణ్( నిజాం న్యూస్)ప్రజావాణి ద్వారా వచ్చిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు.సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుండి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, స్థానిక సంస్థల, రెవెన్యు అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టోప్పో, కె.వీరబ్రహ్మాచారీ లతో కలిసి దరఖాస్తులను స్వీకరించారు ఈ సందర్భంగా మహబూబాబాద్ పట్టణానికి చెందిన ఎలేంద్ర తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరారు గార్ల మండలం చిన్నకిష్టాపురం గ్రామానికి చెందిన జ్యోతి తనకు ఉండడానికి ఇల్లు లేదని తనకు ఉన్న ఇంటి స్థలంలో గ్రీన్ మ్యాట్ వేసుకొని ఉంటున్నాని తనకు ఇంతకుముందే ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయినదని ఆన్ లైన్ లో చూపిస్తుందని నాకు ఎటువంటి మంజూరు కాలేదని దయచేసి నా పరిస్థితిని అర్థం చేసుకొని నాకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరారు నెల్లికుదురు మండలం నరసింహులగూడెం గ్రామానికి చెందిన బండారి ఉప్పలయ్య



మరికొంత మంది రైతులు గత సంవత్సరం కురిసిన భారీ వర్షాలకు చెరువు గండ్లు పది తూము దగ్గరలో ఉన్న మత్తడి పూర్తిగా తెగిపోవడంతో దాని క్రింద ఉన్న మా పొలాలలో ఇసుక మేటలు ఏర్పడ్డాయి. ఇంతకు ముందు ఎన్ని మార్లు దరఖాస్తులు ఇచ్చునా ఫలితం లేదని, ఇప్పటికైనా అట్టి ఇసుక మేటలు తొలగించి మత్తడి నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరారు మహబూబాబాద్ మండలం ఆమన్ గల్ గ్రామ శివారు గుండాలగడ్డ తండా వాసులు తాము తండా లో మంచినీటి కోసం ప్రభుత్వ స్థలంలో ఏర్పాటు చేసుకున్న చేతి పంపును, డ్రైనేజీని కొందరు వ్యక్తులు అక్రమంగా ఆక్రమించి ఇంటినిర్మాణం చేపట్టి తండా వాసులకు ఇబ్బందులు కలగచేస్తున్నారని, దాని వల్ల తండా వాసులకు ఇబ్బందులు కలుగుతున్నాయని చేతిపంపు, డ్రైనేజీ యదాస్థితి లో కల్పించి ప్రజల భాదలు తొలగించాలని కోరారు ఈ విధంగా ఈ రోజు నిర్వహించిన ప్రజావాణిలో వివిధ శాఖలకు సంబందించి (97) దరఖాస్తులను వివిధ శాఖ అధికారులకు తగు చర్యలకై ఆదేశించారు ఈ ప్రజావాణి లో డి.ఆర్.డి.ఓ మధుసూధనరాజు, డి.పి.ఓ హరిప్రసాద్, డి.హెచ్.ఓ మరియన్న, బి.సి సంక్షేమ అధికారి నరసింహస్వామి, గ్రౌండ్ వాటర్ అధికారి సురేష్, మైనారిటీ అధికారి శ్రీనివాస రావు, ఎంప్లాయ్ మెంట్ అధికారి రజిత, ఎల్.డి.ఎం సత్యనారాయణ మూర్తి, డి.ఈ.ఓ డాక్టర్ ఎ.రవీందర్,కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్, ఇతర జిల్లా అధికారులు, మండల అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ఎలాంటి పెండింగ్ లేకుండా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టాలి

మహబూబాబాద్ జూన్,16, టౌన్ రిపోర్టర్ హెచ్ ప్రవీణ్ (నిజం న్యూస్)ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకం,విద్యాసంస్థలు, అంగన్వాడి కేంద్రాల నిర్వహణ సీజనల్ వ్యాధుల నివారణ సానిటేషన లపై అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, లతో కలిసి సంబంధిత అధికారులతో "జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్" సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకంలో భాగంగా కొనసాగుతున్న పనులను వేగంగా పూర్తి చేయాలన్నారు, వెరిఫికేషన్, గ్రౌండింగ్ శాంక్షన్ ప్రొసీడింగ్స్ కాపీలు మంజూరు ఇప్పటికే 90% పూర్తి అయ్యిందని బేస్మెంట్ లెవెల్ అయినా వాటికి దశలవారీగా బిల్లులు చెల్లించాలని జూన్ 30 వరకు జిల్లాలో ఎలాంటి పెండింగ్ లేకుండా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టాలని సూచించారు, స్వయం సహాయక మహిళా సంఘాలలో సభ్యురాలుగా ఉన్న వారికి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం బ్యాంకు లింకు రుణాలను మంజూరూ చేయాలని అందుకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు, ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టే ఇందిరమ్మ ఇండ్ల పథకం లో ఎలాంటి జాప్యం లేకుండా సమయానుకూలంగా విధులు నిర్వహించాలని సూచించారు జిల్లాలోని విద్యాసంస్థలు ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ, అంగన్వాడి కేంద్రాలలో తరగతి గదులు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రతిరోజు సానిటేషన్ చేయాలని తరగతి గదులు, డైనింగ్ హాల్, టాయిలెట్స్ తదితర అంశాలపై ప్రత్యేకంగా చర్యలు తీసుకోవాలని అన్నారు, బ్రేక్ ఫాస్ట్, మధ్యాహ్న భోజనం స్నాక్స్, డిన్నర్ పిల్లల స్పందించే ఫుడ్ విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించిన సంబంధిత వారిపై



చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు,నాణ్యమైన , పౌష్టిక, న్యూట్రీషియన్ ఆహార పదార్థాలను అందించాలని సూచించారు అంగన్వాడి కేంద్రాలలో ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ఎగ్ బిర్యానీ అందించాలన్నారు,పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలలో ఏదైనా మౌలిక వసతులు అదనపు తరగతి గదులు టాయిలెట్స్ ఇతర ఏ అవసరాలు ఉన్న నేరుగా సంబంధిత అధికారుల ద్వారా తరద దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు విద్యా సంస్థలలో పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించి షెడ్యూలు ప్రకారము వారి యొక్క ఆరోగ్య వివరములను భద్రపరిచి వారిని గమనిస్తూ ఉండాలని సూచించారు,ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకొని తగినన్ని మందులు సిద్ధంగా ఉంచుకోవాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, హెల్త్ సబ్ సెంటర్స్, లవారీగా అవసరం ఉన్నచోట ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేయాలని అన్నారు ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం వేగంగా చర్యలు తీసుకోవాలని సూచించారు హెల్త్, ఎడ్యుకేషన్, న్యూట్రిషన్ పై మండల ప్రత్యేక అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రతిరోజు ఉదయం సాయంత్రం క్షేత్రస్థాయి పర్యటనలు చేయాలని ఆదేశించారు ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సీఈవో పురుషోత్తం, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, డిసిఒ వెంకటేశ్వర్లు, డిపిఓ హరిప్రసాద్, డీఈవో రవీందర్ రెడ్డి, బీసీ వెల్ఫేర్ అధికారి నరసింహస్వామి, వెల్ఫేర్ అధికారిని ధనమ్మ, వ్యవసాయ అధికారిని విజయనిర్మల, ఆర్ అండ్ బి ఈఈ భీమ్లా నాయక్, గ్రౌండ్ వాటర్ డి డి సురేష్, ఏ డి హెచ్ ఓ మరియన్న, డిఎం సివిల్ సప్లై కృష్ణవేణి, డి వి హెచ్ ఓ డాక్టర్ కిరణ్ కుమార్, ఎన్పిడిసిఎల్ ఎస్ ఈ నరేష్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## డయేరియా నివారణలో క్లోరినేషన్ నీటిని మాత్రమే త్రాగాలి..

ఏటూరునాగారం(ములుగు) జూన్16 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయముబిములుగు.తెలంగాణ రాష్ట్రం కుటుంబ సంక్షేమ మరియు ఎన్హెచ్ఎం డైరెక్టర్ కమిషనర్ హైదరాబాద్ ఆదేశానుసారము ,ఈరోజు జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో" స్టాప్ డయేరియా క్యాంపియన్‌బి2025"మీద డిస్టిక్ టాస్క్ ఫోర్స్ మీటింగ్ జరిగింది. ఈ డిస్టిక్ టాస్క్ ఫోర్స్ మీటింగ్ ఉద్దేశించి జిల్లా అడిషనల్ కలెక్టర్( రెవెన్యూ) మహేందర్ జి మాట్లాడుతూ, డయేరియాతో ఏ ఒక్క పిల్లవాడు మరణించకూడదని, వర్షాకాలంలో త్రాగునీరు కలుషితమయ్యే అవకాశం ఉన్నందున క్లోరినేషన్ చేసిన నీటిని గ్రామాలలో సరఫరా చేస్తే డయేరియా నివారించవచ్చని, డయేరియా కంట్రోల్ ముందస్తు చర్యలపై, గ్రామాలలో అవగాహన కల్పించాలని వైద్య శాఖను కోరుతూ, వైద్య ఆరోగ్యశాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ , పంచాయతీరాజ్ శాఖ విద్యాశాఖ, రూరల్ డెవలప్మెంట్, మిషన్ భగీరథ శాఖలు సమన్వయంతో పనిచేసే ములుగు జిల్లాలో డయేరియాతో మరణాలు సంభవించకుండా అరికట్టాలని సూచించారు. వైద్య ఆరోగ్యశాఖ 0-5 సంవత్సరాలున్న ప్రతి ఇంటిలో ఓ ఆర్ ఎస్ మరియు జింక్ టాబ్లెట్ లను అందుబాటులో ఉంచాలని, పాఠశాలల విద్యార్థులకు హ్యాండ్ వాషి పై డీమాన్స్ట్రేషన్ చేసి విద్యార్థులకు అవగాహన కల్పించాలని, వ్యక్తిగత పరిశుభ్రతకూ అలవాటు పడే విధంగా విద్యార్థులను తయారు చేయాలని





విద్యాశాఖకు సూచించారు. అంగన్వాడి సెంటర్లలో వి హెచ్ యన్ డి కి, వచ్చే గర్భిణీ స్త్రీలకు పాలిచ్చు తల్లులకు డయేరియా నియంత్రణకు ముందస్తు తీసుకోవలసిన చర్యలు, వేడి చల్లార్చిన నీటిని పిల్లలకు తాగించాలని ,వేడివేడి ఆహార పదార్థాలను తీసుకోవాలని, ఆహార పదార్థాలపై మూతలు పెట్టుకోవాలని, మరుగుదొడ్లనే ఉపయోగించుకోవాలని వ్యక్తిగత పరిశుభ్రత కలిగి ఉండాలని మొదలగు విషయాలపై అవగాహనను పెంపొందిస్తే, స్టాప్ డయేరియా క్యాంపెయిన్‌బి 2025 ను విజయవంతము చేయవచ్చునని జిల్లా శిశు ఆరోగ్యము మరియు వ్యాధి నిరోధక టీకాల నియంత్రణ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ .రణధీర్ వివరించారు. వైద్య ఆరోగ్య శాఖలోని ఆరోగ్య కార్యకర్తలు మరియు ఆశా కార్యకర్తలు ఇంటింటి సందర్శన కావించి వ్యక్తిగతంగా ప్రతి ఒక్కరికి అవగాహన కల్పిస్తున్నామని వివరించారు. పాఠశాలల్లో మరియు అంగన్వాడి సెంటర్లలో ఆశ్రమ స్కూళ్లలో, ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలలలో, ఉచిత వైద్య క్యాంపులను నిర్వహిస్తూ, ఆరోగ్య సూత్రాలపై అవగాహనను పెంపొందిస్తున్నామని, అలాగే ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లలో ,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మరియు పాఠశాలల్లో ఓ ఆర్ ఎస్ జింక్ కార్నర్లను ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డెమో సంపత్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పూర్ణ సంపత్ రావు జిల్లా లైన్ డిపార్ట్మెంట్ అధికారులు పాల్గొన్నారు.

## జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో అంతర్జాతీయ యోగా దినోత్సవ పోస్టర్ ఆవిష్కరణ

మహబూబాబాద్, జూన్.16, టౌన్ రిపోర్టర్ హెచ్ ప్రవీణ్ (నిజం న్యూస్) జూన్ 21న 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం వన్ ఎర్త్ వన్ హెల్త్ ఘనంగా నిర్వహించబడనుందని దేశవ్యాప్తంగా లక్షల మంది ప్రజలు యోగా సాధనలో పాల్గొని ఆరోగ్యవంతమైన జీవనశైలికి ప్రాధాన్యం ఇవ్వాలని జిల్లా వైద్యాధికారి డా.రవి రాథోడ్ అన్నారు సోమవారం జిల్లా ఐ.డి.ఓ.సి లోని వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో జూన్ 21 న అంతర్జాతీయ యోగా దినోత్సవ పోస్టర్ ను లిజిల్లా వైద్యాధికారి డా.రవి రాథోడ్ సంబంధిత అధికారులతో కలిసి ఆవిష్కరించారు ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ జిల్లా వైద్య %డ% ఆరోగ్యశాఖ పౌరులందరిని యోగా సాధనలో భాగస్వామ్యం కావాలని, దినసరి ఆచరణలో యోగా ద్వారా ఆరోగ్య పరిరక్షణకు కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో



ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సారంగం, డాక్టర్ శ్రవణ్ కుమార్, డాక్టర్ విజయ్ కుమార్, డిప్యూటీ ఓకే ప్రసాద్ కె.వి.రాజు సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ సిసి అనిల్ కుమార్,డిపిఓ నీలోహన, డిపిఎం ఆయుష్, శ్రవణ్ కుమార్ యోగ ఇన్స్పెక్టర్ కమల్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న సేవలోఎస్సి ఎస్టీ సంక్షేమ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్





**- మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు ప్రభుత్వ విప్, జిల్లా కలెక్టర్ ఘన స్వాగతం**

వేములవాడ,జూన్ 16,(నిజం చెపుతాం)రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, దివ్యాంగులు, ట్రాన్స్ జెండర్స్, వయోవృద్ధుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా స్వాగతం పలికారు. మంత్రి ఆదివారం వేములవాడ ఆలయానికి విచ్చేయగా.. విప్, కలెక్టర్ ఆయనకు పుష్పగుచ్ఛం అందజేశారు. మంత్రి వేములవాడలో ఆదివారం రాత్రి బస చేసి సోమవారం ఉదయం శ్రీ రాజరాజేశ్వరస్వామి వారిని దర్శించుకోనున్నారు. ఇక్కడ అదనపు ఎస్పీ చంద్రయ్య, వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, ఇన్చార్జి ఈవో, ఎస్ డి సి రాధాబాయి, సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లు, స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు ఉన్నారు.మంత్రి అడ్లూరి లక్ష్మణ్ విప్ ఆది శ్రీనివాస్ లకు ఆలయ సంప్రదాయం ప్రకారం అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికినారు.స్వామి వారికి కోడెమొక్కు చెల్లించుకొన్న అనంతరం స్వామి వారికి అభిషేకం నిర్వహించారు.కల్యాణ మండపం లో మంత్రి ,విప్ లకు ఆలయ అర్చకులు వేదోక్త ఆశీర్వదించిన అనంతరం ఆలయ ఈఓ రాధ బాయ్ శేష్ వస్త్రం అందించి లడ్డుప్రసాదం తో పాటుగా స్వామి వారి చిత్రపటం ను అందజేశారు.

# అనుమతులు లేని పాఠశాలలను మూసి వేయాలి


**- అనుమతులు లేని పాఠశాలలను మూసి వేయాలిభీమ్ ఆర్మీ జిల్లా అధ్యక్షుడు దొబ్బల ప్రవీణ్ కుమార్:**



రాజన్న సిరిసిల్ల జిల్లా, జూన్16, (నిజం చెపుతాం)అనుమతులు లేని ప్రైవేట్ పాఠశాలలు మూసివేయాలని భీమ్ ఆర్మీ జిల్లా అధ్యక్షుడు దొబ్బల ప్రవీణ్ కుమార్ బహుజన సేన జిల్లా అధ్యక్షుడు జింక శ్రీధర్ లు రాజన్న సిరిసిల్ల విద్యాధికారికి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ప్రతి సంవత్సరం ఎలాంటి అనుమతులు లేకుండా పుట్టగొడుగుల ప్రైవేటు పాఠశాల పుట్టుకొస్తున్న అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని అన్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలలకు తోక పేర్లు, ఒలంపియాడ్, కాన్సెప్ట్ డిజి ,సీబీఎస్సీ, టెక్నో వంటి పేర్లను తగిలించుకొని విద్యార్థి తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని, ప్రవేట్ స్కూల్ యాజమాన్యాలు వ్యాపారమే ధ్యేయంగా ఇష్టాను సారంగా వ్యవహరిస్తూన్న ఎంఇఓ ల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుంది అని అన్నారు. పుస్తకాలను వేల రూపాయలకు అమ్ముకుంటున్నారని, ఇంత జరుగుతున్న అధికారులు చూసి చూడనట్టు ఉండడం బాధాకరమని, వెంటనే నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్నటువంటి ప్రైవేట్ పాఠశాలలను అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలను సీజ్ చేయాలని డిమాండు చేశారు. లేని పక్షంలో అనుమతులు లేని పాఠశాలల ముందు ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు హరీష్, రంజిత్, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో పాల్గొని వినతులు స్వీకరించిన ఎమ్మెల్యే మేఘా రెడ్డి






ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జూన్ 16 (నిజం చెపుతాం) వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి సోమవారం వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ప్రజా వినతులను స్వీకరించారు.ప్రజావాణికి వచ్చే ప్రజా వినుతులను అధికారులు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆయన సూచించారు.ప్రభుత్వ పథకాల అమలులో అధికారులు నిర్లక్ష్యం వహించరాదని నిజమైన లబ్ధిదారులను గుర్తించి పథకాల ఫలాలను అందించేందుకు కృషి చేయాలి అన్నారు.ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, గృహ జ్యోతి, లాంటి పథకాలలో అర్హులైన లబ్ధిదారులకు అందరికి లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.

# మహాత్ములు లోక కల్యాణం కోసమే పుడతారు






**- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జూన్ 16 (నిజం చెపుతాం)మహాత్ములు లోక కల్యాణం కోసమే పుడతారని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.శ్రీ ఆది జగద్గురు పంచాచార్య యుగమానోత్సవము మరియు శ్రీ మహాత్మా బసవేశ్వర జయంతోత్సవ కార్యక్రమం బూత్పూర్ రోడ్ లోని వాసవి కళ్యాణ మండపం లో జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాశీ, ఉజ్జయిని ప్రాంతాల నుంచి వచ్చిన పీఠాధిపతులను దర్శించుకోవడం సంతోషంగా ఉందన్నారు. పట్టణంలోని ప్రజలు పీఠాధిపతులను దర్శించుకొని వారు ఇచ్చే సందేశాలను,వారి ఆశీస్సులు పొందాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం ప్రొఫెసర్ ఆర్ చంద్రశేఖర్ రెడ్డి రచించినహిస్టారికల్ అనాలసిస్ శ్రీశైలం హాస్ ఏ శాక్రిడ్ సెంటర్ అనే పుస్తకాన్ని ఆయన పీఠాధిపతులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం పీఠాధిపతుల చేత ఎమ్మెల్యే ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, జె పి ఎన్ సి చైర్మన్ కె యస్ రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ యోగా డే కు జాయింట్ కలెక్టర్ కు ఆహ్వానం..

**- ముఖ్యఅతిథిగా జాయింట్ కలెక్టర్**
**- పతాంజలి యువ ప్రబారి శ్రీను నాయక్ ఆధ్వర్యంలో**
**- పతాంజలి రేవల్లి మండల కమిటీ**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జూన్ 16 (నిజం చెపుతాం)రేవల్లి మండలంలోని అన్ని గ్రామాలు నుంచి తేదీ 19.06.2025. రోజున నాగపూర్ గ్రామంలో గల గ్రామీణ శిక్షణ కేంద్రం ఆవరణలో యోగా కార్యక్రమం నిర్వహించుటకు అన్ని గ్రామాలు తిరిగి ప్రచారం చేసాము. నాగపూర్ గ్రామంలో దాదాపు 1000 మంది నుండి 1500 మందితో ఈ కార్యక్రమం నిర్వహించ తలపెట్టినం. కావున మీరు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వస్తూ అన్ని విభాగాల వారికి ఈ కార్యక్రమం బాధ్యతలను అధికారికంగా మీ అనుమతితో నిర్వహించవలసినదిగా మిమ్మల్ని సవినయంగా వేడుకుంటున్నాం. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పాపులు, మాజీ ఎంపిటిసి శ్రీశైలం, రాములు, శ్రీను నాయక్ పాల్గొన్నారు.

# సన్న రకం వడ్లు పండించే విధంగా రైతు నేస్తం కార్యక్రమం

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జూన్ 16 (నిజం చెపుతాం)ఈ యాసంగి సీజన్ లో ఉమ్మడి జిల్లాలోనే అత్యధికంగా వరి కొనుగోలు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు.సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా పౌరసరఫరాల శాఖ, పి డి ఆర్ డి ఓ మార్కెటింగ్ కోపరేటివ్ అధికారులతో వరి కొనుగోలుపై సమీక్షా సమావేశం నిర్వహించారు. వనపర్తి జిల్లాలో మునుపెన్నడు లేని విధంగా ఈ యాసంగిలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా లోనే గరిష్టంగా 2,77,461 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం గొప్ప విషయమని, ఇందులో పాలుపంచుకున్న అధికారులు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్ లను ప్రతి ఒక్కరిని అభినందించారు.ఈసారి కొనుగోలు విషయంలో ఎదురైన సమస్యలను రాబోయే రోజుల్లో పునరావృతం కాకుండా ఇప్పటి నుంచే వచ్చే సీజన్ కు శిక్షణలు ఇచ్చి సమాయత్తం కావాలని ఆదేశించారు. ముఖ్యంగా కొనుగోలు నిర్వహణలో సరిగ్గా పనిచేయని కొనుగోలు కేంద్రాలను గుర్తించి వాటి స్థానంలో ఇతరులను నియమించే విధంగా చూడాలన్నారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులను, ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లను, రైతులను శిక్షణ ఇవ్వాలని సూచించారు. జిల్లాకు అవసరమైన మేరకు ప్యాడి క్లీనర్ లు కొనుగోలు చేసి సిద్ధంగా పెట్టాలని మార్కెటింగ్ అధికారిని ఆదేశించారు. ప్యాడి క్లీనర్ లు పెట్టిన చోట రైతుల నుంచి క్వింటాలుకు ఒక కిలో కూడా తరుగు తీయలేదని ఈ విషయాన్ని రైతులకు అర్థమయ్యే విధంగా వివరించాలని సూచించారు.ఈ యాసంగిలో 43,319 మంది రైతుల నుండి 2, 77,461 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించడం జరిగింది. ఇందుకు గాను రూ. 554 కోట్ల రూపాయలు రైతుల ఖాతాలో డబ్బులు జమ చేయడం జరిగిందన్నారు.జిల్లాలో రైతులు వరి పంటకు బదులు ప్రత్యామ్నాయ పంటల వైపు దృష్టి సారించే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని ఒకవేళ వరి పంట సాగు చేస్తాము అంటే అది సన్న రకం ధాన్యం మాత్రమే సాగు చేసే విధంగా రైతు నేస్తం కార్యక్రమం ద్వారా అవగాహన కల్పించాలని సూచించారు.2023-24 తో పాటు యాసంగి ధాన్యం మిల్లింగ్ చేసి ఎఫ్ సీ ఐ కి అందించే విధంగా మిల్లర్ల పై వత్తిడి తీసుకురావాలని సివిల్ సప్లై అధికారులను ఆదేశించారు.పెండింగ్ బకాయిలు జులై మాసం చివరి వరకు పూర్తి చేసే విధంగా చూడాలని అదేవిధంగా ఇప్పుడు ఇచ్చిన ధాన్యాన్ని రాత్రి పగలు మిల్లింగ్ చేసి సకాలంలో ధాన్యం అప్పగించే విధంగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎట్టిపరిస్థితుల్లోను ఉదాసీనతకు అవకాశం ఇవ్వవద్దని హెచ్చరించారు.అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, పిడి డిఆర్డిఓ ఉమా దేవి, కో ఆపరేటివ్ అధికారి బి. రాణి, మార్కెటింగ్ అధికారి స్వరణ్ సింగ్, సివిల్ సప్లై అధికారి డి.యం జగన్మోహన్, బాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు పంపిణీ చెయ్యాలి



**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జూన్ 16 (నిజం చెపుతాం)సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో విద్యా శాఖ అధికారులు, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులతో పాఠ్య పుస్తకాలు, ఏకరూప దుస్తుల పంపిణీ పై సమీక్ష నిర్వహించారు. ఈరోజు వరకు ఎంతమంది విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు అందించారు, ఎంతమంది విద్యార్థులకు ఏకరూప దుస్తులు అందించారు అనే వివరాల పై సమీక్ష నిర్వహించారు.జిల్లాలో అన్ని తరగతులకు కలిపి 1,25,983 పాఠ్య పుస్తకాలు వచ్చాయని, వాటిలో ఇప్పటి వరకు 48,011 మంది విద్యార్థులకు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఏక రూప దుస్తులు పి.డి డి ఆర్ డి ఓ, మెప్మా నుండి 34,665 వచ్చాయని, అందులో మొదటి విడతగా ఒక జత దుస్తులు 12,737 మంది విద్యార్థులకు దుస్తులు అందించినట్లు జిల్లా విద్యా శాఖ అధికారి వివరించారు విద్యార్థులు పాఠశాలకు హాజరు కాగానే పుస్తకాలు, దుస్తులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.స్పందించిన కలెక్టర్ పాఠశాల వారిగా నిర్ణిత ప్రొఫార్మలో పూర్తి నివేదికను ఇవ్వాలని విద్యా శాఖ అధికారిని ఆదేశించారు.పదవ తరగతిలో ప్రవేశించిన విద్యార్థులకు మ్యాథమాటిక్ సబ్జెక్టులో విద్యా సామర్థ్య పరీక్ష నిర్వహించేందుకు ప్రణాళికలు పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యార్థుల విద్యా సామర్థ్యం తెలుసుకునేందుకు మ్యాథమాటిక్ సబ్జెక్టు ఫోరమ్ అధ్యాపకుల ద్వారా ప్రత్యేకంగా రూపొందించిన ప్రశ్న పత్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. నాలుగు సెట్ల ప్రశ్న పత్రం తయారు చేయాలని, ఈ వారంలో పరీక్షల నిర్వహణ మార్కులు ప్రకటించడం పూర్తి చేసి పరీక్షలో కనీస మార్కులు సంపాందించని విద్యార్థులకు నెల రోజుల పాటు ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించాలని ఆదేశించారు. పరీక్ష చాలా పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. ఈ విద్యా సంవత్సరంలో జిల్లా నుండి ఏ ఒక్క విద్యార్థి మేథమాటిక్ సబ్జెక్ట్ లో ఫెయిల్ కావడానికి వీలులేదని ఆదేశించారు.జిల్లా విద్యాశాఖ అధికారి మహమ్మద్ అబ్దుల్ ఘని, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ఎగ్జామ్స్ గణేష్, పి డి ఆర్ డి ఓ ఉమాదేవి, సి.యం.ఓ యుగంధర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# భాధితుల సమస్యల పరిష్కారించాలి





**- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జూన్ 16 (నిజం చెపుతాం)ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా నేడు జిల్లా పోలీసు కార్యాలయానికి వివిధ రకాల సమస్యలతో వచ్చిన 18 మంది భాదితుల సమస్యలను జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ అడిగి తెలుసుకున్నారు. భాధితుల సమస్యల సత్వర పరిష్కారానికి సంబంధిత అధికారులు తక్షణమే విచారణ చేపట్టి బాధితులకు న్యాయం చేకూర్చాలని ఆదేశించారు. జిల్లాలోని పలు పోలీస్టేషన్లలో నమోదైన కేసుల విచారణలో జాప్యం జరగకుండా వీలైనంత త్వరగా పరిష్కరించి బాధితులకు న్యాయం చేకూర్చాలని అధికారులకు ఎస్పీ దేశించారు.ప్రజావాణిలో మొత్తం 18 ఫిర్యాదులు 09,భూ ఫిర్యాదులు 07, పరస్పర గొడవలు 02, భార్యాభర్తలకు సంబంధించిన ఫిర్యాదులు వున్నాయి.

# తల్లిదండ్రులు,మహిళల పట్ల గౌరవప్రదంగా మెలగాలి






**- వి.రజని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి,సీనియర్ సివిల్ జడ్జ్**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జూన్ 16 (నిజం చెపుతాం)తల్లిదండ్రులు, మహిళల పట్ల గౌరవప్రదంగా మెలగాలి అని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ న్యాయమూర్తి వి రజని అన్నారు సోమవారం వనపర్తి జిల్లా పట్టణ ప్రాంగణంలోని శ్రీకృష్ణదేవరాయ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో కళాశాల సిబ్బందికి చట్టాలపై అవగాహన సదస్సు జరిగింది ఈ సదస్సులో ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పని ప్రదేశాలలో మహిళల రక్షణ కోసం కచ్చితంగా నలుగురితో కూడిన ఇంటర్నల్ కంప్లైంట్ కమిటీలను ఏర్పాటు చేయాలని సూచించారు నలుగురిలో ఇద్దరు మహిళలు ఉండాలని మరియు ఈ కమిటీలో సంస్థలోని సీనియర్ మహిళ ప్రిసైడింగ్ ఆఫీసర్ గా నియమించబడుతారు ఏ మహిళ అయినా లైంగికంగా వేధించబడితే ఈ కమిటీ లో ఫిర్యాదు చేస్తే నిజానిజాలు పరిశీలించి వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటుంది బాధితురాలు యొక్క సమాచారాన్ని గోప్యంగా ఉంచుతారు కావున పని ప్రదేశాలలో లైంగికంగా వేధించబడిన మహిళలు ధైర్యంగా కార్యాలయంలో ఉన్న ఇంటర్నల్ కంప్లైంట్ కమిటీ లో ఫిర్యాదు చేయవచ్చు. అదేవిధంగా జూన్ 15 రోజు ఉన్న వరల్డ్ ఎల్డర్ అబ్యూస్ అవేర్నెస్ డే సందర్భంగా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో వనపర్తి పట్టణంలోని చాముండేశ్వరి మాత నిత్య అన్నదాన వృద్ధాశ్రమంలో కార్యదర్శి మాట్లాడుతూ. సీనియర్ సిటిజన్ యాక్ట్ గురించి వివరిస్తూ తల్లిదండ్రులను నిరాశ్రయులను చేస్తే సంతానం కు ఇచ్చిన ఆస్తిని మళ్లీ తల్లిదండ్రులకు అప్పగించే వెసులుబాటు ఉంటుందని తెలియజేశారు. నిరాశ్రయులుగా మారిన వృద్ధులకు సలహాలను సూచనలను ఇచ్చారు.ఉచిత న్యాయ సేవలు అందిస్తుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ జి ఉత్తరయ్య కళాశాల ప్రధానోపాధ్యాయులు బి. జగన్ కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థినిలకు ట్రాఫిక్ నిబంధనలపై పోలీసుల అవగాహన

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) జూన్ 16:- విద్యార్థులకు కాకినాడ ట్రాఫిక్ పోలీసులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. నిబంధనలను అతిక్రమించరాదని అట్టి వారిపై చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ వన్ సీఐ ఎన్ రమేష్ విద్యార్థులకు తెలియజేశారు. సోమవారం కాకినాడ జగన్నాధపురంలో ఉన్న ఏవీస్ సత్య దేవి ప్రభుత్వ జూనియర్ మహిళా కళాశాలలో విద్యార్థినిలకు ట్రాఫిక్ రూల్స్ %ఽ% రెగ్యులేషన్, హెల్మెట్ వాడకం, ఈవిటీజింగ్, సైబర్ నేరాల గురించి కాకినాడ ట్రాఫిక్ పోలీసులు అవగాహన కల్పించారు. ట్రాఫిక్ అవగాహనలో భాగంగా మోటార్ సైకిల్స్ నడిపే ప్రతి ఒక్కరు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని, ట్రిపుల్ రైడింగ్, బైక్ స్టంట్స్, మైనర్ డ్రైవింగ్ వలన ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని వివరించారు. సెల్ ఫోన్ నడుపుతూ వాహనం, అతివేగంతో నడపరాదని సిఐ రమేష్ సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కాకినాడ ట్రాఫిక్ 2 ఇన్స్పెక్టర్ డి రామారావు, ట్రాఫిక్ ఎస్ఐ, పిసిహెచ్ కిషోర్ కుమార్, ట్రాఫిక్ సిబ్బంది, అధ్యాపక బృందం పాల్గొన్నారు.



# పదవి బాధ్యతలు స్వీకరించిన స్టేట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫిషరీస్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ - ఎస్. అంజలి.

కాకినాడ, జూన్ 16 (నిజం ప్రతినిధి):ఈ సందర్భంగా అంజలి, ప్రిన్సిపాల్ మాట్లాడుతూ రైతులకు మేలు జరిగే విధంగా ఆక్వా ల్యాబులను నిర్వహించి పిసిఆర్ పరీక్షలు, మేత నాణ్యత పరీక్షలు, నీటి నాణ్యత పరీక్షలు, మైక్రో బయాలజీ పరీక్షలు మొదలైన సేవలు రైతులకు మరింత దగ్గరగా తీసుకుని వెళ్లటకు అన్ని రకాల చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. మొబైల్ ల్యాబ్ సేవలు రైతుల చెంతకు వద్దకు అందించడం జరుగుతుందని చెప్పారు. మన రైతులు ఉత్పత్తి చేసిన రొయ్యలు అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఉండేటట్లు ఎల్పి ఎం ఎస్, జి సి ఎం ఎస్ ల్యాబ్ ద్వారా పటిష్టమైన చర్యలు తీసుకొనుట జరుగుతుందని, నిషేధించిన యాంటీబయోటెక్స్ లేని రొయ్యల ఉత్పత్తి లక్ష్యంగా



పనిచేయుట జరుగుతుందని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆక్వారైతులందరూ ప్రభుత్వ ల్యాబ్ సర్వీసులు పూర్తిగా వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బోటు డ్రైవర్లకు సంబంధించిన శిక్షణా కార్యక్రమం అనగా ఇంజన్ రిపేరు నిర్వహణ, బోటు నడుపుట,నావిగేషన్ సీమాన్ షిప్, వలల తయారీ రిపేరు, సముద్రంలో చేపల వేట మొదలగు అంశాలపై ఒక సంవత్సరం పాటు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన 30% జి వి ఏ లక్ష్యాలు సాధించుటలో క్షేత్రస్థాయి సిబ్బందికి కెపాసిటీ బిల్డింగ్ చేయుట ద్వారా తమ ఇన్స్టిట్యూట్ పాత్ర ఉంటుందని తెలియజేశారు.

# ప్రగతి విజ్ఞాన్ పాఠశాలను ప్రారంభించిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జూన్ 16 (నిజం చెపుతాం) జగిత్యాల మండలం పొలాస గ్రామంలోని ప్రగతి విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలను సోమవారం తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత రిబ్బన్ కట్ చేసి సరస్వతి దేవి చిత్రపటానికి ప్రత్యేక పూజలు పాఠశాలను ప్రారంభించారు..అనంతరం ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ పిల్లలకు అత్యాధునిక విద్య అందించాని కర స్పాండెంట్ కొలిచాల శ్రీకాంత్ శర్మ మరియు ఉ పాధ్యాయులకు సూచించారు..పాఠశాల ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్సీ కవిత ని కరస్పాండెంట్ శ్రీకాంత్ శర్మ వారి కుటుంబ సభ్యులు పూల బొకే మెమోంటో అందించి శాలువాలతో ఘనంగా సన్మానించారు..ఈ కార్యక్రమంలో.జడ్పీ మాజీ చైర్మన్ దావా వసంత సురేష్, గనవేని మల్లేష్ యాదవ్,సత్య నారాయణ, పాలేపు వెంకటేశ్వర్లు, శ్రీధర రాజ శేఖర్, బొడ్డుల పోచ మల్లయ్య, రాము శర్మ, రాధ కృష్ణ, రాఘవ శర్మ శీలం ప్రియాంక ప్రవీణ్ కొలముల శారదా రమణ తదితరులు పాల్గొన్నారు.



# తల్లికివందనం అందని వారు సచివాలయంలో గ్రీవెన్స్ పెట్టుకోవచ్చు:-ఎంపిడీవో శ్రీనివాస్

నిజం చెపుతాం న్యూస్ బిక్కవోలు ప్రతినిధి ప్రతినిధి జూన్ 16: తూర్పుగోదావరిజిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండల ఎంపిడీవో శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన తల్లికి వందనం పథకం చాలామంది లబ్ధిదారులకు లబ్ది చెకూరిందని,ఇంకా అర్హతలు ఉండి నగదు అకౌంట్లులో జమ కాకపోతే సచివాలయంలో వెల్ఫేర్ అసిస్టెంట్ల దగ్గర జాబితా ఉంటుందని అందులో చెక్ చేసుకుని డిపి లాగిన్ ఎమ్ డి ఎమ్ ద్వారా గ్రీవెన్ (ఆర్జీ)పెట్టుకోవచ్చుని తద్వారా అర్హతలు ఉంటే పథకం ఖచ్చితంగా వస్తుందని,ఇంక ఎవరికైన అన్ని ప్రభుత్వం పెట్టిన అన్ని అర్హతలు ఉండి పథకం రాకపోతే సచివాలయాలులో గ్రీవెన్స్ పెట్టుకోవడం ద్వారా లబ్ది పొందవచ్చుని ఆయన తెలియజేసారు.




# విద్య ద్వారానే పెను మార్పులు

**- సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ**

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) జూన్ 16: -విజ్ఞానంతో కూడిన విద్యను అభ్యసించడం ద్వారానే దేశంలో పెను విప్లవాత్మక మార్పులు వస్తాయని సిబిఐ విశ్రాంత జేడీ వివి లక్ష్మీనారాయణ అన్నారు. విలువలతో కూడిన విద్యుత్ అభ్యసించడం ద్వారా వారు దేశాభివృద్ధితో పాటుగా దేశ నిర్మాణానికి కూడా ఎంతో ఉపయోగపడతారని చెప్పారు. అందుకే బలమైన పునాదితో కూడిన విద్య చాలా అవసరమని జేడీ చెప్పారు. సోమవారం కాకినాడ గాంధీ నగర్లో ఉన్న భారతీయ విద్యా భవన్కు చెందిన బాల వాటిక అనే కేంద్ర పాఠ్యాంశంతో కూడిన పాఠశాలను జేడీ ప్రారంభించారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ విద్యతోనే సమాజంలోనూ ఎంతో మార్పు వస్తుందన్నారు. భారతీయ విద్యా భవన్ దేశ విదేశాల్లో ఎంతోమందికి ఉన్నతమైన విద్యను అందించి వారిలో వృత్తి శిక్షణ, నైపుణ్యాభివృద్ధిని పెంచి దేశ నిర్మాణానికి ఎంతో విలువైన కూడిన విద్యను విద్యార్థులకు అందిస్తోందన్నారు. ఈ పాఠశాలలో విజ్ఞానంతో పాటుగా కళలు, పరిజ్ఞానం వంటి పునాది నుంచే నేర్పుతారని జేడీ చెప్పారు. ఎంతో అనుభవం ఉన్న వారంతా మంచి విద్యను అందించాలని లక్ష్యంతో భారతీయ విద్యా భవన్ బాల ఆధ్వర్యంలో బాల వాటిక (ప్రీస్కూల్) ప్రారంభించి మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. ఈ పాఠశాలలో విద్యను అభ్యసించే వారికి ఉన్నత విలువలతో చదువు చెప్పి వారిని ఉన్నత స్థితికి తీసుకెళ్లడమే లక్ష్యంగా తామంతా పనిచేస్తామని ఆశ్రమ పాఠశాల మాజీ చైర్మన్ డివి కృష్ణంరాజు తెలిపారు. ఈ సమావేశంలో పి రఘుపతి రాజు, యు విశ్వనాథరాజు పెద్దాపురం మున్సిపల్ మాజీ చైర్మన్ రాజా సూరిబాబు రాజు తదితరులు పాల్గొన్నారు.



# ఆడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ గా బాధ్యతలు చేపట్టిన వి.నాగేంద్ర ప్రసాద్

నిజం చెపుతాం న్యూస్ బిక్కవోలు ప్రతినిధి జూన్ 16 తూర్పుగోదావరి బిక్కవోలు మండలం :బిక్కవోలు మండల ప్రజాపరిషత్ నూతన ఆడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ గా సోమవారం పదవి బాధ్యతలు చేపట్టిన వి.నాగేంద్ర ప్రసాద్.ఈయన గతంలో మండపేట ప్రజాపరిషత్ కార్యలయంలో పని చేసి బదిలీ పై బిక్కవోలు కు వచ్చారు.నూతనంగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఎంపిడివో శ్రీనివాస్ అధ్వర్యంలో ఎంపిపి తేతలి సుమను ప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిసారు.ఈసందర్భంగా ప్రసాద్ కు తోటి సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేసారు.




# నీట్ పరీక్షల్లో ఆకాష్ విద్యార్థులకు టాప్ ర్యాంకులు




కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు)జూన్ 16:-ఇటీవల విడుదలైన నీట్ 2025 ఫలితాల్లో వైద్య కోర్సుల్లో చేరేందుకు అర్హత సాధించిన ర్యాంకర్లను ఆకాష్ యాజమాన్యం ఘనంగా సత్కరించింది. ఈ మేరకు సోమవారం ఆకాష్ సంస్థ కార్యాలయంలో నిర్వహించిన అభినందన సభలో బ్రాంచ్ మేనేజర్ సూర్య భాస్కర్, అకాడమిక్ హెడ్ మని శేఖర్, ఫణి కుమార్లు మాట్లాడారు. దేశవ్యాప్తంగా లక్షలాదిమంది పోటీపడిన నీట్ 2025 ఫలితాలలో ఆకాష్ విద్యార్థులు మొదటి 10 లో 2,3,5,9,10 ర్యాంకులను కైవసం చేసుకున్నారని తెలిపారు. అదేవిధంగా ఉభయ తెలుగు రాష్ట్రాలలో ఉత్తమ ర్యాంకుగా ఆల్ ఇండియా ర్యాంక్ 297 నిఖిల్ సాయి కాకినాడ బ్రాంచ్ కు చెందిన విద్యార్థిగా ఆకాష్ ప్రతిష్టను పెంపొందింప చేశాదని చెప్పారు. దాంతోపాటు కాకినాడకు చెందిన కర్రి లాస్య శ్రీరెడ్డి 982వ ర్యాంక్, అదేవిధంగా తెలుగు రాష్ట్రాలకు చెందిన ఎం కునాల్ 479, రుత్విక్ జోష్ 557, తేజేశ్వర్ కృష్ణ మూర్తి 620వ ర్యాంకు సాధించినట్లు ప్రకటించారు. అలాగే కాకినాడ హర్షత 5513, తేజస్వి సత్య 6646, ఆరుని బెహరా 10420, దీప్తి సాయి 17838 ర్యాంక్లు పొందారు. ర్యాంకులు సాధించడం ద్వారా వివిధ మెడికల్ కళాశాలలో సీట్లు పొందేందుకు అర్హత సాధించారని వారు వెల్లడించారు. అనంతరం ర్యాంకులు సాధించిన విద్యార్థులను మెమొంటోలతో అభినందించారు. విద్యార్థుల పట్ల స్థాయి శ్రద్ధ చూపుతూ వారు ర్యాంకులు సాధించే దిశలో సిబ్బంది చేసిన కృషిని చీఫ్ అకాడమిక్ హెడ్ %ఽ% బిజినెస్ హెడ్ దీరజ్ మిశ్రా, స్టేట్ హెడ్ ఆర్విఎస్ నారాయణమూర్తి, సంస్థ ఫ్యాకల్టీ సభ్యులను అభినందించారు.

# అలయన్స్ శరవణ కొత్త బృందం పదవీ ప్రమాణ స్వీకారం...

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) జూన్ 16: - అలయన్స్ క్లబ్ కాకినాడ శరవణ ఆధ్వర్యంలో కొత్త బృందం పదవి స్వీకార వేడుక, కొత్త సభ్యుల ప్రమాణ స్వీకారం ఆదివారం రాత్రి కాస్మోపాలిటన్ క్లబ్లో ఘనంగా జరిగింది. కొత్తగా చేరిన సభ్యులకు ప్రమాణ స్వీకారం అసోసియేషన్ ఆఫ్ అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ జిల్లా 106 - మొదటి ఉప జిల్లా గవర్నర్ కెవివి సత్యనారాయణ నిర్వహించారు. మొత్తం 12 మంది కొత్త సభ్యులు క్లబ్లో చేరారు. అలయన్స్ క్లబ్ శరవణ పలు ప్రజాహిత కార్యక్రమాలు నిర్వహిస్తూ, ఐక్యతతో సేవకు కట్టుబడి ఉ న్నది.కొత్త కార్యవర్గాన్ని అలయన్స్ పూర్వ జిల్లా గవర్నర్ అలయన్స్ కొప్పూరి మునిరెడ్డి15 మంది డైరెక్టర్స్ పదవిలోకి చేర్చారు. అధ్యక్షుడిగా యాళ్ళ రత్నారావు, క్లబ్ కార్యదర్శిగా దులుపూడి రామకృష్ణ, కోశాధికారిగా దామిశెట్టి శ్రీనివాస రావు, జాయింట్ కార్యదర్శిగా నదురి సతీష్, మొదటి ఉపాధ్యక్షుడుగా యాదవిల్లి మురళీధర్,రెండవ ఉపాధ్యక్షుడుగా సిహెచ్ కుట్టుంబరావు, మూడవ ఉపాధ్యక్షుడుగా డివిఎల్ శాస్త్రి, పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్గా కేదారిశెట్టి శ్రీదేవిల బాధ్యలను మునిరెడ్డి ప్రతి ఒక్కరి బాధ్యతలను వివరంగా తెలియజేశారు. క్లబ్ అధ్యక్షుడు అలయన్స్ యాళ్ళ రత్నారావు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో రక్తదాన శిబిరాలు, చెట్ల నాటింపు, విద్యార్థుల కోసం అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్న దృక్పథాన్ని వెల్లడించారు. ముఖ్య అతిథి పెంకె గోవిందరాజు "దృష్టి సేవా సమ్మేళనం" యొక్క ప్రాముఖ్యతను వివరించి, క్లబ్ సేవా కార్యక్రమాలను అభినందించారు. బి తిరుపతి రాజు, టీఎస్ఎన్ రెడ్డి, ఆర్ రవి శంకర్ పట్నాయక్లు ప్రసంగించారు. క్లబ్ చార్టర్అధ్యక్షుడు అల్లె డాక్టర్ ఎపిజె వినుకు, శరవణ క్లబ్ వ్యవస్థాపకుడు దిలీప్ కుమార్ సదనాని, టీఆర్ టాగోర్, దొడ్డి వీరేంద్ర, ఎండి ఉస్మాన్ షరీఫ్, పల్లూరి సుబ్బారావు, సుమా పట్నాయక్, యాళ్ళ పద్మ, దాట్ల జ్యోతి, ఆకు సధనాని, మలాడి ఈశ్వరి, మలాది మనోహర్, కె శ్రీను, కుడిపూడి వెంకటేశ్వరరావు, కుడిపూడి సుశీల, సేతు మాధవరావు, కోలా సాయిబాబా ఇతర సభ్యులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ ఉద్యోగి వేతనమైనా ఇవ్వండి - సంక్షేమ పథకాలైనా అమలుచేయండి



కాకినాడ, జూన్ 16 (నిజం ప్రతినిధి): కాకినాడ కలక్టరేట్ వద్ద అంగన్వాడీ లకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరుతూ ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో కాకినాడ కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం వినతిపత్రాన్ని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ గారికి అందించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు జి.బేబిరాణి, జిల్లా అధ్యక్షురాలు దడాల పద్మ, సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దువ్వా శేషాబాబ్జి, చెక్కల రాజ్ కుమార్ మాట్లాడుతూ,ఎన్నికల ముందు కూటమి పెద్దలు చిరుద్యోగులకు సంక్షేమ పథకాలు అమలుచేస్తామని మ్యానిఫెస్టోలో పేర్కొని నేడు అధికారంలోకి రాగానే అంగన్వాడీలను మోసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. సాధికార సర్వేలో ప్రభుత్వ ఉద్యోగులుగా అంగన్వాడీలను నమోదు చేసి తప్పుచేసారని, ఇప్పటికే పనిగంటల పెంచి విపరీతమైన పని ఒత్తిడిని పెంచారని గుర్తుచేశారు. అంగన్వాడీ ఆయమ్మకు 7వేలు, టీచరుకు 11500/- చెల్లిస్తూ ప్రభుత్వ ఉద్యోగులుగా చెప్పడానికి కూటమి ప్రభుత్వానికి సిగ్గనిపించడలేదాని ప్రశ్నించారు. అంగన్వాడి కుటుంబంలో పిల్లలకు తల్లికి వందనం వేయకపోవడమే కాకుండా ఇంట్లోని వృద్ధులకు వృధాప్య పెంక్షన్ ఆపేసారని, భర్త చనిపోయిన వారికి వితంతు పెంక్షన్ ఇవ్వడంలేదని, వికలాంగులైన కుటుంబసభ్యులకు వికలాంగ పెంక్షన్ కూడా నిలుపుదల చేసారని, ఇస్తున్న వేతనం కూడా అంగన్వాడీ సెంటర్లోని పిల్లలకు వండి పెట్టేందుకు, సెంటర్ అద్దెలకు పెట్టుబడి పెడుతూ పిల్లలతో పస్థులు ఉండాల్సి వస్తుందన్నారు. 2019లో మోడీ ప్రభుత్వం అంగన్వాడీలకు వేతనాల్లో కేంద్ర వాటాని పెంచుతానని వాగ్దానం చేసి ఆరేళ్ళు పూర్తయినా ఒక్క రూపాయి కూడా పెంచలేదని, ధరలు మాత్రం ఎవరెస్టు శిఖరంలా పెరుగుతున్నాయని, రాబోయే రోజుల్లో వేతనాల పెంపుకోసం, సంక్షేమ పథకాలు అమలు కోసం పెద్ద ఎత్తున పోరాడడానికి అంగన్వాడీలందరూ సిద్ధంగా ఉన్నారని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి మలకా రమణ, వర్కింగ్ కమిటీ సభ్యులు మేడిశెట్టి వెంకటరమణ, పలివెల వీరబాబు, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రమళ్ల పద్మ, ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా నాయకులు ఎం.కె.జ్యోతి, మేరీ సమాధానం, వీరవేణి, లక్ష్మీ విజయశాంతి, రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పట్టించుకునే నాథుడే లేడు

- రోడ్ల పైనే కార్ల పార్కింగ్
- నిరంతరం ట్రాఫిక్ సమస్యే
- స్పందించని పోలీస్ శాఖ

మచిలీపట్నం, జూన్ 16,నిజం న్యూస్, కృష్ణా జిల్లా బ్యూరో.కృష్ణా జిల్లా ప్రధాన కేంద్రం మచిలీపట్నం లో ట్రాఫిక్ సమస్య నానాటికీ పెరిగిపోతోంది.పేరుకు జిల్లా ప్రధాన కేంద్రం అయినప్పటికీ, మౌలిక వసతులు అంతంత మాత్రమే.ప్రధానంగా రహదారులపై ట్రాఫిక్ సమస్యే ప్రజలను పట్టి పీడిస్తోంది.అసలే ఇరుకైన రోడ్లు,నానాటికీ పెరిగిపోతున్న వాహనాల సంఖ్య.వెరిసి పట్టణంలో ఎప్పుడు చూసినా ఎక్కడో ఒక చోట ట్రాఫిక్ జామ్ అయి కనిపిస్తూ వుంటోంది.సమస్య పరిష్కరించే విషయంలో పోలీస్ శాఖ పూర్తిగా విఫల మయ్యిందని ప్రజలు విమర్శిస్తున్నారు.అలాగే కార్పొరేషన్ అధికారులు కూడా చూసి చూడనట్లు వదిలేస్తున్నారని ఆరోపిస్తున్నారు.ముఖ్యంగా పట్టణంలో ఇటీవల ప్రజలు ట్రాఫిక్ ఇబ్బందులు పడుతున్నారు.ప్రధాన మైన కూడళ్ళ వద్ద పెద్దఎత్తున వాహనాలు నిలిచిపోయి కనిపిస్తున్నాయి.ది నికారణంగా ప్రజల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది.ముఖ్యంగా పట్టణంలో కొన్ని ప్రాంతాలలో ప్రైవేటు హాస్పిటల్స్ వద్ద ఈ ట్రాఫిక్ సమస్య మరీ ఎక్కువగా వుంది.జవ్వారు పేట సెంటర్ చాలా రద్దీగా వుండే ప్రాంతం. ఆ ప్రాంతానికి సమీపంలో పలు ప్రైవేటు హాస్పిటల్స్ వున్నాయి.వాటిలో కనీసం వుండాల్సిన వాహనాల పార్కింగ్ స్థలం లేకపోవటం విశేషం.ఆసుపత్రులకు వచ్చే ప్రజలు తమ వాహనాలను ఆసుపత్రుల బైటే నిలిపి లోపలకి వెళ్లిపోతున్నారు.వెళ్లిన వాళ్ళు తిరిగి ఎప్పుడు బయటకు వస్తారో తెలియని పరిస్థితి.అది వారి తప్పుకుడా కాదు.అలాగే ప్రైవేటు ఆసుపత్రుల్లో పనిచేసే సిబ్బంది సైతం తమ వాహనాలను పార్కింగ్ చేస్తున్నారు.అలాగే ఆసుపత్రులకు సంబంధించిన వైద్యులు సైతం తమ కార్లను రోడ్లపైనే పార్కింగ్ చేస్తున్నారు.ఒకేచోట వాహనాలు ఎవరివైనా పార్కింగ్ చేస్తే ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతున్నాయి.జావ్వారు పేట సెంటర్ నుండి చల్లపల్లి వైపు వెళ్లే వాహనాల సంఖ్య ఎక్కువ.అలాగే ఈ రోడ్డు వెంబడిగా చల్లపల్లి,అవనిగడ్డ,రేపల్లె వైపు వెల్లె ఆర్టీసి బస్సులు ఎక్కువగా రాకపోకలు సాగిస్తుంటాయి.దిని కారనంగా ఉదయం,సాయంత్రం,రాత్రి వేళల్లో రద్దీ ఎక్కువగా కనిపిస్తుంది.జవ్వారు పేట సెంటర్ లో ప్రైవేటు ఆసుపత్రుల వద్ద వాహనాలను రొడ్డువెంబడి పార్కింగ్ చేస్తున్నారు.దీనికారణంగా ట్రాఫిక్ సమస్య సంవత్సరాల తరబడి పట్టి పీడిస్తోందని ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.పార్కింగ్ ప్లేస్ లేకుండా ప్రైవేటు ఆసుపత్రులకు ఎలా అనుమతులు ఇస్తున్నారని పోలీస్ శాఖ, కార్పొరేషన్ అధికారులను ప్రశ్నిస్తున్నారు.పోలీస్ శాఖ దీనిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.అలాగే కార్పొరేషన్ అధికారుల తీరుపై ప్రజల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.పార్కింగ్ ప్లేస్ లు లేకుండా ప్రైవేటు ఆసుపత్రులకు ఎలా అనుమతులు ఇస్తున్నారని



నిలదీస్తున్నారు.వాహన దారులపై చలనాలు వ్రాయటానికి ఉత్సాహం చూపించే పోలీసులు ఇటువంటి విషయాలపై ఎందుకు దృష్టి పెట్టడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.అలాగే కార్పొరేషన్ అధికారులు నోటీసులు ఎందుకు జారీ చేయటం లేదని నిగ్గుదేస్తున్నారు.కార్పొరేషన్ అధికారుల అలసత్వం ప్రజలకు పెద్ద తలానెప్పిగా మారింది.జవ్వారు పేట సెంటర్ నుండి ప్రయాణం చెయ్యాలంటే కష్టంగా ఉందని ప్రజలు వాపోతున్నారు.ఇప్పటికైనా కార్పొరేషన్,పోలీస్ శాఖలు స్పందించి ఈ సమస్యను పరిష్కరించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# కుప్పడం పట్టు చీరలకు జాతి స్థాయి గుర్తింపురావడం పట్ల హర్షం వ్యక్తం చేసిన బాపట్ల జిల్లా కలెక్టర్

బాపట్ల (నిజం చెపుతాం ) కుప్పడం పట్టు చీరలకు జాతీయస్థాయి గుర్తింపు లభించడంతో చేనేతలకు మంచి రోజులు వచ్చాయని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. కుప్పడం పట్టు చీరలకు జాతీయస్థాయి గుర్తింపు లభించడంపై చేనేత సహకార సంఘాల నాయకులు జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ని సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. కేంద్ర ప్రభుత్వానికి స్పష్టంగా నివేదించడంతో జాతీయ స్థాయి గుర్తింపు లభించిందని కలెక్టర్ కు అభినందనలు తెలిపారు. ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న కార్మికుల కలలు నెరవేరాయన్నారు. అవార్డు వచ్చేలా కృషి చేశారని కలెక్టర్ వెంకట మురళి కి చేనేతలు శాలువలు కప్పి ఘనంగా సన్మానించారు.చీరాల కుప్పడం పట్టు చీరలకు గుర్తింపు లభించడం ద్వారా చీరలకు మంచి డిమాండ్ పెరుగుతుందని కలెక్టర్ చెప్పారు. దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న చేనేత కార్మికుల కలలు నెరవేరుతాయన్నారు. చేనేత వృత్తికి మంచి డిమాండ్ ఉంటుందన్నారు. తద్వారా చేనేతల సమస్యలన్నీ తీరిపోతాయన్నారు. చేనేత కార్మికులందరికీ మంచి జరగాలని ఆయన ఆకాంక్షించారు. మీ అందరి కృషితోనే కుప్పడం పట్టు చీరలకు ప్రాచుర్యం వచ్చిందన్నారు. గుర్తింపుతో చేనేతలకు ఎంతో మేలు జరుగుతుందని, ప్రభుత్వం కల్పించిన అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, జిల్లా చేనేత చేనేత జౌళి సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు కె నాగమల్లేశ్వరరావు,




చేనేత సహకార సంఘాల నాయకులు దివి రాంబాబు, జీవి నాగేశ్వరరావు, కె.వి నాంచారయ్య, శ్రీనివాసరావు, పి వెంకట సుబ్బారావు, పి వెంకట సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.


# పదవి బాధ్యతలు స్వీకరించిన స్టేట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫిషరీస్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ - ఎస్. అంజలి.



కాకినాడ, జూన్ 16 (నిజం ప్రతినిధి):ఈ సందర్భంగా అంజలి, ప్రిన్సిపాల్ మాట్లాడుతూ రైతులకు మేలు జరిగే విధంగా ఆక్వా ల్యాబులను నిర్వహించి పిసిఆర్ పరీక్షలు, మేత నాణ్యత పరీక్షలు, నీటి నాణ్యత పరీక్షలు, మైక్రో బయాలజీ పరీక్షలు మొదలైన సేవలు రైతులకు మరింత దగ్గరగా తీసుకుని వెళ్ళటకు అన్ని రకాల చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. మొబైల్ ల్యాబ్ సేవలు రైతుల చెరువులుమన రైతులు ఉత్పత్తి చేసిన రొయ్యలు అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఉండేటట్లు ఎల్సి ఎం ఎస్, జి సి ఎం ఎస్ ల్యాబ్ల్ ద్వారా పటిష్టమైన చర్యలు తీసుకొనుట జరుగుతుందని, నిషేధించిన యాంటీబయోటెక్స్ లేని రొయ్యల ఉత్పత్తి లక్ష్యంగా పనిచేయుట జరుగుతుందని తెలియజేశారు.ఈ సందర్భంగా ఆక్వారైతులందరూ ప్రభుత్వ ల్యాబ్ సర్వీసులు పూర్తిగా వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బోటు డ్రైవర్లకు సంబంధించిన శిక్షణా కార్యక్రమం అనగా ఇంజన్ రిపేరు నిర్వహణ, బోటు నడుపుట,నావిగేషన్ సీమాన్ షిప్, వలల తయారీ రిపేరు, సముద్రంలో చేపల వేట మొదలగు అంశాలపై ఒక సంవత్సరం పాటు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన 30% జి వి ఏ లక్ష్యాలు సాధించుటలో క్షేత్రస్థాయి సిబ్బందికి కెపాసిటీ బిల్డింగ్ చేయుట ద్వారా తమ ఇన్స్టిట్యూట్ పాత్ర ఉంటుందని తెలియజేశారు.

# కలెక్టర్ కార్యాలయానికి 681 అర్జీలు

కాకినాడ, జూన్ 16 (నిజం ప్రతినిధి):ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అందిన అర్జీలకు సంతృప్తికరమైన పరిష్కారం అందివ్వాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం (పీజీఆర్ఎస్) సోమవారం కాకినాడ కలెక్టరేట్ వివేకానంద హాలులో జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ షణ్మోహన్..జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు, హౌసింగ్ పీడీ ఎన్వీవీ సత్యనారాయణ, సీపీవో పీ.త్రినాథ్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ పెద్దిరాజు డీపీవో పీ.రవికుమార్ ఇతర అధికారులతో కలిసి హాజరై, జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులు, అర్జీలను స్వీకరించారు.ఈ అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ వాటిపై సత్వరం సమగ్రమైన, సంతృప్తికరమైన పరిష్కారాలు అందించాలని అధికారులను ఆదేశించారు. బియ్యం కార్డు మంజూరు, కార్డులోని పేర్లు మార్పులు చేర్పులు, పింఛన్లు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, ఇళ్ల స్థలాలు, భూమి వివరాలు ఆన్ లైన్లో నమోదు, రీ సర్వే, ఆక్రమణలు తొలగింపు, డ్రైన్, కాలువల్లో పూడిక తొలగింపు, పారిశుద్ధ్యం, తల్లికి వందనం ఆన్ లైన్ సమస్యలు వంటి అంశాలకు చెందిన మొత్తం 681 అర్జీలు అందాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్..మాట్లాడుతూపీజీఆర్ఎస్ కార్యక్రమంలో అందిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి అర్జీదారునికి సంతృప్తికరమైన పరిష్కారం అందివ్వాలన్నారు. పరిష్కరించిన దరఖాస్తులను జిల్లా అధికారి ఆడిటింగ్ చేయాలని ఆయన సూచించారు. జిల్లా స్థాయి అధికారి ఆడిట్ చేసి నివేదిక పంపించిన తర్వాత వాటిని రాష్ట్రస్థాయిలో ఆడిట్ కి పంపించడం జరుగుతుందని ఆయన తెలిపారు. రీ ఓపెన్ అయ్యే దరఖాస్తుల పట్ల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి హాజరు కాలేకపోయిన అర్జీదారులు తమ ఆర్జీలు(మీకోసం.ఏపీ.జివోవి.ఇన్) వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చునని జిల్లా కలెక్టర్ తెలిపారు. అర్జీదార్లు తమ యొక్క అర్జీల నమోదు, అర్జీల ప్రస్తుత స్థితికి సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి టోల్ ఫ్రీ నెంబర్



1100 (డబల్ వన్ డబల్ జీరో) కి నేరుగా కాల్ చేయవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు.కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు కలెక్టరేట్ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

# పాలన వైఫల్యాలపై పుస్తకావిష్కరణ: గీత

పిఠాపురం కాంసెన్సీ యు కొత్తపల్లి మండలం ( నిజం రిపోర్టర్)జూన్ 16ప్రభుత్వం వచ్చి ఏడాది గడిచిన సందర్భంగా ప్రభుత్వంలో వచ్చిన లోపాలను ఎత్తిచూపే విధంగా వైఎస్ఆర్సిపి ప్రభుత్వం పుస్తకాన్ని రిలీజ్ చేశారు ఈ కార్యక్రమంలో మాజీ పార్లమెంట్ సభ్యురాలు ప్రస్తుత పిఠాపురం నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ వంగా గీత విశ్వనాథ్ బుక్లెట్ ఆవిష్కరించారు ఆమె మాట్లాడుతూ అన్ని చేసిన మంచి ప్రభుత్వంగా చంద్రబాబునాయుడు లోకేష్ పవన్ కళ్యాణ్ చెప్తున్నారు ఎద్దేవా చేశారు ప్రభుత్వ రాకముందు అనేక రకాల హామీలు చేసి ఏ ఒక్కటి నెరవేర్చకుండా ప్రజలకు ఇచ్చిన మాట తప్పారని గత ప్రభుత్వంలో అయితే జగన్ ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకున్నారని పేద ప్రజలకు బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతి నిలబడి అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారు ఆయన చేసిన వాటిలోంచి పేర్లు మార్చి కొన్ని పథకాలు తీసుకొచ్చారు ప్రజలకు ఇచ్చిన హామీలు ప్రతి ఒక్కటి నెరవేరేవరకు ప్రభుత్వాన్ని ఎండగడతామన్నారు

# వైసీపీ పార్టీ ఐదు సంవత్సరాల్లో చేయని హామీలు కూటమి ప్రభుత్వం ఒక్క సంవత్సరం చేస్తే వారి వెన్నులో వణుకు పుడుతుంది....

- పల్లం సరోజినీ జీవన్
- అసత్య ఆరోపణలు, అల్లర్లు చేసి రాష్ట్రంలో అలజడి సృష్టించాలని చూస్తున్నారు...

**వైసీపీకి మరణ శాసనం తల్లికి వందనం,గతంలో సంక్షేమం పేరుతో సంక్షోభం సృష్టించి,అభివృద్ధి -సంక్షేమం రెండు నాశనం చేసిన దుర్మార్గుడు జగన్**

బాపట్ల (నిజం చెపుతాం) తల్లికి వందనం హామీ అమలు చేసిన తరువాత మనం ఐదు సంవత్సరాల్లో చేయని పనులన్నీ కూటమి ప్రభుత్వం ఒక్క సంవత్సరంలో చేసిందని ఇక తమ మనుగడ కూడా కష్టమని,ఏదో ఒక అపవాద ప్రభుత్వంపై వేయాలని వైసీపీ పార్టీ చూస్తుందని పల్లం సరోజిని జీవన్ ఒక ప్రకటనలో తెలిపారు. దేశానికే ఆదర్శంగా రాష్ట్ర విద్యా వ్యవస్థను లోకేష్ బాబు తీర్చిదిద్దుతున్నారని గతంలో వైసిపి కాలంలో ప్రతి దానిపై వారి ఫోటోలు పెట్టుకుంటే ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో జాతీయ నాయకులతో పార్టీలకు అతీతంగా చేస్తున్నది వారి కనబడటం లేదేమో. జగన్ అంటే మోసం అవినీతి అక్రమాలు బూతులు అని ప్రజలు తమ ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెబితే, ఇంకా వైసీపీ నాయకులు అసత్య ఆరోపణలు చేస్తున్నారని పల్లం సరోజిని తెలిపారు. 2023 నాటికి 42 లక్షల 61 వేల తొమ్మిది వందల అరవై ఐదు మందికి అమ్మబడి ఇస్తే ప్రస్తుత కూటమి ప్రభుత్వం 62 లక్షల 27 వేల 164 మంది పిల్లలకు తల్లికి వందనం నిధులు విడుదల చేసినది కనబడటం లేదేమో గతం కంటే దాదాపు పాతిక లక్షల మందికి అదనంగా లబ్ధి చేకూరినది తెలియడం లేదేమో,ప్రజల మధ్య ఉంటూ ప్రజల సమస్యలపై పోరాడితే తెలుస్తుంది ప్యాలెస్ లో దాక్కుంటే ఎలా తెలుస్తుందని పల్లం పల్లం సరోజిని అన్నారు. ఎప్పుడు జగన్ మోసపు మాటలేనని, కుట్ర పూరిత రాజకీయాలేనని, ఇకనైనా అసెంబ్లీకి వచ్చి ప్రజా సమస్యలపై పోరాడాలని పులివెందుల ఎమ్మెల్యేగా మీ నియోజకవర్గ సమస్యలు అసెంబ్లీలో చర్చించాలని, తల్లి చెల్లికి న్యాయం చేయాలని. ఐదు సంవత్సరాలక ఒక్క డీఎస్సీ పోస్ట్ మీరు భర్తీకి చేయకపోతే ప్రస్తుత కూటమి ప్రభుత్వం మెగాడీఎస్సీ నిర్వహణ, పోలీస్ కానిస్టేబుల్ పోస్టుల భర్తీ, అనేక పరిశ్రమలు తెప్పించి నిరుద్యోగ యువతకు ఉద్యోగాల కల్పన దిశగా ప్రయత్నాలు, దీపం పథకం కింద మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్ల, మత్స్యకారులకు చేయూత, అన్నా క్యాంటీన్లో కొనసాగింపు, రాజధాని నిర్మాణం, రహదారులు నిర్మాణంపూర్తి చేయడం, రైతులకు పంట గిట్టుబాటు ధర విషయంలో కొనుగోలు చేయడం, గోకుల షెడ్ల నిర్మాణం ఇవన్నీ వైసిపి నాయకులకు కనపడటం లేదేమో అని ప్రతి ఒక్క పని ఒక క్రమ పద్ధతిలో ముఖ్యమంత్రి చంద్రబాబు గారు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మంత్రి వర్యులు నారా లోకేష్ ఆధ్వర్యంలో ప్రధాని మోదీ సహకారంతో రాష్ట్ర అభివృద్ధి



చెందుతూ ఉన్న విధానం వైసీపీ నాయకులకు నచ్చటం లేదేమో తమని కనీస ప్రతిపక్ష హోదా ఇవ్వలేదని కోపంతో ప్రజలపై కక్షతో రాష్ట్రంలో గొడవలు అల్లర్లు సృష్టించాలనే విధానంలో ఉన్నారని ఇకనైనా ప్రజా సమస్యలపై పోరాటం చేయలే కానీ, ఈ విధమైన గొడవలు చేయటం శ్రేయస్కరం కాదని పల్లం సరోజినీ జీవన్ ఒక ప్రకటనలో తెలిపారు.